A-000108

Issued on 23-12-61

Volume. IV

No. 1

13th March, 1961
(Monday)

22nd Phalguna 1882 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House	
Point of information:	... 1- 9
re: Placing on the Table of the House a copy of a certain Judgment of the High Court of Andhra Pradesh	
Business of the House	... 10-11
Calling attention to matters of urgent Public Importance:	
re: Retrenchment of workers in Golden Tobacco Co., Chilakalurpet Branch	... 11-
re: Spread of Pests and Diseases of crops in Krishna Delta	... 12-14
re: Creating facilities for marketing gur at reasonable prices	... 14-16
Annual Financial Statement (Budget) for 1961-62:	
Voting of Demands for Grants:	
Demand No. XXXV—Local Administration —Rs. 68,13,800 Demand No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works —Rs. 5,34,19,300 (Passed)	17-55
Demand No. XX—Agriculture Rs. 3,79,48,900 Demand No. XLI—Capital Outlay on Schemes of Agricultural Improvement and Research —Rs. 44,38,000 (Not concluded)	56-70
Appendix—Agriculture Demand 1961-62	71-128

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II - Proceedings other than Questions and Answers

OFFICIAL REPORT

Twenty-eighth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 13th March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : ఇక, మూడు కమిటీలు. Estimates Committee, Public Accounts Committee, Privileges Committee. ఇవి నిన్న వేశాము. వీటికి nominations దాఖలుచేయడం ఈ వేళ కాకుండా 16 వ తారీఖున 3 గంటల వరకు దాఖలు చేసుకోవచ్చును.

POINT OF INFORMATION

re : Placing on the Table of the House a copy of a certain Judgment of the High Court of Andhra Pradesh

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : Speaker Sir, before you proceed with the Business of the House—ఒక విషయం మీ దృష్టికి తీసుకొని రాదలచినాను. మొన్న co-operatives మంత్రిగారు చదివినటువంటి దాని యొక్క full document copy table మీద పెట్టమని అడగడం జరిగింది. అప్పుడు అధ్యక్షస్థానములో ఉన్నవారుకూడా Table మీద పెట్టమని చెప్పారు. మంత్రిగారు కూడా ఒప్పుకొన్నారు. మొన్న శనివారమునాడు, మీ ముందు కూడా తెచ్చాను. మీరుకూడా సోమవారమునాడు పెట్టమని చెప్పారు. కాని అది ఇంతవరకు Table మీద పెట్టినట్లులేదు. సెక్రటరీగారిని అడిగితే ఇంతవరకు పెట్టలేదని చెప్పినారు.

*సహకార, దేవాదాయ ధర్మాదాయ శాఖలమంత్రి (శ్రీ కె. చంద్రమౌళి) : అధ్యక్షా, Judgement copy వచ్చిన తరువాత నేను తమకు అందజేస్తాను అని చెప్పాను. ఆ copies రాగానే తమకు రెండు కాపీలు ఇవ్వమని అన్నారు. అవి అందజేస్తాను. పోతే, మొన్న చదివిన extract నాకు జ్ఞాపకం ఉన్నంత వరకు, నేను వారికి వ్రాసి ఇచ్చేశాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, డిప్యూటీ స్పీకర్ గనుక రూలింగు ఇచ్చివుండినట్లయితే దాని ప్రకారం గవర్నమెంటువారు చేయవలసి వుంటుంది. దాంట్లో నేనుమాత్రం ఏమీవెనుకకు పోవడానికి వీలులేదు. అదిలేక పోయినట్లయితే ఆలోచిస్తాను. Tape-record లో ఏమి ఉన్నదో చూస్తాము. డిప్యూటీ స్పీకరు whole thing పెట్టాలని చెప్పిఉంటే, పెట్టవలసిందే.

*ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : Ruling ఎట్లుండినా, judgement copy కావాలంటే పెడతాము. అదేమీ secret document కాదు కదా! అది public document.

శ్రీ కె. చంద్రమౌళి : దాని సారాంశము ఇవ్వమని అన్నారు. ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ : సారాంశం ఇవ్వడమా? whole thing ఇవ్వడమా? డిప్యూటీ స్పీకర్‌గారి రూలింగు ఏమిటి?

శ్రీ పి. సుందరయ్య : అది రెండవ విషయము. మొదటి విషయము, Advocate-generalకు judgement copy వచ్చిన తర్వాత judgement లోని ఒక extract పంపించారని అది చదివారు. నా point ఏమిటంటే, Advocate-general కు ఆ judgement copy వస్తే, అది carbon copy కానివ్వండి, ఏదైనా కానివ్వండి, దానినుంచి extract చదివినప్పుడు, తప్పనిసరిగా దానిని table మీద పెట్టమని అన్నప్పుడు, పెట్టాలికదా?

మిస్టర్ స్పీకర్ : పెడతామని అన్నారు కదా.

శ్రీ పి. సుందరయ్య : ఇంతవరకు పెట్టలేదు, మూడు రోజులైంది.

శ్రీ కె. చంద్రమౌళి : నేను పెట్టానండి. ఆ extract hand over చేశాను. నేను చదివినంతవరకు నాకు జ్ఞాపకమున్నంతవరకు ఆ extract hand over చేశాను.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పేది judgment copy పెట్టమని.

శ్రీ కె. చంద్రమౌళి : లేదండి. వారు అడిగేది. judgement కాదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, Judgement లో ఒక భాగము చదివారు. చదివినప్పుడు, Whole document పెట్టమన్నప్పుడు పెట్టితీరాలి.

మిస్టర్ స్పీకర్ : మన rules ప్రకారం, Rule 244 లో ఈ విధముగా ఉన్నది :

"If a Minister quotes in the Assembly, a despatch or other State paper which has not been presented to the Assembly, he shall lay the relevant paper on the Table."

అందువల్ల, అందులోనుంచి ఏదైనా చదివినట్లయితే, తప్పకుండా పెట్టాలి, పెడతామని అన్నారు.

శ్రీ కె. చంద్రమౌళి : చదివినభాగం ఇచ్చానండి.

మిస్టర్ స్పీకర్ : చదివినభాగం కాదండి. యావత్తూ పెట్టాలనేదే సమస్య. Andhra Pradesh Speaker cannot give a different ruling from the other Speakers. We must be strict and we must go according to rules. దానికి నేను binding, మీరుకూడా binding. కనుక మన rules ప్రకారం, ఏదైనా ఒక దస్తావేజుగాని, ఒక కాగితముగాని, ఒక judgement గాని దాంట్లో ఒక భాగము చదివినట్లయితే ఆ యావత్తూ Table మీద పెట్టాలి నేనల్లా గవర్నమెంటుకి ఇవ్వగలిగిన concession, 300 మందికి పంచి పెట్టనవసరంలేకుండా 3, 4 కాపీలు ఇస్తే చాలు. దానికి రెండురోజులు time ఇస్తాను. అది తప్ప నేను వెనుకకు పోవడానికి ఏమీలేదు. రెండవది డిప్యూటీ స్పీకరు గారు ఒక రూలింగు ఇస్తే, దాంట్లో వెనుకకు పోవడానికి లేదు. We must strictly go according to rule.

శ్రీ పి. సుందరయ్య : Advocate Genereal వద్ద ఉండేది. carbon copy కానివ్వండి, ఏదైనా కానివ్వండి. వారు హైదరాబాదులోనే ఉన్నారు కదా, దానికి ఇంత time ఎందుకు ? గవర్నమెంటుకు ఎన్నోకార్లు, ఎన్నో టెలిఫోన్లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : వారు ఇంకా సందేహంతో ఉన్నారు. అంతా పెట్టవలెనా అక్కరలేదా అని, నేను ఈవేళే సందేహనివృత్తి చేశాను. Speaker

has no power under the Rules. అందువల్ల మనమేమి చేస్తాము. ఆంధ్ర ప్రదేశ్ లో ఇంకొక rule చేయడానికి వీలులేదు. అందువల్ల, ఈ Rule ప్రకారం, ఒక Judgement లో ఒక భాగము చదివినట్లయితే, ఆ extract Table మీద పెట్టడం అనేదాంట్లో question లేదు.

The whole paper, the whole judgement has to be placed on the Table of the House. So, I request the Government to ask the Advocate General to send the attested copy and place it on the Table as early as possible. But the only thing that they can do is— 2, 3 కాపీలు పెడితే చాలు.

శ్రీ పి. సుందరయ్య : ఎప్పుడు పెడతారు?

మిస్టర్ స్పీకర్ : ఏదో రెండు మూడు రోజుల్లో పెడతారు.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పటికే 4 రోజులైంది.

మిస్టర్ స్పీకర్ : పోనీ, ఎల్లుండిదాకా time ఇస్తాను. I give time to the Government to get it and place the whole judgement on the Table of the House day after to-marrow.

శ్రీ కె. చంద్రమౌళి : Whole judgement కావాలంటే, judgement కాపీనే నాకు రాకపోతే, నేను ఏమిచేసేది? Advocate General ను అడిగాను. కాపీలు రాగానే ఇవ్వవచ్చు. మీరు ఎల్లుండే పెట్టాలంటే, Judges కు dectate చేయడానికి నాకు అంత శక్తి లేదు.

మిస్టర్ స్పీకర్ : అట్లయితే, ఎట్లా ?

శ్రీ కె. చంద్రమౌళి : మీరు అడగమని అన్నారు. నేను Advocate General ను అడిగాను. వారు కూడా అక్కడ అడుగుతామని అన్నారు. Judgement copies రాగానే పెడతాను. రెండవది, నేను ఏదో extract చదివాను. అదంతా పెట్టమని అన్నారు. Advocate General సెక్రటరీ గారికి వ్రాసినది, అదంతా 2 రోజులలో పెట్టమంటే నాకేమీ అభ్యంతరం లేదు.

*శ్రీ పి. రాజగోపాల్ నాయుడు (తవనంపల్లి) : అధ్యక్షా, మంత్రిగారు ఏదయితే చదివారో అది అడ్వొకేట్ జనరల్ దగ్గర వున్న కాపీలో నుంచి తీసినది. కనుక అడ్వొకేట్ జనరల్ దగ్గర యిప్పుడు ఆ కాపీ వుండివుండాలి. మరి, ఎందుకు ఆయన యివ్వడానికి డిలే చేస్తున్నారో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ కె. చంద్రమౌళి : కాపీ యివ్వమంటే యిస్తాను. నేను చెప్పేది ఏమంటే- జడ్జిమెంటు కాపీ యివ్వమంటే అది కష్టం అవుతుంది గాని, ఆ కాపీ రెండు రోజుల్లో యివ్వడానికి నాకు అభ్యంతరంలేదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఆరోజు మంత్రిగారు చదవడం మొదలు పెట్టిన తరువాత ఎక్కడ నుండి చదువుతున్నారు; పేపర్ నుండి చదువుతున్నారా; లేక యింకా ఎక్కడనుండి అయినా చదువుతున్నారా? అని నేను అప్పుడు అడిగితే ఆయన- "I am reading from the authorised extract as sent to me by the Advocate General from the High Court Judgement." అని అన్నారు. వారు చదివేది అడ్వోకేట్ జనరల్ గారు తమకు పంపిన ఆథరైజ్డు కాపీలో నుండి ఎక్స్ట్రాక్టు అని ఆరోజున చెప్పారు. అప్పుడు దానిపై నేను అడిగాను. హైకోర్టు ఎప్పుడైనా, ఏ జడ్జిమెంటు నయినా అడ్వోకేట్ జనరల్‌కు గాని ఎవరికైనా సప్లయ్ చేసేప్పుడు ఒక ఎక్స్ట్రాక్టును మాత్రమే, కన్వీనియంట్ ఎక్స్ట్రాక్టు మాత్రమే సప్లయ్‌చేస్తుందా, లేక మొత్తం జడ్జిమెంటు సప్లయ్ చేస్తుందా? అంటే, హైకోర్టు పూర్తి డాక్యుమెంటు సప్లయుచేస్తుంది, అందుచేత అడ్వోకేట్ జనరల్‌గారి వద్ద పూర్తి కాపీ వున్నప్పుడు అందులో ఒక ఎక్స్ట్రాక్టు మాత్రమే మీరు చదువుతున్నారు, పూర్తి జడ్జిమెంటు కాపీ పెట్టమన్నాం. అది కార్బన్ కాపీ కావచ్చును; సర్టిఫైడ్ కాపీ కావచ్చును, ఏదయినా కావచ్చును. I am not going to the rules of procedure of the High Court. ఆ విధంగా అడిగినప్పుడు రూల్సు ప్రకారం ఆ హోల్ జడ్జిమెంటు పెట్టితీరాలి. అడ్వోకేట్ జనరల్ ఏకాగితం నుండి, ఏజడ్జిమెంటు నుండి, ఏ ఎక్స్ట్రాక్టు మీకు పంపించారో, ఆ కాపీని అంతా యిక్కడ పెట్టితీరాలి. ఎందుకని ప్రభుత్వం మొండికేసి, "పెట్టను, పెట్టను నాకింకా మూడురోజులు కావాలి, నాలుగురోజులు కావాలి" అని, అంటున్నదో నాకు అర్థంకావడంలేదు. Otherwise, how could the Advocate-General send extract without having a full copy with him.

మిస్టర్ స్పీకర్ : దీనిలో కొంత కన్‌ఫ్యూజన్ వుంది. అది ఏమిటో చూద్దాం. ఇక్కడ వున్నదిది.

"Extract from D.O. letter from Sri D. Narasaraju, Advocate General, Andhra Pradesh, Hyderabad, addressed to Sri I. J. Naidu, I. A. S., Secretary to Government, Agriculture Department" అనేదానిలో—

"Though there is some room for suspicion, there is no basis for the charge that the Government dictated to the Registrar and that the Registrar appointed the nominees of the Government. In both the cases relating to the two districts, it has been held that the allegation of *mala fides* against the Government and collusion between the Government and the Registrar has not been established. In the Guntur District batch, it is held that it is unnecessary to go into this question. In the West Godavari Writ Petition, it has been held that there is no basis for the charge." అని ఉన్నది.

Whether this a part of the judgment or only part of the opinion of the Advocate-General అనేది వస్తుంది. తప్పదు. I have to consider that. అందువల్ల యిది అడ్వొకేట్ జనరల్ ఒపీనియన్ అయినట్లయితే, అడ్వొకేట్ జనరల్ ఒపీనియన్ ఫుల్‌గా పెట్టాలి. కాని జడ్జిమెంటులో నుండి చదవకపోతే నేను ఏమిచేయను? These are not ready...ఇందులో ఏదో కొంత కన్‌ఫ్యూజన్‌తో జరిగింది తప్ప, రిజల్టు ఏమిటి? అనే క్వశ్చన్ నేను ఎగ్జామిన్ చేయాలి. ఏ పేపర్ చదివారో ఆ పేపర్ అంతా పెట్టించాలి. I must be fair to both the opposition and the Government. I have nothing to do, to choose on the law question. లా క్వశ్చన్‌గాని, నా కేమీ సంబంధం లేదు. అందువలన, ఇప్పుడున్న దేమంటే—He has read from paper. What is that paper? Now, as I see, it is some D. O. Letter from the Advocate-General, in the High Court judgement. హైకోర్టు జడ్జిమెంటులో నుండి ఆయన ఒక ఒపీనియన్ ఇచ్చాడు. It is held this way, that way అని ఆయన చెప్పాడు. ఆ పేపర్‌లో నుండి వీరు కొంత చదివారు. కనుక నేను యిప్పుడు ఏమి చేయాలో చెప్పండి సుందరయ్యగారు. I call upon you to tell me how you can have that judgement before the House?

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, నేను తమను దీనిని రేపటికి వాయిదా వేయవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే—మంత్రిగారు యిక్కడ చేసిన స్టేట్‌మెంటు కాపీ మనదగ్గర వుంది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు ఒకవేళ పొరబాటు చేసినా — it does not bind me. We shall see tomorrow.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పుడు నా పాయింట్ ఏమంటే...

మిస్టర్ స్పీకర్: I am prepared even to call the Advocate-General. అవసరమైతే వారిని అడగవలసి వస్తుంది.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, అడ్వొకేట్ జనరల్‌ను కూడా రేపు రమ్మని మీరు కబురు పంపించండి.

మిస్టర్ స్పీకర్: చూద్దాం, అవసరమైతే.

శ్రీ పి. సుందరయ్య : ఎందుకంటే, అధ్యక్షా, వారు అడ్వొకేట్ జనరల్ యొక్క ఒపీనియన్ క్రింద మిస్టర్ ఐ. జె. నాయుడు, సెక్రటరీ అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు వ్రాసిన ఆ డి. ఒ. లెటర్‌లో ఉదహరించిన మాటలు, మీరు ఇప్పుడు చదివిన మాటలు......

మిస్టర్ స్పీకర్: ఈ మాటలకంటే ఎక్కువ చదివారా ?

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ మాటలు వారు చదువుతున్నప్పుడు నేను లేచి, ఆ కాపీని అంతా టేబుల్‌పై పెట్టమన్నాను.

మిస్టర్ స్పీకర్: ఏ కాపీ ?

శ్రీ పి. సుందరయ్య : ఆ జడ్జిమెంటు కాపీ అంతాకూడా.

మిస్టర్ స్పీకర్: మీరు అడిగారు. వారు అవునన్నారు. How can I enforce something which is not in the rules ?

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, వారు చదువుతున్నప్పుడు 'మీరు న్యూస్ పేపరు చదువుతున్నారా ? ఇంకా ఎక్కడనుండి అయినా చదువుతున్నారా ?' అని అడిగితే, "I am reading an extract from the High Court judgement as supplied to me by the Advocate General" అని వారు చెప్పారు. వారు గనుక అప్పుడే "I am reading it from the letter which the Advocate General has written to the Secretary of the Agriculture Department." అని వుంటే దాని విలువ వేరుగా వుండేది. కాని, హైకోర్టు జడ్జిమెంటులో ఎక్‌స్ట్రాక్టును, అడ్వొకేట్ జనరల్ అథరైజుడుగా నాకు పంపించినదానిని చదువుతున్నాను అన్నారు. ఆవిధంగా అన్నప్పుడు ఆ జడ్జిమెంటు కాపీ అంతా టేబిలుపై పెట్టమన్నాం. మీరు యిప్పుడు చదివేదాకా అది అడ్వొకేట్ జనరల్ వ్రాసిన లేఖలో భాగం అని

నాకు తెలియదు. నాదగ్గర హైకోర్టు జడ్జిమెంటు యొక్క కాపీ వుంది. It is not a certified copy. It must be a carbon copy. It is a true copy of the judgement given. ఆ కాపీలో మీరు ఇప్పుడు చదివిన మాటలు వున్నవి. ఇది అడ్వొకేట్ జనరల్ తన అభిప్రాయంతో వ్రాసిందికాదు. హైకోర్టు జడ్జిమెంటులో వున్న ఒకభాగం చదివారు. నేను దీనితోబాటుగా మిగిలిన భాగాన్ని అంతా మీముందు ప్రొడ్యూస్‌చేసి, అసలు యీ హైకోర్టు జడ్జిమెంటు యొక్క ఎక్‌స్ట్రాక్టును ఏ రకంగా యిక్కడ చదువుతున్నారో, పొరబాటు అభిప్రాయాన్ని కలుగజేయడం కోసం అనేది మీ దృష్టికి, యీ సభ దృష్టికి తీసుకురావడం నా కర్తవ్యం. అందుచేత రేపటికి దీనిని వాయిదావేస్తే, వారు యీలోపల సర్టిఫైడ్ కాపీ తెచ్చుకుంటారో, కార్బన్ కాపీ తెచ్చుకుంటారో, అది వారి బాధ్యత. అడ్వొకేట్ జనరల్ వచ్చి వారు ఏమి చేశారో డిఫెండ్ చేసుకుంటారో, లేదో ప్రభుత్వంయొక్క బాధ్యత.

మిస్టర్ స్పీకర్ : దానిని 'ఒపీనియన్' అని పంపించినట్లయితే, దానిలో నుంచి వారు చదివితే, then only that opinion will be placed on the table of the House, అది Convenient or inconvenient అయితే, cannot help it. మనం ఏమి చేస్తాము; అయినవేదో అయింది. అవుతున్నవి అవుతున్నాయి. అది వేరేసంగతి. ఈవేళ ఒకరూలును ఇస్తే రేపు ప్రొద్దుట మార్చడానికి వీలులేదు.

What is the despatch from which the hon. Minister has read? Is it the Advocate-General's letter or opinion or has he read from a copy of the judgement? Now it appears that he has not read from a copy of the judgement because from the judgment the Advocate-General takes out some words and says it is not found here; it is not found there, etc........

Legal అవునా, కాదా అంటే ఆవేళ చెప్పినమాటలు కావు. నాకు కావలసింది fact ఏమిటి ఈ పక్షమైనా, ఆ పక్షమైనా I do not care. The hon. Minister unfortunately has made some admissions or confessions, but I have nothing to do with them. He has read from a despatch. What is that despatch? అందువల్ల రేపువరకు time ఇస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : మరొకపాయింటు, మొన్న శుక్రవారంనాడో, శనివారంనాడో తమరు అధ్యక్షస్థానాన్ని అలంకరించకముందు డిప్యూటీస్పీకరు

గారు ఇక్కడ ఉన్నారు. గుంటూరు మార్కెటింగ్ ఫెడరేషన్ గురించి గుంటూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బాంకుగురించి ఒక ప్రశ్న వచ్చింది. దానిపై సహకార మంత్రిగారు extracts long extracts from the report of an enquiry officer చదువుతూంటే చాలా time పట్టేట్లు ఉంది. ఇంకా time కావాలంటే summary చెప్పాలని డిప్యూటీ స్పీకరుగారు అన్నారు. అది ముఖ్యమైన విషయం కాబట్టి పూర్తిగానే చదవాలని సభ్యులు కోరారు. కోరినతరువాత అప్పుడు time లేదు. పార్లమెంటరీ ప్రాక్టీసుప్రకారం దీర్ఘమైన స్టేటుమెంట్లు ఉంటే టేబిలుమీద పెట్టే అలవాటు పార్లమెంటులో ఉంది. ప్రశ్న అడిగిన మెంబరుకు ముందుగా ఇవ్వడంకూడా అలవాటు. మనప్రాక్టీసు long statements టేబిల్ మీద పెట్టాలంటే ప్రింటు చేసియివ్వడం. అందరికి ప్రింటు చేసి యిచ్చినా ఇవ్వకపోయినా, కాపీని టేబిల్ మీద పెడితే interested members చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ఆరకంగా పెట్టించాలని అడుగుతున్నాను.

Mr. Speaker: If the Hon. Deputy Speaker has ruled in a particular way I shall follow it. రేపు దానిపై ఏమి చెప్పారో quote చేసి ఇవ్వండి.

శ్రీ పి. సుందరయ్య : దానిమీద సప్లిమెంటరీలను కూడా వేయడానికి అవకాశం ఇస్తామని డిప్యూటీ స్పీకరు రూలింగ్ ఉంది. శుక్రవారం అయింది. సోమవారానికి పెట్టిస్తామన్నట్లు జ్ఞాపకం, నేను script చూడనిదే ఏమీ చెప్ప లేను. పెట్టిస్తామని చెప్పిన మాటఉంది. ఈవేళ పెడతారో, రేపు పెడతారో, దానిమీద చదవనిదే సప్లిమెంటరీలను వేయడం కష్టం అవుతుంది. ఏ extract ను ఆయన చదివారో దానినికూడా టేబిల్ మీద పెట్టించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అది టేబిల్ మీద పెట్టవచ్చును.

శ్రీ కె. చంద్రమౌళి : ఆ విషయాలను నేను చదువుతూంటే summary ఇవ్వాలని అన్నారు. డిప్యూటీ స్పీకరుగారు కూడా రూలింగ్ అదేవిధంగా ఇచ్చారు. అది నాకు జ్ఞాపకం ఉంది. ఆ ప్రకారం ఇదివరకే పంపించాను.

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారు తొందరపడి సమాధానం చెప్పకండి. Transcript ఉంది. tape-recorders ఉన్నాయి. Summary నే టేబిలుమీద పెట్టాలన్నారని వారు assumeచేయడంలో అర్థంలేదు.

మిస్టర్ స్పీకర్ : రేపు చూద్దాం. టేపురికార్డును చూడండి. డిప్యూటీ స్పీకరు ఏమి రూలింగ్ ఇస్తే అదే మనకు binding.

BUSINESS OF THE HOUSE

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడ్) : మొన్న విశాల హృదయంతో తమరు రెండు గంటలు ప్రసాదించారు. అది ఏ రోజున తీసుకువస్తారో ముందుగా చెబితే సభ్యులు మాట్లాడడానికి సిద్ధపడతారని మొదటి మనవి. రెండవ మనవి-ఫామిలీ క్వార్టర్సు మాకు ఇచ్చివున్నారు. సింగల్ క్వార్టర్సుకు చక్కటి పడకలు ఇచ్చివున్నారు. ఫామిలీ క్వార్టర్సుకు పడకలు, pillows సప్లై చేయలేదు. తమరు ఈ సదుపాయాన్ని కలిగింప చేస్తే కొంత సుఖిస్తారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : నా ప్రివిలేజిమోషన్ విషయమై ఏమి చెబుతారు ?

మిస్టర్ స్పీకర్ : నేను చెబుతానుకదా ! కొంత ఓపిక లేకపోవడంకూడా జరిగింది. మా సెకండ్ పి. ఏ. టైపిస్టు రాలేదు కళ్లు జబ్బుచేసి. ఈ రోజు వస్తే ఈవేళ డిక్టేట్ చేస్తాను. I have come to some conclusion రేపు బహుశా 90% - లేకపోతే ఎల్లుండి తప్పదు.

శ్రీ బి. అప్పారావు : రూలు 74 క్రింద ఇచ్చాను ; మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ పి. సుందరయ్య : నేను తమతో చెప్పినట్లే ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. శ్రీ గోవిందవల్లభ పంత్ మరణానికి సంతాపసూచకంగా సభను వాయిదా వేయడంవల్ల కొంత సర్దుకోవలసి వస్తున్నది. ఈవేళ సాయంత్రం అగ్రికల్చరుమంత్రిగారు రిప్లై ఇస్తే బాగుంటుందని అన్నాను. ముఖ్యమంత్రిగారు ఈవేళ వేరే engagements ఉన్నాయి కాబట్టి, ఈవేళ సాధ్యంకాదు, రేపు ఉదయం అగ్రికల్చరు మంత్రిగారు సమాధానం ఇస్తే ఉదయం, సాయంత్రం కూడా కూర్చోడానికి వీలుగా ఉంటుందని, అయినా చూసి చెపుతామని అన్నారు. రెండు పూటలా social welfare తీసుకుంటాము. 15 వ తారీఖు వారి రిపై అయిన తరువాత labour తీసుకుని 15 వ తారీఖు సాయంకాలం continue చేసి complete చేయాలని అనుకున్నాము. 16 నుంచి మిగిలిన ప్రొసీజర్ ...

మిస్టర్ స్పీకర్ : తమరు ఏమి settle చేస్తే అదే.

శ్రీ డి. సంజీవయ్య : రేపు పరవాలేదు; ప్రొద్దుట, సాయంత్రం కూర్చో వచ్చును. 15 సాయంకాలం కాబినెట్ మీటింగు ఉంది.

మిస్టర్ స్పీకర్ : మీరు కలిసి settle చేసుకోవచ్చును.. హరిజనుల విషయము గురించి చర్చించుటకు ఏదో ఒక evening నిర్ణయించండి.

శ్రీ పి. సుందరయ్య : Chief whip గారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నాతో చెప్పారు. 17 వ తారీఖు ఉగాది ; 19 ఆదివారం కాబట్టి సెలవు. 18 వ తారీఖున కూడా సెలవు ఇచ్చినట్లయితే 17 నుంచి 19 వరకు ఇండ్లకు వెళ్ళే సభ్యులు వెళ్ళివస్తారు. 20 నుంచి అవసరం అయితే మధ్యాహ్నం కూర్చుంటే సరిపోతుంది. ముఖ్యమంత్రిగారిని అడిగామని అన్నారు.

Sri D. Sanjiviah : I have no objection, Sir.

మిస్టర్ స్పీకర్ : అట్లాగే, 17, 18, 19 సెలవులు తీసుకుని దాన్ని వారం అవతల తీసుకుందాము.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Retrenchment of workers in Golden Tobacco Co., Chilakalurpet Branch

*శ్రీ యం. నాగిరెడ్డి (మాచెర్ల) : అధ్యక్షా, గోల్డెన్ టొబాకో కంపెనీకి సంబంధించిన బ్రాంచిని చిలకలూరిపేటలో గత రెండుమూడు సంవత్సరాల నుంచి నడుపుతున్నారు. అందులో మొదటినుంచి పనిచేస్తున్న పొగంటి ఆదెమ్మ మరి పదకొండు మందిని క్రొత్తగా కార్మికులు సంఘం పెట్టుకున్నారనే ఉద్దేశంతో బ్రాంచి మానేజరు తొలగించడం, దానిపై రాయబారాలు ఎన్ని జరిగినా ఆయన వినకుండా వారిని తొలగించడం జరిగింది. గుంటూరు టొబాకో కంపెనీలో కొన్ని సౌకర్యాలు ఈమధ్య వేసిన Wage Board రాకముందే జరుగుతున్నా—రు. 1-10-0 కూలి ఇవ్వడం, ఆరు పండగ సెలవులు ఇవ్వడం, స్త్రీవర్కర్లకు మెటర్నిటీ లీవ్ క్రింద ఏడువారాలు ఇవ్వడం, Cheap grain shops పెట్టడం—ఇలాంటి సౌకర్యాలు ఇస్తూంటే, ఆ కంపెనీకి ఇది బ్రాంచి అయినప్పటికి, అక్కడ ఈ సౌకర్యాలు ఇస్తున్నప్పటికి, ఇక్కడ ఇవ్వడంలేదు. యూనియన్ పెట్టి పనిచేస్తున్న కార్యకర్తలను retrench చేయడం వాటిని తిరిగి తీసుకోకపోవడం జరుగుతోంది. అక్కడ వున్న గాంధీచౌదరి అనే ఆయన—గాంధీగారి పేరుకే ఆయన అన్యాయం చేస్తున్నాడు—అక్కడ కుల తత్వాలను రెచ్చగొట్టి వర్కర్లను నిర్దాక్షిణ్యంగా చూడడం జరుగుతోంది. యూనియన్ నిరాహారదీక్ష బూనాలని స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. స్టేటుమెంటు ఇచ్చిన తరువాత ప్రభుత్వం conciliation జరుపుతుందేమో అని కొంతవరకు accept చేస్తామని అన్నట్లు రిపోర్టులు వచ్చాయి. ప్రభుత్వం ఈ కోరికల విషయమై తగిన చర్యతీసుకోవాలని యిప్పటివరకు తీసుకున్న చర్యను మంత్రిగారు వివరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

re : Spread of Pests and diseases of crops in Krishna delta

*వ్యవసాయ కార్మిక శాఖల మంత్రి (శ్రీ యన్. రామచంద్రారెడ్డి) : గౌరవ సభ్యులు రూలు 74 క్రింద నోటీసులు యిచ్చినదాని గురించి మనవి చేస్తున్నాను. చిలకలూరిపేట కార్మికులు గోల్డెన్ టొబాకో కంపెనీలో పనిచేసేవారు. ఒకరు నిరాహారదీక్ష చేయడం అవన్నీ దృష్టిలోకి తీసుకువచ్చారు. 5 డిమాండ్సు చెప్పారు. 11 మందిని తీసివేశారు. 50 మందిని తీసుకున్నారు. వేరే కొన్ని కారణాలు చూపించారు. 11 మంది వర్కర్సును తీసివేసినప్పుడు వారి యూనియన్ రిజిష్టర్డు యూనియన్ కాకుండెను. తరువాత యూనియన్ రిజిష్టరు చేశారు. కన్సీలియేషన్ జరిగింది. ఈమధ్యనే గౌరవ సభ్యులు కలవిచ్చినట్లు ఆ 11 మంది discharged workers ను తీసుకుంటామని తెలుపడం జరిగింది. compromise కూడ జరిగింది. దాని తరువాత ఉపవాస దీక్ష విరమించడం జరిగింది. ఇదే సందర్భంలో వాస్తవమైన న్యాయమైన కోర్కెలను కార్మికులు రిజిష్టర్డు యూనియన్సుద్వారా వాటిని వెలిబుచ్చి కన్సీలియేషన్ద్వారా లేకుంటే అటువంటి పద్ధతులప్రకారం కోర్కెలను తీర్చుకుంటే బాగుంటుంది. కాని co-operative methods ఉపయోగించడం Code of discipline కు వ్యతిరేకమని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు సంఘాలకు ఆ తీరుగా సలహా యివ్వాలి. కాన్‌స్టిట్యూషనల్ మెథడ్సు ప్రకారంగా న్యాయమైన కోర్కెలను సాధించడానికి ప్రయత్నం చేయాలి. కన్సీలియేషన్ మెథడ్సు ఉన్నాయి. అదికానప్పుడు ఆర్బిట్రేషన్‌కు వెళ్ళవచ్చు. కోర్టుల ద్వారా న్యాయం చేకూర్చే ప్రయత్నం చేయవచ్చు. కాబట్టి ఒత్తిడి తీసుకురావడం న్యాయంకాదు. ఇప్పుడు కన్సీలియేషన్ద్వారా 11 మంది వర్కర్సు నియామకం చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ఈ సంవత్సరం కృష్ణా జిల్లాలో ప్రత్యేకించి వరిపైరు తెగుళ్ళకు గురైనదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ సంవత్సరం వచ్చిన stem bore disease వల్ల చాలపంట తగ్గిపోయింది. అందులోనూ కృష్ణ కాలువ క్రింద బాగా పంటలు పండే ప్రాంతాలయిన గన్నవరం, గుడివాడ తాలూకాలు, దివితాలూకాలో కొంత భాగం, బందరు తాలూకాలో కొంత మాగాణి పంటలు ఎకరానికి 15-16 బస్తాలవరకు తగ్గిపోయింది. వుయ్యూరు ప్రాంతంలో సగటుపంట 7-8 బస్తాలకు మించిలేదంటే ఆశ్చర్యంలేదు. మానికొండ, కాటూరు లాంటి ప్రాంతాలలో ఎకరానికి మూడు బస్తాలే పండినాయని ప్రభుత్వదృష్టికి తీసుకురాక తప్పడంలేదు. తెల్ల కంకివల్ల పైరు పూర్తిగా చెడిపోయింది. వాటి రక్షణ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న జాగరూకత చాలా తక్కువ. తెల్లకంకిని అదుపులో పెట్టడానికి

ప్రభుత్వం చేసిన పరిశోధన చాలా తక్కువని తెలుస్తోంది. తెల్లకంకికి మందులు చల్లడమో ఏవిధముగా రక్షించాలో ఉద్యోగులకు అనుభవం లేదని యీ సందర్భంలో చెప్పక తప్పడంలేదు. తెల్లకంకికి మందులు చల్లని ప్రదేశాలే ఎక్కువ వున్నాయి. చల్లిన ప్రాంతాలలో ఫలితాలు తృప్తికరంగా లేవు. ఈ జబ్బును నివారించడానికి మార్గాలు యేమిటని అన్వేషణ యింతవరకు ప్రభుత్వం కొద్ది ప్రాంతాలలో చేస్తున్నదని తెలుస్తోంది. విస్తృతమైన ప్రాంతాలలో సాగించి వెంటనే తెల్లకంకి తెగులును ఆపకపోతే ఎంత భూమిని సాగులోకి తేవాలని ప్రయత్నం చేసినప్పటికీ పండిన పంటకు పూర్తిగా దెబ్బ తగిలే ప్రమాదం ఉంది. వరి తగ్గిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. తెల్లకంకి తెగులును నివారించడానికి ప్రభుత్వం వెంటనే పరిశోధన కావించాలి. ఇదివరకు సామర్లకోటలో రాజేంద్రనగర్‌లో సాగిస్తున్న పరిశోధనలు చాలవు. డెల్టా ప్రాంతాలైన కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పరిశోధన కేంద్రాలు నెలకొల్పితే తెల్లకంకి వ్యాధినుండి పంటను రక్షించడం సాధ్యమవుతుందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: కృష్ణాజిల్లాలో కొంతభాగంలో యీ సంవత్సరం **stembore pest** రావడం ప్రభుత్వానికి తెలుసును. అదే గౌరవ సభ్యులు రూలు 74 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఇరవై సంవత్సరాల నుంచి పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 1955 వ సంవత్సరం నుంచి **intensive** గా పరిశోధన జరుగుతూనే ఉంది. **Pests** వచ్చినప్పుడు ఎటువంటి వెరైటీలకు వచ్చినట్లయితే అరికట్టడానికి నిలవుతుందో ఎంత **resistance** దాంట్లో ఉందో, వాటిని అమలులోకి తీసుకురావడానికి సామర్లకోట, బుచ్చిరెడ్డిపాలెం, ముద్దనూరులలో పరిశోధనలు జరిగాయి. కొంతవరకు **G. E. B. 24** కి బి. డీ. సాంబా రకానికి **stembore** వచ్చినప్పుడు దానిని బాగా అరికట్టడానికి ఉపయోగపడుతుందని ఆ వెరైటీని అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం జరిగింది. **M. T. U. 19** సిరికుసుమకు **stembore** వచ్చినప్పుడు అరికట్టేవిధం పరిశోధనలో కొంతవరకు తేలినది. **SLO 19** తోకసన్నం అనేది పరిశోధించారు. **It is the most susceptible to stembore disease** అని పరిశోధనలో కొంతవరకు తేలినది. **MTU 15** దాళవా సన్నం **stembore** వచ్చినప్పుడు ఎక్కువ నిలవగలుగుతుందని పరిశోధనలో తేలినది. మొదటి **crop** లో **flowering** అవడానికి 20 రోజులు పూర్వం సామాన్యంగా ఈ వ్యాధి వస్తుంది. దానిని అరికట్టడానికి రెండుసార్లు **endrine spray** చేస్తే 75% కంట్రోలు చేయడానికి అవకాశం ఉంటుందని పరిశోధనలో తేలినది. దానిని

విస్తృతంగా రైతులకు అందించడమే కాకుండా extension wing లో ఆ విధంగా spray చేయడం జరుగుతోంది. మొత్తం రాష్ట్రంలో ఈ సంవత్సరం దాదాపు 60 వేల ఎకరాలకు spraying జరిగింది. కృష్ణాజిల్లాలోనే 9 వేల ఎకరాలకు stembore ను అరికట్టడానికి endrine spray చేయడం జరిగింది. ఆ విధముగా వ్యవసాయశాఖవారు సకాలంలో చర్యలు గైకొన్నారు. మొదటి crop రెండుసార్లు రెండో crop లో కూడా విత్తనాల రోజులలో ఆ తీరుగా treat చేసి నాట్లువేసిన తరువాత రెండవసారి spray చేస్తే బాగుంటుందని తేలినది.

దానికొరకు ప్రయత్నము జరుగుతోంది. గౌరవసభ్యులు సెలవు ఇచ్చినట్లు, దీనిని ఇంకా విస్తృతము చేయాలి. మూడవ ప్రణాళికలో తెనాలిలో ఒకటి ఏర్పాటుచేసి intensive గా పరిశోధన చేయాలని, వాటి ఫలితాలు రైతులకు అందించాలని ఆలోచనచేయడం జరుగుతోంది అని మీద్వారా మనవిచేస్తున్నాను.

Re : Creating Facilities for Marketing Gur at Reasonable Prices

*శ్రీ బి. అప్పారావు: అధ్యక్షా, బెల్లంధర విపరీతముగా పడిపోయింది. రవాణా సౌకర్యాలు లేక పాతబెల్లం నిల్వ వుండిపోయింది. కొత్తబెల్లం ఆట ప్రారంభమయినది. విశాఖ, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలలో తయారయ్యే బెల్లమునకు ధర విపరీతముగా పడిపోవడంవల్ల రైతులు ఆర్థికముగా చాల కష్టనష్టాలకు గురి అయినారు. రైతులేకాకుండా వర్తకులు కూడ చాల నష్ట పోయారని చెప్పక తప్పదు. వారు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడ రాలేదు. ప్రతి 2, 3 సంవత్సరాలకు speculation రావడం, చెరుకు రైతులు నష్టపోవడము జరుగుతోంది. పై రాష్ట్రాలలో stock చేసుకొన్నవారు లాభం పొందుతారు. బెల్లం నిల్వచేసుకోడానికి ఇక్కడ godowns లేవు. బెల్లం ఎంతో కాలం నిల్వ వుండదు. ఒక సంవత్సరం నిల్వ వుండేసరికి నీరు కారిపోతుంది. ఇది ప్రభుత్వానికి తెలిసినదే. బెల్లం తయారుచేయుదానిలో U. P. తరువాత మన రాష్ట్రము రెండవది అని చెప్పవచ్చు. పరిశీలిస్తే మనము ముందంజ వేశామని చెప్పవలసి వుంటుంది. U. P. లో పంచదార ఫ్యాక్టరీలు లావు అయినవి. మన రాష్ట్రములో చెరుకు ఉత్పత్తి అనుసరించి పంచదార ఫ్యాక్టరీలు పెరగలేదు. ఒక జాగరీ మార్కెటింగు బోర్డును ఏర్పాటు చేసి ఈ speculation వచ్చినపుడు రైతులు నష్టపడకుండా కాపాడమని 25 సంవత్సరాల నుంచి చెబుతూనే వున్నాము. నేటివరకు ఏ చర్య తీసుకోలేదు. చెరుకుమీద చాలరకాలయిన పన్నులు విధిస్తున్నారు. కేంద్రప్రభుత్వముకూడ దీనివల్ల లాభం పొందుతోంది.

ఇలాంటి పరిస్థితినుంచి రైతులను ఆదుకోవడానికి sales tax ను రద్దుచేయాలని, శిస్తు రెమిషన్ ఇప్పించాలని, జాగరీ మార్కెటింగు బోర్డును ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వాణిజ్యపు పంటలలో చెరుకు ప్రధానమైనపంట. కొన్ని కోట్లరూపాయల మార్కెటింగు జరుగుతోంది. ఒక్క అనకాపల్లి మార్కెటు లోనే సంవత్సరానికి 2½ కోట్లు రూపాయల విలువగల బెల్లం ఎగుమతి అవుతోంది. మన ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు మార్కెటు రెండవ మార్కెటు అని చెప్పవచ్చు. బొబ్బిలిలో తయారయ్యే బుట్టబెల్లం, సామర్లకోటలో తయారయ్యే కుండబెల్లం, చిత్తూరులో తయారయ్యే అచ్చుబెల్లం, అనకాపల్లిలో తయారయ్యే దిమ్మబెల్లం ఇలా రకరకాలుగా బెల్లం తయారవుతోంది. దీనిని దాచుకోడానికి godowns ను ఏర్పాటు చేయడానికి తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ యన్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ సంవత్సరం బెల్లంధర తగ్గిపోయిన విషయము ప్రభుత్వానికి తెలుసు. దానికి ఏవిధముగా వ్యాపారస్థులకు అయితే నేమి, రైతులకుఅయితే నేమి సౌకర్యం కలుగచేయగలమని ఆలోచిస్తున్నది. ధరలు హెచ్చడానికి తగ్గడానికి వేరే కారణాలుకూడ వున్నవి. ఆంధ్రప్రదేశ్‌లోని నిజామాబాద్, అనకాపల్లి, చిత్తూరు ఈమూడు పెద్ద మార్కెట్లు. 3 సంవత్సరాలనుంచి ధరలు హెచ్చుతగ్గులు ఎలా వున్నవి, దీనికి కారణాలు ఏమిటని పరిశీలన జరిగింది. 1959 లో ధరలు బాగా హెచ్చినవి. బెల్లమును northern India కు కూడ పంపిస్తున్నాము సిలను, మలయా, సింగపూరు దేశాలకుకూడ ఎగుమతి చేస్తున్నాం. దానిలో ఏమీ restrictions లేకపోవడంవల్ల ధరలు పెరుగుతాయని వ్యాపారస్థులు బెల్లమును కొనుక్కొని పెట్టుకొని లాభాలు సంపాదించడం 1959 లో జరిగింది. 1960 సంవత్సరంలో లాభాలువస్తాయని ఆతీరుగా కొన్నారు. తరువాత ధరలుతగ్గిపోవడం జరిగింది. Northern India యొక్క demand రానురాను తచ్చు అయిపోయింది. అక్కడకూడ జాగరీ ప్రొడక్షన్ హెచ్చుకావడం జరిగింది. కొంతవరకు వాగన్ సప్లయికూడ సక్రమముగా లేదు. వీటన్నింటిని ఆలోచనచేసి తగినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. డిసెంబరు 1960 లో ధరలు రైతులకు remunerative గా వున్నవా లేదా అని చూస్తే కొంతవరకు nominal profit వస్తుందనే తేలింది. ఫిబ్రవరిలో ఇంకా ధరలు తగ్గిపోయినవి. దీర్ఘకాలచర్యలు, సత్వరచర్యలు వున్నవి. సత్వరచర్యలు గైకొన్నట్లయితే కొంత relief రైతులకు రావడానికి అవకాశము వుంది. వాగన్స్ సత్వరముగా సప్లయి జరగడానికి ఇదివరకే రైల్వే వారికి వ్రాసి పంపించడం

జరిగింది. 30 వాగన్సు అయినా అనకాపల్లి ప్రాంతానికి ఇచ్చినట్లయితే అక్కడ నిల్వ వున్న stock ను పంపించడానికి వీలవుతుందని రైల్వేవారిని contact చేసి చెప్పాము. 3% purchase tax తీసివేస్తే బాగుంటుందని సభ్యులు చెప్పినారు. అది ప్రభుత్వ మాలోచనతో వుంది. మద్రాసురాష్ట్రంలో ఈ 3% purchase tax తీసివేయడం. మన రాష్ట్రంలో ఇది అమలులో ఉండడము కూడ ఒక కారణము. సింగపూరు, మలయా, సిలను దేశాలకు ఎగుమతి అయ్యే బెల్లం మద్రాసు వ్యాపారస్థుల చేతుల్లో వుంది. వాళ్ళే అక్కడి business people తో contact పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ slump వచ్చినపుడు మద్రాసు వ్యాపారస్థులు కొనకపోవడం జరుగుతోంది. అందుచేత మన రాష్ట్రములోకూడ కొంతమంది వ్యాపారస్థులు ముందుకు వచ్చి విదేశాలవారితో వ్యాపారము చేస్తే బాగుంటుంది అని మనవిచేస్తున్నాను. 1% tax సెంట్రల్ గవర్నమెంటువారు ఏదయితే వసూలు చేస్తున్నారో దానిని తీసివేయాలని కేంద్రప్రభుత్వమువారికి వ్రాయడం జరిగింది. "మీ tax తీపివేస్తే తీసివేసుకోండి. మా 1% tax అలాగే ఉంచా" లని వారు చెప్పారు. కనుక దానిని తీసివేయడానికి వీలులేదు. Wagon supply జరిగినట్లయితే ఈ slump పోతుందని భావిస్తున్నాము. సిలన్ గవర్నమెంటు కొన్ని restrictions పెట్టినది. కొంతమంది ట్రేడర్సుకు monopoly ఇచ్చారు. ఆ monopoly తీసుకొన్న ట్రేడర్సు ఎవరయితే వున్నారో వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వుంటుంది. ఆ restrictions సిలోన్ గవర్నమెంటు తీసివేస్తే బాగుంటుంది. వారికి వ్రాయమని కేంద్రప్రభుత్వానికి వ్రాయాలనే ఉద్దేశం కూడా మన ప్రభుత్వానికి వుంది. Foreign exchange విషయములో సిలన్ గవర్నమెంటువారు కొన్ని restrictions పెట్టారు. ఇవన్నీ కేంద్రప్రభుత్వముతో చర్చించి ఆ విధముగా తీసివేయిస్తే బాగుంటుదని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. State level లో కమిటీ పెట్టాలని గౌరవసభ్యులు సూచించారు. అది చక్కని సూచన అని మనవిచేస్తున్నాను. ఈ సూచన లన్నింటిని స్వీకరించి తప్పకుండా ఆలోచన చేయడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. వారింకా కొన్ని సూచనలు చేశారు. దీర్ఘకాల ప్రణాళికలో కొన్ని గిడ్డంకులు పెట్టినట్లయితే నిల్వచేసికొని వుంచుకోటానికి వీలుగా వుంటుంది. సక్రమమైన గోడౌన్స్ లేకపోయినట్లయితే బెల్లం మొదలైనవి చెడిపోటానికి అవకాశం వుంటుంది కాబట్టి, వాటి కవసరమైన స్టోరేజ్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలి. ఆ విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది. వాగన్స్ సప్లయివల్ల కూడ కొంత రిలీఫ్ దొరుకుతుం దనుకొంటున్నాను. ఆ విషయంలో ఇప్పటికే శ్రద్ధ తీసికొనబడుతున్నది. ఇకముందు కూడా తీసికొనబడుతుందని మనవిచేస్తున్నాను.

(*Smt. T. Laxmikantamma in the Chair*)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961—62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXVI—Local Administration Rs. 68,13,800

DEMAND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works - Rs. 5,34,19,300

*శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఇల్లందు-జనరల్) : అధ్యక్షా, గ్రామీణ ప్రజానీకంలో స్వయంసహాయక కృషిని పెంచాలని దేశంలో పరస్పర సహకారాన్ని పెంచటంద్వారా దేశపురోభివృద్ధికి తోడ్పడే పద్ధతులలో నూతన విధానం అనుసరించాలనే ఆశయంతో, ఆశతో ప్రభుత్వం ఈ కమ్యూనిటీ డెవలప్ మెంటు స్కీమును, నేషనల్ ఎక్స్‌టెన్షన్ స్కీమును ప్రవేశపెట్టింది. 1952లో ఈ స్కీము ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాటినుండి ఈనాటివరకు 826 బ్లాకులు పనిచేస్తున్నాయి. అయితే మంత్రిగారు చెప్పినదాని ప్రకారం 74% గ్రామాలు **cover** అయ్యాయి. 77% **area cover** అయినది. 77% గ్రామీణ ప్రజానీకం **cover** అయినది, దీనివల్ల లాభం వచ్చినా, నష్టంవచ్చినా అనుభవిస్తామని వారు అన్నారు. అంతేగాక వచ్చే సంవత్సరంలో ఏప్రిల్ నాటికి 26, అక్టోబరునాటికి 26 బ్లాకులు రాబోతున్నాయని సూచన ప్రాయంగా చెప్పారు. ఒక ఆశయంతో సమితులను, బ్లాకులను పెంచటమేగాక ప్రభుత్వం వాటికి ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టింది. 1959-60 సంవత్సరానికి సంబంధించిన కమ్యూనిటీ ప్రాజెక్టులయొక్క రిపోర్టును మనకు ఇచ్చారు. దానిలో వివిధ **heads** క్రింద ఆనాటివరకు ఖర్చుపెట్టినదానిని చూపించారు. అయితే దానిని వివరంగా చెప్పవలసివుంది. దానిలో **block head-quarters** అనే **item** క్రింద 3 కోట్ల 72 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు చూపించారు. యానిమల్ హస్బెండ్రి & ఎగ్రికల్చర్ కు 74 లక్షల 11 వేలు ఖర్చుపెట్టారు. ఇరిగేషన్ & రిక్లమేషన్‌కు 3 కోట్ల 80 లక్షలు ఖర్చుపెట్టారు. హెల్త్ & రూరల్ సానిటేషన్‌కు ఒకకోటి 78 లక్షలు, ఎడ్యుకేషన్‌కు 1 కోటి 4 లక్షలు, సోషల్ ఎడ్యుకేషన్‌కు 70 లక్షల 58 వేలు, కమ్యూనికేషన్స్‌కు 1 కోటి 84 లక్షలు, రూరల్ ఆర్ట్స్ & క్రాఫ్ట్స్‌కు 63 లక్షల 62 వేలు, హౌసింగుకు 48 లక్షలు, మిసిలేనియస్‌కు 5 లక్షల 53 వేలు ఖర్చుపెట్టారు. ఈ రకంగా 31-3-1960 వరకు మన రాష్ట్రంలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీమ్సుకు మొత్తం రు. 13,79,15,875 లు ఖర్చుపెట్టారు. అయితే మనం రిపోర్టును వివరంగా చూస్తే బ్లాక్ హెడ్ క్వార్టర్సుకు కేటాయించినది, అక్కడి ఉద్యోగుల వేతనా

లకు, ఆఫీసుల నిర్మాణానికే సరిపోతుంది. హౌసింగుకు కేటాయించిన దానిలో staff కు quarters కట్టగా మిగిలితే ప్రజానీకానికి ఇండ్ల కొరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జనానికి వడ్డీతోసహా లోన్‌గా ఇచ్చేది 4 కోట్ల 15 లక్షలు. వాటిని తీసేస్తే మొత్తం కమ్యూనిటీ డెవలప్ మెంటు ప్రోగ్రాంకు ప్రభుత్వం 5 కోట్ల 21 లక్షలు ఖర్చుపెట్టింది. ఇక 1960-61 బడ్జెటు ఎస్టిమేట్స్, రివైజ్డు ఎస్టిమేట్స్ చూస్తే బడ్జెటు ఎస్టిమేట్స్‌లో సూపర్‌విజన్ కొరకు 1 లక్ష 50 వేలు చాలునన్నారు. రివైజ్డు ఎస్టిమేట్స్‌లో 3 లక్షల 75 వేలు అయింది. అలాగే హెడ్ క్వార్టర్స్ అడిగినది. 98 లక్షల 67 వేలు అయితే ఖర్చుచేసింది 132 లక్షల 54 వేలు, వచ్చేసంవత్సరం అడుగుతున్నది 142 లక్షలు. మనది వ్యవసాయిక ప్రాంతం. వెనుకబడిన ప్రాంతమని అనుకొంటు న్నాము. మనం వ్యవసాయానికే ఎక్కువ ఖర్చుపెట్టాలని మనం అనేకసార్లు ప్లానింగ్ మంత్రిగారుకూడ అనేక సందర్భాల్లో ఇక్కడ, బైట పత్రికలకు ప్రకటనలద్వారా చెప్పటం జరుగుతున్నది. యానిమల్ హస్బెండ్రి ఎగ్రికల్చర్ లకు 27 లక్షల 59 వేలు ఖర్చుపెట్టాలని ఎస్టిమేట్స్ వేసుకొని 25 లక్షల 26 వేలు ఖర్చుపెట్టారు. ఇర్రిగేషన్‌లో 16 లక్షల 59 వేలు శాంక్షన్‌చేస్తే 5 లక్షల 53 వేలు అంటే దాదాపు ⅓ వంతు ఖర్చుచేశారు. వచ్చేసంవత్సరం 9 లక్షల 50 వేలు అడుగుతున్నారు. Health విషయంలో కొద్ది హెచ్చు ఖర్చు పెట్టారనుకోండి. సోషల్ ఎడ్యుకేషన్‌కు తక్కువ ఖర్చుపెట్టారు. కమ్యూనికేషన్స్‌కు 35 లక్షలు అడిగి, 31 లక్షలు ఖర్చుపెట్టారు. ప్రజల అవసరాలకు నిరుడు 350 లక్షలు అడిగి 136 లక్షలు మాత్రమే ఖర్చుచేసి ఈ సంవత్సరం 147 లక్షలు అడుగుతున్నారు. ఈ విధంగా మనం ప్రతిదానిలోనూ తక్కువే ఖర్చుపెడుతున్నాము దేశాన్ని వ్యవసాయికంగా ముందుకు తీసుకు వెడతామని ఒకప్రక్క చెబుతూ మరోప్రక్క ఇర్రిగేషన్‌కు తక్కువ ఖర్చు పెట్టటం జరుగుతున్నది. కమ్యూనిటీ డెవలప్ మెంట్ స్కీమ్స్‌లో కేటాయించిన మొత్తాన్ని కూడా ఖర్చుపెట్టలేక పోయినామని స్పష్టంగా కన్పిస్తున్నది.

అయితే, ఈ schemes ఏదయితే తీసుకోబడినాయో, వాటియొక్క పర్యవసానం దేశంలో ఏ రకంగా ఉన్నది. వీటివల్ల దేశాన్ని అన్ని రంగాలలో పురోగమింప చేయడానికి వీలు అవుతుందా, Community Development Scheme క్రింద, ఏదైతే నిర్ణయం తీసుకోబడినదో, ఆ రకంగా ముందుకు పోవడం అనేది జరుగుతుందా అనేది మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు వ్యవసాయం విషయంలో, విత్తనాలు, ఎరువులు పంపకం అనేది ఉన్నది. ఎరువుల పంపకం వచ్చేసరికి దాని పంపకంలో అవలంబించే విధానం

సామాన్య రైతాంగానికేమైనా ఉపయోగపడుతుందా అనేదికూడా చూడవలసి యున్నది. అదేవిధంగా తక్కావీఋణాలు ఇచ్చేపద్ధతివున్నది. భూకామందు అయివుండి ఇతర Co-operative Societies లో ఏమి అప్పుతీసుకోకుండా ఉండి, అన్ని హంగులువుండి, ఇతర విధాల అప్పుతీసుకోకుండా ఉంటే, అటువంటివారికి మాత్రం యీ విత్తనాలుగాని, ఎరువులుగాని వచ్చే అవకాశంవున్నది. అంతేకాకుండా, ఈ పంపకాలు ఎకరాల basis మీద జరుగుతుండడం వల్ల, పెద్ద రైతాంగానికే చెందుతుందిగాని చిన్న రైతాంగానికి రావడం అనేది చాలా అరుదైపోయింది. మొత్తం అంతా పంచిందికూడా చూచినపుడు గ్రామానికి 2, 3 టన్నులుకూడా లెక్కలోకి రావడం లేదు అనేదాన్ని మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఇక పశుపోషణ అన్నారు. దేశంలో పశుసంపదను అభివృద్ధి చేయడంకోసం, మంచి రకమైన ఆబోతులను పంచిపెట్టడం మొదలగు కొన్ని కార్యక్రమాలు ఉన్నాయి. ఈ సందర్భంలో కొంతమంది పేదవాళ్ళకు ఎడ్లు ఇవ్వడంలాంటిదికూడా ఒకసమస్య ఉన్నది. ఐతే కొంతమంది మిత్రులు చెప్పారు. ఈ పశుపోషణలోగాని, కోళ్లపెంపకంలోగాని జరుగుతున్న హంగామా ఏమిటి అని భువనగిరి block సందర్భంలో మిత్రులు చెపుతూ, అసలు అక్కడ ఆబోతులు ఇవ్వలేదు, ఏమీ ఇవ్వలేదు, సంతకం మాత్రం తీసుకొని ఆబోతులు ఇచ్చినట్లు లెక్కచూపించి ఆ డబ్బును B. D. O. సంతకందారు అనుభవించడం జరుగుతున్నదని స్పష్టంగా చెప్పడం జరిగింది. అట్లాగే కోడిగుడ్ల విషయం ఉన్నది. కోడిగుడ్లను పంచబోతున్నాము అన్నారు. వాటిని subsidy basis మీద తీసుకొంటున్నాము అన్నారు. అయితే గుంటూరుజిల్లాలో మాకు వచ్చిన information ను బట్టి అక్కడ పిడుగురాళ్ళ సమితిలో ఈ కోడిగుడ్లు ఏవైతే subsidy మీద ఇచ్చేవి ఉన్నాయో, అవి అక్కడ కోళ్ళమీద లెక్కవేస్తే రోజుకు మూడు గుడ్లను ఒక కోడి పెట్టినట్లుగా లెక్కవస్తూ ఉన్నది. ఈరకంగా ఆ subsidy వాడుకోవడం జరుగుతూ ఉన్నది. కంబంలో వెళ్ళినపుడు, పశువులను అంటే అరకల దున్నుకొనే ఎడ్లను పంచిపెట్టడం అనేది అక్కడ సమస్యగా ఉన్నది. వచ్చిన దరఖాస్తులు అన్నికూడా Standing Committee ముందుకు రావు. ఆ Standing Committee లో కూడా ఏదో ఒక person ఇచ్చినట్లుగా తీర్మానం చేయించుకొంటారు. Sanction చేసే person ఒకరు ఉంటారు. Standing Committee మొత్తంగా చేయదు. ప్రొద్దుటూరు అనే గ్రామంలో ఒక అతనికి ఒక ఎడ్లజత ఇచ్చారు. ఆయన వ్యవసాయం చేయడు, ఆయనకు భూమిలేదు. అరకదున్ని ఎరగడు. అటువంటి ఆయనకు ఎడ్లు ఇవ్వడము జరిగింది. మరి అటువంటప్పుడు దేశంలో వ్యవసాయాన్ని పెంపొందించడానికి ఇది చేస్తున్నట్లా ? ఆయనకు ఎందుకు ఇచ్చారంటే, కాంగ్రెసు నాయకులు

అక్కడికి వచ్చినపుడు, ఆయన వారికి అణిగిమణిగి ఉండి, వారికి వారి agent గా ఆయన పని చేస్తూ ఉండడంవల్ల, అతనికి ఇవ్వడం జరిగిందని అక్కడ అంతా చెప్పుకొంటున్నారు. అట్లాగే లచ్చగూడెం అనే గ్రామంలో, $1\frac{1}{8}$ family holding ఉన్న ఆసామికి, ఆయనకు డాబా ఉన్నది. 4 జతలు ఎడ్లు ఉన్నవి. అట్లాంటి ఆయనకు ఎడ్లజత ఇవ్వడం జరిగింది అంటే, ఒక ప్రక్కన అసలు వ్యవసాయంతో నిమిత్తం లేనివాళ్ళకు ఇవ్వడమూ, రెండవ ప్రక్కన అన్ని సౌకర్యాలు కలిగి బాగా సత్తా ఉండి, కొనుక్కోగలిగిన శక్తి ఉన్నవారికి ఇవ్వడమూ జరుగుతున్నదన్నమాట. ఇట్లాంటి అవకతవకలు చెప్పాలంటే బోలెడు ఉన్నాయి. Minor irrigation విషయం చూడండి. సమితి minor irrigation ఎత్తులకు మూడువేల రూపాయలు ఇవ్వగలుగుతుంది. అక్కడ సహాకార సంఘాలు ఏమైనా ఇటువంటి స్కీములు తీసుకొనేట్లయితే, వాటికి అయిదు వేల రూపాయలు ఇవ్వగలుగుతుంది. అంతకు మించి ఇవ్వాలంటే, ప్రభుత్వంనుంచి permission తెచ్చుకోవాలి. ప్రభుత్వము మంజూరు చేయాలి. అయితే ఈ మూడువేల రూపాయలు ఒక వ్యక్తికి ఇవ్వడం అనేది వచ్చినప్పుడు, ఈమూడు వేల రూపాయలకు సరిపోయేటటువంటి భూమిని ఆయన చూపించి, దానిని మరమ్మతు చేయడానికి ఆయన తయారై ఆ వ్యవహారాన్ని నిర్వహించే సందర్భంలో, అది ఎవరికి చెందుతుంది అని మనం చూచినపుడు, అది వ్యక్తిగత ప్రయోజనాలకు, వారి లాభాలకోసం మాత్రమే ఉపయోగపడుతున్నాయి. మొన్న question hour సందర్భంలో ఇట్లాంటివి వచ్చినప్పుడు, మానుకోడి తాలూకా సందర్భంలో మూడు వేల రూపాయలు ఒక వ్యక్తికి కట్టిపెట్టడం అనేది జరిగిందనేది రుజువు అయిపోయిందన్నమాట. అందుకని, ఈ minor irrigation schemes లో అక్కడక్కడ కొద్దో గొప్పో అరుదుగా జరుగుతున్నదంటే ఈ సహాకారసంఘాలకు ఇవ్వడం అనేది లేదు. ఆ సమస్య లేనేలేదు. అక్కడ వాటిమీద local గా ప్రీతి ఉండవలసిన అవసరంకూడా వున్నది. కాని అది లేని కారణంచేతనే సహాకారసంఘాలకు ఇవ్వడం అనే సమస్య రావడం లేదు. కాని ఈమూడు వేల రూపాయలు తమకు ఆ ప్రాంతములో ఉపయోగ పడలేదనుకొన్న వ్యక్తికి కట్టిపెట్టడం అనేది జరుగుతూ వున్నది. ఇక విద్య విషయంలో ఏదో ఖర్చు పెడుతున్నాము. దాని విషయంలో నేనేమీ అభ్యంతరం పెట్టదలచుకోలేను. దానికి ఇంక ఎక్కువ ఖర్చుపెట్టినా నాకేమీ అభ్యంతరం లేదు. అయితే సాంఘికవిద్య ఏదైతే ఉన్నదో అది వృథా, దండుగ అని నా అభిప్రాయము. సాంఘికవిద్య వీరు చెప్పుతున్నది ఏమీలేదు. నైతికవిద్యను అభివృద్ధి చేయడానికి లేక అక్కడ జనమంతా సంఘటితంగా వుండి, వాళ్ళలో పంచాయితీలు పెట్టుకోకుండా ఉండడానికి తగిన విధంగా ప్రజలకు చెప్పవలసిన

అవసరం వుంటుంది. కాని అసలు వాళ్ళలోనే సంఘటిత శక్తి. సంఘటిత అభిప్రాయాలు వుండవు. వాళ్ళే పంచాయితీలు పెట్టుకుంటూ వుంటారు. కనుక ఈ సమాజిక విద్య అనేదాన్ని ప్రత్యేకంగా పెట్టేదానికన్నా, ఈ S, E. Os. ఎవరైతే ఉన్నారో, వాళ్ళను ఆ education కే జోడించి అక్కడ Inspectors గానో, teachers గానో ఏర్పాటుచేస్తే బాగుంటుందేమో అనేది నా అభిప్రాయము. అయితే communications విషయంలో చాలా తక్కువ ఖర్చుపెడుతున్నాం. దాంట్లో తీసుకొన్న డబ్బునుకూడా సక్రమంగా ఖర్చుపెట్టడం లేదు. ఆ విషయంలోకూడ జాగ్రత్త వహించవలసిన అవసరం ఉన్నది. ఇక కుటీర పరిశ్రమల విషయంకూడా ఇక్కడ చెప్పారు. దీనికి ప్రత్యేకించిన డబ్బు అంతా తమ అనుయాయులు పంచుకోడానికి వినియోగింప బడుతున్నది గాని, అందులో కొంచముకూడా ఆ కుటీరపరిశ్రమల వారికి ముట్టడంలేదని బహుశా ప్రగడ కోటయ్యగారో లేక మరెవరో చెప్పడము జరిగింది. దీంట్లో రెండు సమస్యలు ఉన్నవి. అసలు ఆవృత్తికి సంబంధించి దానికొరకే ఈ డబ్బు ఇస్తున్నారా అనేది ఒకసమస్య. ఇస్తే, అసలు deserving person కు ఇస్తున్నారా అనేది మరొకప్రశ్న. అసలు deserving persons కు ఈడబ్బు ముట్టడంలేదు. అనేది అందరు ఒప్పుకొంటున్న విషయం. ఆవృత్తిలో నిమిత్తం లేనివారికి, ఆవృత్తి తెలియనివారికి ఆడబ్బు ఇచ్చి, వారిని తమకు ఉత్సాసుగా అక్కడ ఉపయోగపడేటట్లుగా పెట్టుకోవడం అనేది జరుగుతున్నది. ఉదాహరణకు, మైలవరంబ్లాకులో కొండపల్లి అనేగ్రామం ఉన్నది. అక్కడ కూరగాయలు అమ్ముకొనే ఒక అతనిని కుట్టుమిషన్ ఇచ్చినారు. అతనికి మిషన్‌త్రొక్కడం రాదు. సూదిలో దారం పెట్టడంకూడా రాదు. అటువంటి మనిషికి, కూరగాయలు అమ్ముకొని బ్రతుకుతూఉండే అతనికి కుట్టుమిషను ఇచ్చినారు. దానికి కారణం ఏమిటయ్యా అంటే, అతడు ఆ ప్రెసిడెంటుగారికో, లేక ఆ కమిటీలో ఉన్న ఇంకొక పెద్దమనిషికో సన్నిహితంగా ఉండాలి. లేకపోతే అట్లా ఇవ్వడానికి వీలులేదన్నమాట, తరువాత 'miscellaneous' అనే ఒకపద్దు ఉన్నది. కాని దాంట్లో ఏమి ఉంటుందో ఏమీ కన్పడడంలేదు. కాని ఇందులో నాకు ఒక అనుమానం ఉన్నది. అది మినిష్టరుగారు తమ reply లో చెప్పితే బాగుంటుంది. ఆంధ్ర, తెలంగాణా లెక్కలు వివరంగా ఇచ్చారు. ఆంధ్రలో 2 కోట్ల జనాభా వుంటుంది. అక్కడ area కూడా ఎక్కువగా cover అయివుంటుంది. ఆంధ్రలో ఒకలక్షా, యాభై వేల రూపాయలు ఖర్చు అయింది. నాలుగు లక్షలకు పైగా తెలంగాణాలో ఖర్చు అయినది. ఈ ప్రాంతంలో మూడు రెట్లు అదనంగా మిసిలేనియస్ క్రింద ఎందుకు ఖర్చుపెట్టారు? మిసిలేనియస్ అంటే చిల్లరమల్లర పంపకాలకు నాలుగులక్షలు ఎందుకు ఖర్చుచేయవలసి వచ్చిందో పరిశీలించాలని కోరుతున్నాను.

టీచర్సువిషయం అందరూ చెబుతున్నారు. టీచర్సుయొక్క ట్రాన్స్‌ఫర్స్ పెద్ద రగడ అయిపోయింది. సమితి అధ్యక్షునకు, పరిషత్ అధ్యక్షునకు తాబేదారులుగా, గులాములుగా వుంటేనే తప్ప లేకపోతే వారిని ఇబ్బందులపాలు చేస్తున్నారు. టీచర్సు విషయంలో రాజకీయదృక్పథం దృష్టిలో పెట్టుకొని గాని లేక వ్యక్తిగత క్రోధులు వుండిగాని లేక స్థానికంగా తమ political activities లో ఉపయోగపడుట లేదని తోస్తేగాని, వారిని ప్రతినిత్యం ఏడ్పించటము జరుగుతోంది. నెల్లూరుజిల్లాలోని విషయాలు ఉదాహరణకు ప్రశ్నల రూపంలో వచ్చాయి. నల్లగొండజిల్లా సంగతి నరసింహారెడ్డిగారు చెప్పారు. హైదరాబాదు జిల్లాలో మేడిచల్ సమితి వున్నది. అక్కడ 1960 జూన్, జూలై — రెండు మాసాలలో 600 ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. మొత్తం టీచర్సు 200 మంది వున్నారు. సగటున ప్రతి వ్యక్తి మూడుసార్లు ట్రాన్స్‌ఫర్ చేయబడినాడు; లేక అసలు ట్రాన్స్‌ఫర్ చేయబడనివారు ఎవరైనా వుండి యుంటే, మిగతావారు కనీసము ఒక్కొక్కరు 8, 9, 10 సార్లు కూడ ట్రాన్స్‌ఫర్ చేయబడిన టీచర్సు ఉన్నట్లు స్పష్టం అవుతోంది. దీనివల్ల విద్యారంగంలో గందరగోళం ఎక్కువైంది. ట్రాన్స్‌ఫర్ చేయబడినచోట రెండు మాసాలు ఉంటూ, తమ కోర్సు ఏమేరకు పూర్తి చేయగలుగుతున్నారో, ఏమేరకు బోధిస్తున్నారో చూచుకోలేకుండా ఉన్నారు. విద్యాస్థాయి పడిపోయే ప్రమాదం; ఉన్నది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి జిల్లా పరిషత్తులకు, సమితులకు హక్కులు విభజన కార్యక్రమం సరిగా జరగలేదు; యిబ్బంది కలుగుతోంది: ఒక బ్లాకులో ఒక టీచరును, D E. O; ట్రయినింగు కొరకు రికమెండు చేశాడు. కాని B. D. O. వదలిపెట్టలేదు. తనకు యిష్టుడు కానివారితో మాట్లాడుతాడు కాబట్టి ట్రయినింగుకు పంపలేదు. ఇంక్రిమెంట్సు ఆపుచేశారు. తనది తప్పు అయినట్లుగా పదిమందిలో చెంపలు వేసుకుంటే సౌకర్యాలు కల్పిస్తానని అన్నాడు. సమితి అధ్యక్షుడు ఆవిధంగా చేశాడంటే అతనికి అనుభవం లేదు అనవచ్చు. కాని B. D. O. చేస్తూంటే, ఆ టీచరు మానసికంగా ఎంతబాధ పడుతున్నాడో ఆలోచించాలి. ఖమ్మం జిల్లాలో ఒక గ్రామం ఉన్నది. ఆ గ్రామంలో టీచర్సును జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆ టీచర్సు అక్కడ ఉంటే విద్య పాడైతోతోందని అందువల్ల టీచర్సును మార్చాలని అందరూ చాలా కాలంగా కోరుతున్నారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు ఆ వ్యవహారాలు పరిశీలించి వారిని ట్రాన్స్‌ఫరుచేశారు. కాని స్థానిక కాంగ్రెసువర్కర్లు interest లో వారు అక్కడ ఉండాలని ఉన్నది. అందువల్ల వారు 9 వ తేదీన రిలీవింగ్ ఆర్డరు తీసుకొన్నారు. మళ్ళీ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు సెక్రటరీనిపిలిపించుకొని వారి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు కాన్సిల్ చేయాలని

చెప్పారు. కాని ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వేయటం, తక్షణమే కాన్సిల్ చేయడం సాధ్యం కాదని చెప్పినందున 9 వ తేదీన రిలీవింగ్ ఆర్డర్సు ఇచ్చి 10 వ తేదీనుంచి అక్కడనే డెప్యుటేషన్‌మీద ఉంచారు. అనగా ట్రాన్స్‌ఫర్ చేయ బడిన స్కూలులోనే వారు ఉన్నట్లు, యిప్పుడు వారు ఉంటున్న స్కూలులో డెప్యుటేషన్‌మీద ఉండటం అనేది జరగవలెనని వారి అభిప్రాయం.

అధికారాల విభజన సరిగా లేనందున యిబ్బందులు కలుగుతున్నవి. మానుకోట స్కూలుకు ఇక్కడనుంచి D. P. I. గారు ఒక హెడ్ మాష్టరును నియమించటం, ఆయనకు position ఇవ్వవద్దని జిల్లా పరిషత్తు వారు ఇప్పుడు ఉన్న హెడ్‌మాస్టర్‌కు చెప్పటం, ఇలాంటివి చాల జరుగుతున్నవి. మహబూబ్ నగరు జిల్లా కొల్లాపురం సమితి విషయం వచ్చింది. అక్కడ B D. O. ట్రాన్స్‌ఫర్ అయినారు. తాత్కాలికంగా తాసిల్దారును B D. O. అన్నారు. ఎన్ని మీటింగ్స్ జరిగినా Acting B. D. O. హాజరు కాలేదు. C. D. works కు సంబంధించి 7 లక్షలు మిగిలాయి. తీర్మానాలు ప్యాస్ కావు, ఆయనరాడు, సమావేశాలు జరుగవు. పనులు జరుగవు, డబ్బు ఇవ్వరు. అక్కడ కార్పెంటింగ్ సెక్షన్ ఓపెన్ చేశారు. పనిలేకుంటే వారికి నాలుగైదు మాసాల జీతాలు ఇవ్వవలసివచ్చింది. అటు స్టూడెంట్సు, యిటు టీచర్సుకూడా యిబ్బంది పడుతున్నారు.

ఈ సమితులలో విపరీతంగా పెట్రోలు ఖర్చు చేస్తున్నారు. మైలవరం బ్లాకులో ఆ ఛేర్మన్ ఇన్‌స్పెక్షన్ కొరకు టూరు చేయటానికి ప్రతినెల రు. 342ల పెట్రోలు కావాలని కోరుతున్నాడు; నల్లగొండ జిల్లాపరిషత్తు అధ్యక్షునికి రు. 300 లు పెట్రోలు కావాలట. ఖమ్మం పరిషత్తు అధ్యక్షునికి రు. 800 కావా లన్నారు. ఇక్కడ మినిష్టర్సుకు రు. 300లు మాత్రమే యిస్తున్నట్లు ఉన్నది. అందు వల్ల సమితులకు పరిషత్తులకు యిచ్చే పెట్రోలు ఖర్చు జాగ్రత్తగా పరిశీలించాలి.

సోషల్ వెల్ ఫేర్ వ్యవహారాల విషయంలో హరిజన మిత్రులు చెప్పారు. వారికి అన్యాయం జరగకుండ చూడాలి. ప్రభుత్వం ఆలోచించి ప్రత్యేకంగా హరిజనులతో కూడుకొన్న కమిటీని వేస్తే బాగుంటుంది. వారు సోషల్ వెల్ ఫేర్‌కు సంబంధించిన వ్యవహారాలు చూడవలసిన అవసరం ఉంది.

మునిసిపాలిటీలు ఉన్నచోట్ల, అవి జిల్లాపరిషత్తుల క్రిందకురావు. జిల్లా పరిషత్తుల డబ్బు మ్యునిసిపాలిటీలలో ఖర్చుపెట్టనవసరం లేదు. అటువంటప్పుడు artisans కు ఖమ్మం టౌనులో 15, 20 మందికి డబ్బు, సామాన్లు యిచ్చారు. ఖమ్మంటౌను జల్లాపరిషత్తు పరిపాలనలో లేనప్పుడు అక్కడ తమవారికి జిల్లా

పరిషత్తు డబ్బు ఇవ్వటానికి ఎందుకు ప్రయత్నించారో చెప్పాలని కోరుతున్నాను. నేను వికేంద్రీకరణ విధానానికి వ్యతిరేకిని కాను. అయితే యీ సంస్థల ఎన్నికలకు పెట్టిన పద్ధతి యిటువంటి అవకాశాలకు దారి తీసిందని మా ఖచ్చితమైన అభిప్రాయం. డైరెక్టు ఎలెక్షన్సు పెట్టినప్పుడు యీ సమస్య సరైన పద్ధతిలో పరిష్కారం కావటానికి వీలున్నదని ఇదివరకే చెప్పాము, ప్రభుత్వం వినలేదు. M. L. As. ను, M. L. Cs. ను, సమితులకు, పంచాయితీలకు అధ్యక్షులుగా ఎన్నికైనవారిని మెంబర్సుగా చేయటం, ఏదైనా సమితి, వారి పార్టీ క్రిందకు రాదనుకొన్నప్పుడు కౌన్సిలు మెంబర్సును తీసుకుపోయి ఒక జిల్లామీద గుప్పించటం, ఇటువంటివన్నీ ఈ ప్రభుత్వం చేసినప్పుడు అక్కడ అవకతవకలకు దారి తీయటం జరుగుతోంది. ఇట్లాంటి అనుభవం రాజస్థాన్‌లో వున్నది. అక్కడ కాంగ్రెసు కమిటీవారు ఇది అంతా అనుభవించిన తరువాత ఒక అభిప్రాయానికి వచ్చి తీర్మానం చేసినట్లు వార్తలలో వచ్చినది. అక్కడ జిల్లాపరిషత్తులు అన్నీ భూస్వాములు ఆక్రమించుకొన్నారుట.

భూస్వాముల బెడద వదలించుకోటానికి, ప్రజాభిప్రాయం సక్రమంగా రావటానికి, అక్కడ డైరక్టు ఎలక్షన్స్ పెడితే బాగుంటుందని అక్కడి పి.సి.సి. వారు నిర్ణయం తీసుకొన్నట్లు, దానిని ఆ గవర్నమెంట్ అంగీకరించినట్లు పత్రికలలో వార్తవచ్చింది. మనదగ్గర ఉన్న పరిస్థితికూడ అదే. భూస్వాములందరూ జిల్లా పరిషత్‌లలో గద్దెలెక్కి కూర్చున్నారు. 1952 కు పూర్వం ప్రజాఉద్యమాలలో కనిపించనివారు యీ తొమ్మిది జిల్లా పరిషత్‌లలో ఏడుగురు ఉన్నారు. తినటానికి అవకాశం వచ్చింది అనుకొనేవారే అందులో ఉన్నారు. ప్రజా ఉద్యమాలతో సంబంధం ఉన్నవారు ఇద్దరుమాత్రమే ఉన్నారు. ఈ ఇండైరక్టు ఎలక్షన్‌పద్ధతివల్ల భూస్వాములు వచ్చి, ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. జిల్లా పరిషత్‌ల ద్వారా సామాన్య ప్రజానీకానికి సౌకర్యాలు, కార్యక్రమాలు జరగాలనే ఉద్దేశంతో ఏడబ్బు అయితే ఇస్తున్నామో, ఆ డబ్బు అంతా వారు మ్రింగుతున్నారు. రాజస్థాన్‌వారు పెట్టాలని అనుకొంటున్న డైరక్టు ఎలక్షన్స్ పద్ధతి మనంకూడ ఇక్కడ పెట్టాలని కోరుతున్నాను. గ్రామపంచాయితీ బిల్లు సందర్భంలో మినిష్టర్‌గారు "వాటికి రహస్యంగా ఎన్నికలు జరపటానికి" ఒప్పుకొన్నారు. అది చాల సంతోషించదగ్గ విషయము. పంచాయతీలు ఖర్చు పెట్టటానికి పైనుండి శాంక్షన్ తెప్పించుకోవలసిన డబ్బు పరిమితిని కూడ పెంచారు. ఇంకా పెంచవలసిన అవసరము ఉన్నది. ఈనాడు గవర్నమెంట్ ఇంటర్ ఫియరెన్స్ అన్నది ఒక సమస్యగా ఉన్నది. అవనిగడ్డ బ్లాకులో ఉన్న జయపురం పంచాయతీ వ్యవహారములు సక్రమంగా లేవనిచెప్పి, బి. జి. గారు

దానిని రద్దుచేశారు. అపోజిషన్ అధికారంలో ఉన్న ప్రతి పంచాయితీ బోర్డు ఒకటి తర్వాత ఒకటి రద్దు అవుతూనే ఉన్నవి. పూర్తిగా తప్పుడు పద్ధతులలో నడుస్తున్న ప్రభుత్వపార్టీ వారిచేతులో ఉన్న పంచాయితీబోర్డులను ఐ. జి. రద్దు చేస్తే మినిష్టర్ గారు వెంటనే జోక్యంకలిగించుకొని స్టే ఇవ్వటము, పంచాయితీ సమితిలో నో కాన్ఫిడెన్స్ పాస్ అయ్యేదాకా దానిని ఉంచాలని ప్రయత్నము చేయటము జరుగుతున్నది. అది సరైనదికాదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ వారు తమలో తాము గుద్దులాడుకొంటున్న మునిసిపాలిటీలన్నీ రద్దు చేశారు. ఎన్నికలకు, నామినేషన్స్‌కు డేట్స్ నిర్ణయంచేసి కూడ, తమకు అనుకూల వాతావరణం సృష్టింపబడేవరకు ఆ ఎన్నికలను వాయిదావేయటం జరుగుతున్నది. ప్రభుత్వపక్షంవారికి అనుకూలంగా ఓట్లు వచ్చేంతవరకు ఎన్నికలను వాయిదావేస్తూంటే, అసలు యీ ఎన్నికలు పెట్టటం ఎందుకని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. చిత్తూరు మునిసిపల్ చైర్మన్‌గా చంగల్రాయనాయుడుగారి అన్నకుమారుడు వీరరాఘవులు అనేవారు ఉండగా, వారిపైన నో—కాన్ఫిడెన్స్ పెట్టి అందరూకలిసి పాస్‌చేశారు. కాని వారిని చైర్మన్ పదవినుండి దింపలేదు. వారు నో-కాన్ఫిడెన్స్ మోషన్ పాస్ చేశారనే ఉద్దేశంతో అసలు ఆ మునిసిపాలిటీనే ఎందుకు రద్దు చేయకూడదో చెప్పమని, నోటీసు ఇచ్చారు. ఇది ఏమి న్యాయమో చెప్పండి. భువనగిరి మునిసిపాలిటీ మా పార్టీ చేతిలో ఉన్నది. దానిని రద్దుచేశారు. దానికి ఒక టెక్నికల్ కారణం చూపించారు. ఒక పెద్దమనిషి మునిసిపల్ భూమిని ఆక్రమించుకొని అక్కడ ఎనిమిదివేల రూపాయలు పెట్టి బిల్డి కట్టించారు. ఆ డబ్బు ఎకౌంట్‌లో వ్రాయలేదనే కారణంతో ఆ మునిసిపాలిటీని రద్దుచేస్తున్నామన్నారు. సామర్లకోట మునిసిపాలిటీకి ప్రభుత్వం పెద్ద చార్జిషీట్ పంపించింది. ప్రతిపక్షంవారు ఉన్న ప్రాంతంలో డబ్బు ఖర్చుపెట్టటంలేదు అన్నది మొదటిచార్జి. "మేము అసలు శాంక్షన్‌చేసిన పనులే తక్కువ ఉన్నవి; మీరు ఎవరినైతే ప్రతిపక్షంవారుగా భావిస్తున్నారో, వారి ప్రాంతంలో కూడ వర్క్స్ ఉన్నవి" అని ఆ మునిసిపాలిటీవారు ప్రభుత్వానికి జవాబు ఇచ్చారు. "కంట్రాక్ట్స్ మీ వాళ్లకే ఇస్తున్నారు; మావాళ్ళకు ఇవ్వటం లేదు" అన్నది రెండవచార్జి. "అక్కడ 116 గురు రిజిష్టర్డ్ కంట్రాక్టర్స్ ఉన్నారు. ఎవరి టెండర్స్ నిరాకరించటం జరగలేదు. అసలు వారు టెండర్లే పెట్టనపుడు ఎట్లా కంట్రాక్టర్‌కు ఇస్తారు?" అని ఆ మునిసిపాలిటీవారు జవాబు ఇచ్చారు. వారు గవర్నమెంట్ ప్లీడర్ అపీల్ చేయవద్దు అని అన్నప్పటికీ, ఇతర లాయర్స్ సలహాతీసుకొని జిల్లా మున్సిఫ్ కోర్టులో అపీల్‌చేసి గెలిచారు. గవర్నమెంట్ ప్లీడర్ అపీల్ చేయవద్దన్నప్పుడు ఎందుకు అపీల్ చేశారన్నది మూడవ చార్జి. వారు మునిసిపల్ హక్కులరక్షణకొరకు అపీల్‌చేసి గెలవటం కూడతప్పైనా

గవర్నమెంట్ ప్లీడర్ ఇతరులతో లాలోచీపడి వీళ్లను అపీల్ చేయవద్దు అన్నాడు. కాని వారు అపీల్ చేసి గెలిచారు. ప్రభుత్వం ఈరకమైన చార్జెస్ ఫ్రేమ్ చేసి అక్కడి మునిసిపాలిటీని రద్దుచేస్తే, ఇదేనా మనం అనుసరించవలసిన ప్రజాస్వామ్యవిధాన మని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఖమ్మం మునిసిపాలిటీని రద్దుచేసినపుడు చాలా తతంగం అడారు. అక్కడ నామినేషన్స్ పద్ధతి ఉండినది. దాని ప్రకారము అక్కడ సభ్యులుగా తహశీల్ దార్స్, హెడ్ మాస్టర్స్ ఉన్నారు. వారిని బెద రించి, అక్రమంగా ట్రాన్స్‌ఫర్స్ చేసి, తమకు ఓటు వేస్తాడనుకొన్న వాడిని అక్కడకు ట్రాన్స్‌ఫర్ చేసి, నో కాన్ఫిడెన్స్ మోషన్ పాస్ చేశారు. మా పార్టీ అధ్యక్షుడు దిగిపోయాడు. కొత్తవాడిని ఆ పదవికి ఎక్కించారు. వారు వచ్చినతర్వాత మూడు డిఫాల్కేషన్సు జరిగినవి. ఒకడు మూడు వేలు ముంచాడు. ఒకడు అయిదు వేలు ముంచాడు. ఒకడు ఆరు వేలు ముంచాడు. ఒక బిల్ కలెక్టర్ను ఇన్స్పెక్టరుగా చేయటానికి ప్రప్రోజల్స్ పెట్టారు. మావాళ్ళంతా వ్యతిరేకులు. పదెనిమిది ఓట్లతో ఆయనను ఇన్స్పెక్టర్‌గా చేశారు. ఆయనకు అర్హతలేదని, ఇన్స్పెక్టర్‌గా ఉండటానికి వీలులేదని ప్రభుత్వంకూడ అతడిని ఇన్స్పెక్టర్‌గా చేయటాన్ని నిరాకరించింది. ఆ విధంగా నిరాకరించిన ప్రభుత్వ ఆర్డర్‌ను రెండు మాసాలు త్రొక్కిపెట్టారు. ఆ ఇన్స్పెక్టర్ మూడువేల రూపాయలు మింగాడు. ఇవాళ ఆయనను సస్పెండ్ చేశారు అనుకోండి. జమానత్‌దారు డబ్బు వసూలుచేయటానికి యీ నాడు ప్రయత్నం చేయటంలేదు. ఇవాళ ఉన్న చైర్‌మన్‌కు మెజారిటీ లేనందున ఆయన మీటింగ్‌లే పిలవటానికి సిద్ధపడరు. అక్కడ మా పార్టీ వారు చేసిన తప్పేమిటంటే—వారు లంచగొండులకు తాబేదార్లుగా పనిచేయ లేదు. ఉద్యోగులు దుర్మార్గాలు చేయటానికి మేము అవకాశాలు ఇవ్వలేదు. డబ్బు కాజేయటానికి మేము అవకాశం ఇవ్వలేదు. అదీ మేము చేసిన దోషము. ఎవరైనా ఖమ్మంవెళ్ళి ఏ పౌరుడినైనా అడిగి చూడండి. లక్ష్మీనరసయ్యగారు దిగి, కేశవరావుగారు ఎక్కిన తర్వాత ఆఫీసులో లంచంలేనిది అడుగు పెట్టటానికి వీలులేదు అనే మాట ప్రజలనుండి వింటారు. హైదరాబాద్ కార్పొరేషన్ విషయం చెప్పి ముగిస్తాను. హైదరాబాద్ కార్పొరేషన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని హైదరాబాద్ కార్పొరేషన్ యాక్టులో స్పష్టంగా ఉన్నది. ఆ యాక్టు 56 లో పాస్ అయినది. అది పాసై ఇప్పటికి ఐదు సంవత్సరాలు గడచినా, ఆ కార్పొరేషన్ బడ్జెట్ ఇంతవరకు మనముందుకు రాలేదు. ఆ బడ్జెట్ ఎట్లా ఉంటుందో మనకు చూపించింది లేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌లో ప్రజల వత్తిడి పెరిగింది. ఇంతవరకు ఈ కార్పొరేషన్‌కు ఇస్తున్న గ్రాంటు యీ సంవత్సరంతో నిలిపివేయబోతున్నారు. దానిని నిలిపి వేయకుండా కంటిన్యూచేయాలని కోరుతున్నాను. ఈ ఆక్ట్రాయి ఉద్యోగులు

బయటనుండి వచ్చే పాసింజర్స్‌ను ప్రతి చిన్న విషయంలోను బాధపెడుతున్నారు. బయటనుండి వచ్చి ఇక్కడ ఒకటి రెండు రోజులు ఉండేవారు తెచ్చుకొనే మామిడికాయ కారంమీద (ఇక్కడ కొంతే అరణాలు అవుతుంది) నాలుగు అణాలు టాక్స్ వేస్తున్నారు. చదువుకొనే విద్యార్థులు తమ గ్రామాలనుండి పది లడ్డూలు తెచ్చుకొంటే, వాటిమీద 4 అణాలు టాక్స్ వేస్తున్నారు. ఇటువంటి చిన్న విషయాలకు కూడ టాక్స్ వేయటం జరుగుతున్నది. కనీస అవసరాలకు ఉపయోగించుకోటానికి తెచ్చుకొనే వస్తువులపై టాక్స్ వేయటం ఎంతవరకు సబబో ఆలోచించవలెనని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

(Sri P. Narasinga Rao in the Chair)

*ప్లానింగ్, స్థానిక స్వపరిపాలనశాఖల మంత్రి (శ్రీ పి. రంగారెడ్డి) : అధ్యక్షా, ఈ demand పైన సమగ్రమైన చర్చ మొన్నటి దినము, ఈ రోజు కూడ సాగించాము. మొత్తం 22 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొని, అనేక విషయాలు ప్రస్తావనచేశారు. నేను జాగ్రత్తగా చూస్తూఉన్నాను. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పైన హెచ్చుగా విమర్శ జరిగినదా ? లేక గ్రామపంచాయితీలోనో, పంచాయితీ సమితిలోనో, జిల్లాపరిషత్ లోనో జరుగుతున్నటువంటి వ్యవహారాలను వేలెత్తి చూపించారా అని చూస్తే ఈ మూడు సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమములపైననే హెచ్చుగా విమర్శ నాకు కన్పిస్తున్నది. అంతమాత్రం చేత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపైన ఎటువంటి విమర్శలేదని నేను చెప్పడం లేదు. అయితే ప్రతిఒక్క విషయానికి జవాబుచెప్పడం కష్టం. ఇబ్రహీంపట్టణంలోనో, మేడిచర్లలోనో కోడి మూడు గ్రుడ్లు పెడుతున్నదిఅంటే, దానికి నేను ఏమి చెప్పగలనో, దానిలో ఉండే కష్టాన్ని సభ్యులే ఊహిస్తారని అనుకుంటాను. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు జవాబు చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తాను. ఈ వికేంద్రీకరణ కార్యక్రమాన్ని అమలులో పెట్టుకొని సంవత్సరం మూడు మాసాలు కావస్తున్నది. సంవత్సరం మూడు మాసాలలో జరిగిన కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుంటే- ఈ అధికార వికేంద్రీకరణలో మనం విశ్వాసం ఉంచవలెనా, లేక మన యొక్క విశ్వాసాన్ని సడలించవలెనా, లేక ఈ సంస్థలు అక్కడక్కడ కొన్నిలోపాలు చేస్తుంటే వాటిని సరిదిద్దుకొనేదానికి అవకాశం ఉన్నదా, లేక ఈ కార్యక్రమం అంతా విఫలమైపోయిందా అనేవి ప్రధాన విషయాలు. ఈ చర్చలలో పాల్గొన్న గౌరవనీయ సభ్యులు, ఆఖరున మాట్లాడిన నరసింహారావుగారు కూడ అధికార వికేంద్రీకరణ సిద్ధాంతంలో మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నదనే భావాన్ని చెప్పినారు. మరికొంతమంది

మిత్రులు. ఈ కార్యక్రమం సంపూర్ణంగా విఫలమైపోయింది. దీనిని మార్చడమో లేక రద్దుచేయడమో మంచిదనే అభిప్రాయాన్ని చెప్పినారు. సంవత్సరం మూడు మాసాల అనుభవం చూచినతరువాత ఆ అభిప్రాయాన్ని నేను అంగీకరించలేకుండా ఉన్నాను. అసలు ఎన్నికల విధానంలోనే తప్పు ఉన్నది. ఈ ఎన్నికలవల్ల గ్రామ పంచాయితీలలో వైషమ్యాలు అధికంగా పెరుగుతున్నవి. అట్లాగే పంచాయితీ సమితులు కూడ చాల పక్షపాతంతో వ్యవహరిస్తున్నవి అని విమర్శచేసినారు. వారికి అధికారం ఉన్నా లేకపోయినా వారి యిష్టం వచ్చినట్లుగా పంచాయితీ సమితులలో వ్యవహరిస్తున్నారు అనే విమర్శకూడ చేయడం జరిగింది. గ్రామ పంచాయితీలలో ఎన్నికలవల్ల వైషమ్యాలు ఎక్కడా రావడం లేదని నేను చెప్పడంలేదు. 271 పంచాయితీ సమితులు రాష్ట్రంలో పనిచేస్తుంటే తు. చ. తప్పకుండా సక్రమంగా అన్ని పంచాయితీలు పనిచేస్తున్నవని నేను చెప్పడంలేదు. ఈ వైషమ్యాలవల్ల, తగాదాలవల్ల దేశంలో వాతావరణం అంతా కలుషితం అయ్యే విధంగా మారిందా అని పరిశీలన చేస్తే — మన రాష్ట్రంలో 14,500 గ్రామ పంచాయితీలు ఉన్నవి. దాదాపు 10 వేల పంచాయితులకు పైగా నూతనంగా ఎన్నికలు జరుపుకున్నాము. ఇందులో ఎన్ని గ్రామ పంచాయితీలు తగాదాలకు లోనై కలుషితమైన వాతావరణం పర్పడ్డది అని లెక్క వేసిచూస్తే 100 కి ఒక పంచాయితీకంటె అదనంగా ఉండదని నేను ధైర్యంగా చెబుతున్నాను. 100 కి 90 గ్రామ పంచాయితీలు ఈ తగాదాలకు ఆలవాలమైనాయి అని పెద్దలు కోటిరెడ్డిగారు కూడ చెప్పినారు. నేను అది కూడ అంగీకరించలేకుండా ఉన్నాను. ఏదైన ఒక పంచాయితీ చాల తీవ్రమైన తగాదాలకు లోనై ఉంటే ఉండవచ్చు. 100 కి 75 పాళ్ళ వరకు కూడ కాస్తో కూస్తో తగాదా ఉంటే ఉండవచ్చు. కాని గ్రామాలకు సంబంధించినంతవరకు దాదాపు ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నట్లుగానే కన్పిస్తున్నాయి. 271 పంచాయితీ సమితులకు ఎన్నికలు జరిగితే ఎన్ని పంచాయితీ సమితులలో కార్యక్రమం అంతా స్తంభించిపోయింది. ఎక్కడ స్టాండింగ్ కమిటీలయొక్క ఎన్నిక కాలేదు. ఎక్కడ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమము జరగలేదు అనేది పరిశీలన చేస్తే నాకు, ఈ 15 మాసాల అనుభవంలో పట్టుమని 6, 7 పంచాయితీ సమితులకంటె అదనంగా కన్పించడంలేదు. నూతనంగా వికేంద్రీకరణ కార్యక్రమాన్ని అమలులో పెట్టుకున్నాము. 8 కోట్లమంది గ్రామీణ ప్రజానీకానికి సంబంధించిన కార్యక్రమం, 15 వేల గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఈ కార్యక్రమంలో ఎక్కడో నూటికి ఒకటి తగాదాలకు ఆలవాలమై అక్కడ అంతా విషపూరితమైన వాతావరణం ఏర్పడింది. అన్నంతమాత్రంచేత మనం విస్మయం చెంది ఈ కార్యక్రమం అంతా విఫలమై పోయిందనే అభిప్రాయానికి

వద్దామా, లేకపోతే ఎక్కడ లోటు ఉన్నదో చూచుకొని ఆలోటును తొలగించడానికి ప్రయత్నం చేద్దామా అనేది ప్రధానమైన సమస్య. నాకు ఈ 15 మాసాల అనుభవం చూస్తే ఈ కార్యక్రమంపట్ల సంపూర్ణమైన విశ్వాసం కలుగుతూ ఉన్నది. ఈ కార్యక్రమం జయప్రదమై తీరుతుంది. ఇందులో ఉన్న లోపాలను, అనుభవంలో మనలను ఎదుర్కొంటున్న సమస్యలను అందరము కలిసి తొలగించుకునే దానికి ప్రయత్నం చేద్దాము. శాసనంలో ఉన్న యిబ్బందులను కూడ తొలగించి సవరణ శాసనాన్ని ఈ సభముందుకు నేను త్వరగానే తీసుకువస్తాను. మన అనుభవంలో వస్తున్న కష్టాలను తొలగించేవిధంగా rules, శాసనము చేసుకుని ఈ సంస్థలు, పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల యొక్క కార్యక్రమం అత్యంత జయప్రదంగా చేసుకునేదానికి అందరము తోడ్పడుదామని మీ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంస్థలకు అధికారాలు అధికంగా యివ్వబడ్డాయా లేక యింకా అధికారాలను అట్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదా అనేది ప్రధానమైన విషయం. కొంతమంది గౌరవ సభ్యులు చెప్పినారు, అధికారాలు యివ్వడమే జరుగుతున్నది. వారు జీర్ణం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. అజీర్తి అయిపోతున్నది. అజీర్ణం అయితే కూడ ప్రమాదం సుమా అని హెచ్చరికగా మిత్రులు చెప్పినారు. మరికొంతమంది మాకు ఏమి అధికారాలులేవు. అధికారాలన్నీ ఉద్యోగస్థుల చేతులలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం ఏదో సందేహిస్తూ, ఈ కార్యక్రమాన్నంతా చేస్తున్నట్లుగా ఉన్నది. సంపూర్ణమైన విశ్వాసం ఉంచి, అధికారాలు, బాధ్యతలు, కావలసిన ధనాన్ని ఎందుకు యివ్వరు ? అనే కోరికను కూడ వెలిబుచ్చడం జరిగింది. ఈ రెంటిలోను యదార్థతలేదు అని అనడంలేదు. అయితే మనయొక్క దృక్పథం ఎట్లా ఉండాలి. నాకు సంబంధించినంతవరకు ఈ అధికార వికేంద్రీకరణ కార్యక్రమాన్ని మరింత విస్తృతస్థాయికి తీసుకునివెళ్ళి గ్రామపంచాయతీ నుండి జిల్లాపరిషత్‌ల వరకు యింకా ఎన్ని అధికమైన బాధ్యతలు, అధికారాలు అప్పగించడానికి సాధ్యపడుతుందో అంతవరకు ఈ కార్యక్రమాన్ని తీసుకుపోవాలనే దృక్పథమే గాని, దీనిని ఏదో సందేహంతో, సంశయంతో చూడాలనే అభిప్రాయం నాకు లేదు. అంతమాత్రం చేత మెట్టుపైన మెట్టు ఎక్కి గమ్యస్థానాన్ని చేరడానికి బదులు ఒకే పర్యాయము కుప్పిగంతులు వేద్దాము అనే అభిప్రాయం కూడ నాకు లేదు. ఈ 15 మాసాల అనుభవం చూచినతరువాత దీనికి ఒక Committee ని వేయాలని నేను యిదివరకే నా ప్రసంగంలో చెప్పినాను. అసలు ఈ కార్యక్రమానికి బాధ్యులైన బలవంతరాయ్ మెహతా గారిని ఆహ్వానిస్తున్నాము. అనుభవజ్ఞులైనవారి తోడ్పాటు యిచ్చి, వారందరిని పంపి, ఈ 15 మాసాల కార్యక్రమాన్ని వారు సంపూర్ణంగా పరిశీలన చేసిన

తరువాత వారి యొక్క అభిప్రాయమును తీసుకుని, గౌరవ సభ్యుల యొక్క అభిప్రాయాన్ని తీసుకుని, ఇంకా అదనంగా ఏమి అధికారాలను యిద్దాముఅనేది ఆలోచనచేయవచ్చు, లేదా యిచ్చిన అధికారాలను సక్రమంగా వినియోగించుకునేదానికి ఏదైన మార్పులు చేయాల్సిన అవసరం ఉంటే అవికూడ చేయవచ్చు. ఏమైనప్పటికినీ యిది, ఈ సంస్థలను సందేహంతో చూడాల్సిన సమయం కాదు. ప్రజలతో సన్నిహిత సంబంధం ఉన్న గ్రామ పంచాయితీలు సక్రమంగా పనిచేయడము పైననే ప్రజాస్వామ్యం ఆధారపడిఉన్నది. అది సుస్థిరంగా ప్రవర్తిల్లడానికిగాను సంపూర్ణ విశ్వాసంతో ఈ కార్యక్రమములను చేద్దాము అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ప్రజలు యీ కార్యక్రమములు అమలు పరచుటలో ఏ విధంగా పాల్గొంటున్నారనే విషయం కూడా మనం చూడవలసి యున్నది. ఎందుకంటే—ఇవి, ముఖ్యంగా, ప్రజలకు సంబంధించిన కార్యక్రమములు. కనుక ప్రజలు యీ కార్యక్రమములలో పాల్గొనునట్లు, వారికి ఉత్సాహము నీయవలసిన అవసరం కూడ మనమీద ఉన్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు అభివృద్ధి చెందవలసియున్నవారు చైతన్యముతో ముందుకువచ్చి ఇందులో పాల్గొనినచో యీ కార్యక్రమములు సంతృప్తి కరమగు ఫలితముల నొసగునని నేను తెలియజేయుచున్నాను. అందుకు ప్రభుత్వ సిబ్బంది కూడ సహాయకారిగా నుండునట్లు, ప్రజలకు సన్నిహితముగా నుండి యీకార్యక్రమములను జయప్రద మొనర్చుటకు కృషి జరుగుతున్నది. కాని, ప్రజలలో రావలసిన మార్పు రానంతవరకు మనం సంతృప్తికరమైన ఫలితములను సాధించలేమని నేను మనవిజేస్తున్నాను. అమలు జరుపుటలో కూడ చాలా చిక్కులు వున్నవి. సాంఘికమైన దురలవాట్లు తొలగవలసియున్నది. ఈ విధమైన చిక్కులు ఇందులో ఇంకా అనేకము లున్నవి. ఈ యిబ్బందులన్నీ ఎదుర్కొని, త్వరిత కాలములో సమాజములో మార్పు తీసుకురావడము అంత సాధ్యమైన విషయము కాదు. మనం కష్టపడి కొంతకాలం యీ కార్యక్రమమును జాగ్రత్తగా అమలులో పెట్టుటకు ప్రయత్నించి ఆ మార్పు తీసుకురావడానికి కృషిచేయాలి. అయితే, ఇందులో వున్నటువంటి చిన్న లోపాలకు యీ వాతావరణము కూడా కొంత కారణమవుతున్నది. కాని, మనం ప్రజల హృదయాన్ని యీ కార్యక్రమముపట్ల మార్చడానికి ప్రయత్నించవలసిన అవసరమున్నది. వారు ఎంతో చైతన్యముతో ముందుకువచ్చి, యీ కార్యక్రమములో పాల్గొనడానికి దోహదం చేయవలసిన బాధ్యత మనపై ఉంది. అప్పుడే పంచాయతీ రాజ్యములో పరిపాలన జయప్రదమవడానికి అవకాశముంటుంది. అంతేగాని, కేవలం ఉద్యోగులతో నిర్వహించబడే కార్యక్రమం మాత్రం ఇది కాదు.

కనుక, ఇప్పుడు, భవిష్యత్తులో కూడ గ్రామ పంచాయితీ సభ్యులు, యితరులపై కూడ హెచ్చు బాధ్యత ఉంది. వారు ప్రజలయొక్క సంపూర్ణమైన తోడ్పాటు, యీ కార్యక్రమమునకు తీసుకురావలసి ఉందని మనవిజేస్తున్నాను. ఒక్క డబ్బు కేటాయించడం వలననే యీ పనులు పూర్తికావు. కనుక ప్రజాప్రతినిధులందరు యీ విషయములో సహకరించవలసిందిగా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధముగ, మనం సాధించిన ఫలితాలను సమీక్షచేస్తూ మరికొన్ని విషయాలు కూడ చెప్పడం జరిగింది. వ్యవసాయ రంగమునకు సంబంధించినంత వరకు మంచి విత్తనాలు మంచి ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వీటన్నింటి ద్వారా రాష్ట్రంలో ఉత్పత్తి జరుగుతున్న విషయం వాస్తవం. అయితే విత్తనాల పంపకములోను, ఎరువుల పంపకములోను యెన్నో లోపాలు జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఆ లోపాలను సవరించడానికి ప్రయత్నం చేస్తాం. ప్రజాప్రతినిధులుకూడ దీనికి కొంత ప్రాధాన్యమిచ్చి, యీ కార్యక్రమము జయప్రదం అగుటకు ప్రయత్నించవలసియున్నది.

అదేవిధముగా విద్యాభివృద్ధి విషయం కూడ ఉన్నది, పంచాయితీ సమితులు వచ్చిన తరువాత, ప్రత్యేకముగా గ్రామాలలోనున్న పాఠశాలలు చక్కగా నడవడం మనం చూస్తున్నాం. తరువాత జిల్లాపరిషత్తులకు సంబంధించిన మిడిల్ స్కూల్సు, హైస్కూల్సు కలిపివేసే కార్యక్రమం గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరాలలో చాలావరకు జరిగింది. వారికి కావలసిన భవనాల నిర్మాణము విషయములో కూడ ఎంతో శ్రద్ధ తీసుకొనడం జరిగింది. భవిష్యత్తులో కూడ యీ కార్యక్రమములు జయప్రదము కావలయునన్న ప్రభుత్వం యిచ్చే సహాయంపైనే ఆధారపడడమా? లేక యీ సంస్థల - పంచాయితీ సమితులు, జిల్లా పరిత్తులు - వారియొక్క అభిప్రాయాలను, సహకారమును తీసుకొనవలసి యున్నదా? అను విషయముకూడ మనముందు ఉన్నది. ప్రభుత్వం యిచ్చే సహాయమేగాక, యీ కార్యక్రమాలగూర్చి ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడ ఆలోచించి చేయవలసిన అవసరం ఎంతో ఉంది. అవి జయప్రదం కావడానికి ప్రజల ఆలోచనా విధానములో మార్పురావలసిన అవసరమున్నదని నేను మరొకసారి తెలియజేస్తున్నాను. అలాగే రోడ్సు మొదలగు కార్యక్రమాలకు సంబంధించిన కొన్ని ఫండ్సు ఉన్నవి. అంతేగాక, పంచాయితీ సమితి లాండ్ సెస్‌గాని, సర్‌చార్జిగాని విధించే అవకాశం చట్టంలో ఉంది. ఆవిధంగా కొంత స్థోమతును కూర్చుకుని పంచాయితీసమితి, జిల్లాపరిషత్తు ఒక అభిప్రాయానికి వచ్చి యీ కార్యక్రమములను నిర్వహించవలసి వుంటుందని నేను మనవి జేస్తున్నాను.

కేవలం ధనం విషయమే కాదు. ధనలోపంతో నిమిత్తంలేకుండా అనేక విషయాలలో గ్రామపంచాయితీలు శ్రద్ధ తీసుకుంటే స్వయంగా చేసుకునే అనేక కార్యక్రమాలున్నాయి. ఒక గ్రామాన్ని పారిశుధ్యస్థితిలో పెట్టడానికి, కొద్దిగా పంచాయితీ ఖర్చు పెడుతున్నప్పటికి, ఆ గ్రామప్రజలు పారిశుధ్యం అవలంబించాలని తమ గ్రామాన్ని చక్కగా ఆరోగ్యవంతంగా చేసుకోవాలని అభిప్రాయం అందరి కుటుంబీకులకు కలిగేట్లు చేసుకుంటే ఆ గ్రామాన్ని ఎంతో పరిశుభ్రంగా పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది, గ్రామానికి కావలసిన మంచినీటివసతిని గాని మురుగుకాలువను కాని ఏర్పాటు చేసుకోవడం అటుండగా గ్రామాన్ని పారిశుధ్యంగా పెట్టుకోడానికి ప్రజలలో అటువంటిభావం కలిగేటట్లు చేయడానికి అక్కడ ఉన్న ప్రతినిధులు, పంచాయితీ ప్రతినిధులు, పంచాయితీ అధ్యక్షులు కృషిచేస్తే సులభంగా సాధ్యపడే విషయం. వేసవికాలం వచ్చేటప్పటికి అనేకమంది కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు, ఉపాధ్యాయులు వీరందరు సెలవులలో తమతమ గ్రామాలకు వెళ్ళినపుడు వాటిపై ప్రత్యేకశ్రద్ధ చూపించి village squads గా ఏర్పడో, లేక ఏదో ఒకవిధంగా తమ గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోడానికి చేయవలసిన చర్యలు ప్రజలకు చెప్పి చేయించడానికి ప్రయత్నం చేస్తే దానికి ఎటువంటి ధనం అవసరంలేకుండా ఈ కార్యక్రమం సాధించుకోవచ్చును. ఇటువంటి కార్యక్రమాలను చేసుకోవలసి ఉంటుంది. వనమహోత్సవాలు జరుపుతున్నాము. వీటిని జరపడం, targets fix చేయడం, చెట్లు వేయడం, మరల ఎన్ని చనిపోయాయి, అని లెక్కలు తెప్పించడం, ఇక్కడ ప్రశ్నలు వేయడం, జవాబులు చెప్పడం జరుగుతోంది. ఇదంతా చేసేబదులు ఎందుకు హెచ్చుగా మనం చెట్లు పెంపకం చేయకూడదు? ప్రతికుటుంబం ఒకటి రెండు చెట్లు ఎందుకు వేయకూడదనేభావం గ్రామాలలో తీసుకువస్తే చెట్ల పెంపకాన్ని ఎంతో వృద్ధిచేసుకోవచ్చును. అందువల్ల అనేకవిధాలుగా అందం చందం చేకూరడమే కాకుండా, చల్లదనం కలుగడమేకాకుండా, వాటి ఆకును ఎరువుగా ఉపయోగించడానికి కూడా వీలుగా ఉంటుంది. ఇది సామాన్యమైన కార్యక్రమం; సులభంగా చేయగలిగిన కార్యక్రమం, దానిపట్ల గ్రామపంచాయితీలు కొంతశ్రద్ధ చూపించడం అవసరమని మనవి చేస్తున్నాను. Soil conservation కాని contour bunding కాని పంచాయితీలు శ్రద్ధతీసుకుంటే సులభంగా సాధించుకోతగ్గ విషయాలు. తరువాత గ్రామాలలో సహకార సంఘాలు కూడా ఉన్నాయి. వీటి నిర్వహణగురించి మొన్ననే చర్చ చేసారు. మన గ్రామాలలోవుండే సహకార సంఘాలు రైతులకు, ఇతరులకు వారికి కావలసిన సౌకర్యాలు, అప్పు లివ్వడానికి సంపూర్ణంగా ఎంతవరకు కృషిచేస్తున్నాయో చూస్తే అందులో ఎక్కువగా చేయవలసిన కార్యక్రమం ఉంది. గ్రామంలో ఉండే

సహకార సంఘానికి అక్కడ ఉండే గ్రామస్థులే వారికి ఉండే మిగులు ధనాన్ని సహకార సంఘంలోనే డిపాజిట్‌గా పెట్టుకునే మార్పు తీసుకురాకపోతే, కేవలం రిజర్వుబ్యాంకు పైననో, సెంట్రల్ బ్యాంకు పైననో, మరొక బ్యాంకు పైననో ఆధారపడితే, సంపూర్ణంగా రైతాంగానికి కావలసిన పరపతిని ప్రభుత్వం సేకరించి ఇవ్వగలగడం సాధ్యపడదు. అందువల్ల ఈ సహకార సంఘాలకు గ్రామాలలో వుండే వారు ధనాన్ని ఇంట్లో పెట్టుకునేబదులు డిపాజిట్లుగా గ్రామ సహకార సంఘాలలో ఎందుకు పెట్టుకోకూడదనే విషయమై పంచాయితీలు శ్రద్ధతీసుకుని కృషిచేస్తే బాగుంటుంది. గ్రామాలలో మనము తీసుకురావలసిన మార్పులున్నవి అంటే కేవలం ధనం పైననే కాకుండా స్వయంగా చేసే ఇటువంటి కార్యక్రమాల పట్ల అధికమైన శ్రద్ధ, భక్తి చూపించి కృషిచేస్తే సామాన్య ప్రజలలో తీసుకురావలసిన సత్వరమైన మార్పుకు ఇవి తోడ్పడతాయని చెప్పడానికే రెండు మూడు విషయాలు మనవిచేసాను. జిల్లాపరిషత్తులలో సెలక్షన్ల విషయమై ప్రస్తావనచేసారు. ఈవిషయంలో అదనంగా ఇద్దరు సభ్యులను ఏర్పాటుచేయడం, దానిపై రెండు మూడు సార్లు ప్రశ్నల సమయములో జవాబులు చెప్పడం కూడా జరిగింది. ఆ విషయమై నేను ప్రస్తావనచేయడం లేదు. ఈ సెలక్షన్ కమిటీలు ఎట్లా పనిచేసినవి అనే విషయంపై వచ్చిన విమర్శలపై నేనూ అంగీకరిస్తాను. నాకు కూడా అంత సంతృప్తికలగడంలేదు. కొన్ని కొన్ని విషయాలలో. కొన్నిచోట్ల రెండుమూడు మాసాల వరకు సమావేశం కాకుండా ఉండడం జరిగింది. అంతేకాకుండా ఒక జిల్లాలోనే 1960 డిసెంబరు నాటికి 700 మంది టెంపరరీ hands తాత్కాలికంగా నియమింపబడినారు. ఏ ఏ categories లో ఎంతమంది ఉద్యోగులు కావాలో తెలుసుకుని advertise చేసి అప్లికేషన్లు పిలిచివేయండి అని సెలక్షన్ కమిటీలకు చెబితే 700 మందిని తాత్కాలికంగా నియమించవలసిన పరిస్థితి వచ్చిందంటే సంతోషకరమైన విషయంకాదు. అందరూ ఆ విధంగా చేసారని చెప్పడంలేదు. తాత్కాలికంగా పనిచేసేవారు లేకుండాచేయడం మాత్రమే కాదు, న్యాయంగా ఈ ఉద్యోగాలకు వచ్చే యువకులకు మనలో merit ఉంటే ఈ ఉద్యోగం వస్తుంది అనే విశ్వాసం వారిలో కలిగేటట్లు చేయవలసిఉంది. ఇది ఎంతైనా అవసరమని నేను భావిస్తున్నాను. అందుకే జిల్లాలో వుండే సెలక్షన్ కమిటీలు——

Sri S. K. V. Krishnavataram (Tadepalligudem-General) : May I know the name of that district ?

శ్రీ పి. రంగారెడ్డి : అక్కర లేదు.

Sri S. K. V. Krishnavataram : I am interested in knowing it as a member of this House.

శ్రీ పి. రంగారెడ్డి : నా దగ్గర పేరు లేదు.

Sri S. K. V. Krishnavataram : Are you sure there is such a district ?

Sri P. Rangareddy : That much is certain.

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారు ఒక జిల్లా అని చెప్పిన తరువాత పేరు లేకుండా చెప్పరు. చెప్పదలచుకుంటే చెప్పాలి కాని చెప్పకుండా ఉండడానికి ఎందుకు వెనుకంజ వేయాలో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ పి. రంగారెడ్డి : నా దగ్గర లేదు. It is reported that in some districts the number of temporary candidates working ie. December 1960 is as high as 700. దీనినిబట్టి చెప్పాను. కావాలంటే తరువాత చెబుతాను.

శ్రీ పి. సుందరయ్య : డిపార్టుమెంటల్ సెక్రటరీలు ఉన్నారు కదా !

శ్రీ పి. రంగారెడ్డి : తరువాత చెబుతాను. నేను చెప్పేమాట ఏమిటంటే సర్వీసెస్‌లో అన్ని కేడర్లలోను న్యాయం తమకు చేకూరుతుందనే విశ్వాసము కలిగేటట్లు చేయవలసిన ధర్మం ఈ కమిటీపైన ఉంది. ఇదంతా చూచిన తరువాత మూడు మాసాలకంటె ఎవరిని తాత్కాలిక ఉద్యోగంలో ఉంచకూడదు ; ఆ విధంగా ఎవరినైనా అవసరంవచ్చి నియమిస్తే మూడు మాసాల లోపుగా సెలక్షన్ కమిటీ సమావేశమై సెలక్షన్ చేయండి అని వారికి చెప్పడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : మూడునెలల లోపల అప్పాయింట్ చేయాలని అన్నారు. చేయకపోతే ఏమి చేస్తారు ?

శ్రీ పి. రంగారెడ్డి : వారు చేస్తారనే నమ్మకం ఉంది. ఇటీవలనే చెప్పాం. ఆ విధంగా చేయకపోతే, నిర్లక్ష్యం చేస్తే, ఏమి చేయాలో ఆలోచిస్తాము.

శ్రీ కె. యల్. నరసింహారావు : మూడునెలల్లో వేసినవారినే పర్మనెంట్ చేస్తున్నారు. వేసాముకదా అనడం, అంతకంటే qualified వాళ్ళున్నా పర్మనెంట్ చేస్తున్నారు, ఇటువంటివి చేయకుండా ఆర్డర్లు ఇస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి : ఆ విధంగా చేయడానికి లేదు. ఎవరినైనా తాత్కాలికంగా వేసినపుడు మూడునెలల లోపల సెలక్షన్ కమిటీముందుకు వచ్చి సెలక్షన్‌లో పాల్గొని సెలక్టు అయితేనే వారు ఉద్యోగంలో ఉండడానికి వీలవుతుంది. లేకపోతే వీలుకాదు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన ఇబ్బంది వస్తే, మూడునెలలు దాటితే, ప్రభుత్వ పర్మిషన్ తీసుకుని కొంచెంకాలం continue

చేయవచ్చును. మూడు నెలలకు మించిన కాళీలు ఎన్ని ఉన్నాయని పరిశీలన చేస్తూంటాము. కనుక ఆ విధంగా జరుగదని నేను అనుకుంటున్నాను.

శ్రీ బి. అప్పారావు : ఇప్పటివరకు యేదైనా ఒకజిల్లాలో కమిటీ మీట్ కాకుండా ఉంటే అట్లాంటి జిల్లావారికి యేమి instructions యిచ్చారు?

శ్రీ పి. రంగారెడ్డి : అటువంటి జిల్లా లేదు.

శ్రీ బి. అప్పారావు : మా జిల్లాలో సమావేశం జరగలేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : సమావేశం అయింది.

శ్రీ పి. రంగారెడ్డి : తరువాత పంచాయితీ సమితి managers గురించి కొంతమంది స్నేహితులు చెప్పారు. డిప్యూటీ తహసీల్దారుగా ఉంటున్నవారిని అదనంగా హెచ్చుమందిని వేసినారు. జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితులలో పనిచేస్తున్నవారికి హెచ్చుప్రాధాన్యత యిస్తే బాగుంటుందని సలహా యిచ్చినారు. పంచాయితీ సమితికి B. D. O. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఉంటున్నారు. కార్యక్రమం హెచ్చుఅయేటప్పటికి హెచ్చుకాలం గ్రామాలలో out door works చూడవలసిన అవసరం కనిపిస్తున్నది కనుక పంచాయతీ ఆఫీసు యొక్క యావత్తు కార్యక్రమాన్ని కూడా జాగ్రత్తగా చూడడానికి డిప్యూటీ తహసీల్దారు హోదాగల ఉద్యోగస్థుని యివ్వాలని పంచాయితీ సమితులు రీజియనల్ కాన్ఫరెన్సు పెట్టినప్పుడు కోరినందువల్ల ఆ యేర్పాటు చేయడం జరిగింది. అప్రకారంగా చూసినప్పటికీ ⅔ భాగం రివిన్యూ డిపార్టుమెంటు నుంచి వచ్చినవారికి యిచ్చినా ఇంకా ⅓ భాగం పంచాయితీ సమితులలో జిల్లా పరిషత్తులలో ఉండేవారికి అట్లాగే 5 సంవత్సరాల అనుభవం ఉండిన S. E. O. లను సెలెక్టు చేయడానికి అవకాశం ఉంటుందని నిర్ణయంచేయడం జరిగింది. దాదాపు 90 మందికి రావడానికి వీలుంటుంది. పంచాయతీ సమితి మేనేజర్లుగా ఏ విధంగా చేస్తున్నారో చూసిన తరువాత కావాలంటే రివిన్యూ కోటా తగ్గించడానికి ప్రయత్నం చేయవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో దానినిమాత్రం మార్పుచేయకుండా తరువాత చూసుకోవచ్చు ననుకుంటాను.

శ్రీ పి. బాపయ్య : S. E. Os కు అవకాశం యిచ్చినట్లుగానే వ్యవసాయ శాఖలోని వారికి పరిశ్రమల శాఖలోని వారికి అవకాశం యిస్తే బాగా ఉంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి : అది అక్కరలేదు. అయిదు సంవత్సరాలు అనుభవం ఉంటే B.D.O. గా వెళ్ళడానికి వీలుంది. వారు టెక్నికల్ పీపుల్. వారికి స్కేళ్ళలో వ్యత్యాసం ఉంది. అందుచేత మేనేజర్లుగా తీసుకోవలసిన అవసరం

లేదనుకుంటాను. స్టాండింగు కమిటీలు పంచాయతీ సమితులలో పనిచేస్తున్నప్పటికీ పంచాయతీ సమితులు ఎంతో పక్షపాత దృష్టితో చేస్తున్నదనే విమర్శకూడా చేయడం జరిగింది. ఇది కొంతవరకు వాస్తవం కావచ్చు. కాని అన్ని పంచాయతీలలో ఆ విధముగా జరుగుతుందని ఆపాదించడం న్యాయము కాదేమో. స్టాండింగు కమిటీలకు సంబంధించినంతవరకు ప్రొపోర్షనల్ రిప్రజంటేషనుపైన ఎన్నుకోవాలని యిదివరకు చర్చచేసుకుని తరువాత కూడా ప్రభుత్వం ఆలోచన చేసి సభ్యులందరికీ అవకాశం వచ్చేటట్లుగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక స్టాండింగు కమిటీలో ఉండవలసిన అవసరం ఉందనే నియామకాన్ని ఏర్పాటు చేసినాము. దానివల్ల స్టాండింగు కమిటీలలో కావలసిన సభ్యులకంటె హెచ్చుమంది పంచాయతీ సమితి సభ్యులు ఉన్నచోట్ల యిబ్బంది ఉండవచ్చు గాని లేకపోతే దాదాపు చాల పంచాయతీ సమితీలలోని సభ్యులు ఏదో ఒక స్టాండింగు కమిటీలో సభ్యుడుగా ఉండడానికి అవకాశం ఉంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : నాకు తెలిసినంతవరకు చాలా సమితులలో అసలు ప్రతిపక్షానికి ప్రాతినిధ్యమే యివ్వని సమితులుకూడా ఉన్నాయి. స్థాయీ సంఘాలలో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితులు కూడా ఉన్నాయి.

శ్రీ పి. రంగారెడ్డి : నేను చెప్పాను. ఆ విధంగా ఉంచవచ్చు. ఎక్కడైతే సభ్యులసంఖ్య చాలా హెచ్చుగా ఉంటుందో అక్కడ ఇబ్బంది ఉండవచ్చు. సామాన్యంగా లెక్కవేసి చూస్తే ఆ విధముగా జరిగిన పంచాయతీలు చాల తక్కువగా ఉన్నాయి. తరువాత పంచాయతీ సమితులు నిర్వహించే కార్యక్రమాలలో ఒకే పక్షానికి చెందినవారు యావత్తు కార్యక్రమాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పడము జరిగింది. ఇది పలుమారులు నా సంచారములో గాని పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల ప్రతినిధుల సమావేశాలలో ప్రత్యేకముగా విజ్ఞప్తిచేశాను. ఒకేపక్షానికి గ్రామాలు చెందినవనే భావం ఉండకూడదు. ఎక్కడైనా పక్షపాతంతో వ్యవహారం జరిగితే దానిని నివారించడానికి గట్టి ప్రయత్నం చేయవలసిఉంటుంది. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు వారు మేము చెప్పిన నియమాలను జవదాటి యేమైనా చేస్తున్నారనేటటువంటిది దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యతీసుకుని సవరించడానికి ప్రయత్నంచేస్తాం. కాని స్థానికంగా చేసుకునే కార్యక్రమాలలో వచ్చే పక్షపాత దృక్పథం ఉంటే దానిని వెలిపరచడానికి కావలసిన ప్రజాభిప్రాయాన్ని సేకరించి దానిని అరికట్టడానికి ప్రయత్నంచేస్తే కొంతవరకు తగ్గుతుందనే విశ్వాసము ఉంది. దానిపట్ల కూడా కొంత శ్రద్ధ చూపి, రూల్సు ద్వారా అరికట్టడానికి మార్గం ఉంటే, దానిని తప్పకుండా ఆలోచన చేస్తాం.

శ్రీ డి. వి. రమణారెడ్డి : సాధారణంగా 20 ఇళ్లుండే హరిజన పాలెంలో రెండు బావులను నాలుగు వేల రూపాయల ఖర్చుతో త్రవ్వించారు. రెండు మూడు వేల వరకూ త్రాగడానికి సరిపోయే బావి ఒకటి త్రవ్వితే సరిపోయే దానికి పార్టీతత్వంతో రెండు బావులు లింగాలపాలెం తాళ్లూరు సమితిలో త్రవ్వారు, స్టాండింగు కమిటీలో అవతలపార్టీ వారికి బలం ఉంటే దానిని బట్టి మామూలుగా చేస్తున్నప్పుడు parent body కి అవకాశంలేకుండా ఉంది. స్టాండింగు కమిటీలో చేసినది రద్దుచేయడం న్యాయమైనా తోసిపారేయడం జరిగింది. ప్రభుత్వం దీనిని మార్చడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి : చూస్తాము. నేను చెప్పినట్లుగా ఎక్కడో జరిగిఉంటే తాళ్లూరులో అక్కడ స్టాండింగు కమిటీలోని పార్టీలవల్ల జరిగిఉంటే ప్రభుత్వం జోక్యంచేసుకుని రూల్సును మార్పుచేసేందుకు పరిశీలించి, అటువంటివి జరగకుండా ఆలోచనచేస్తాం. తరువాత పంచాయతీ సమితిలో పేదలు, హరిజనులు ట్రైబల్సు ఉన్న ప్రాంతాలవారి పట్ల హెచ్చుగా శ్రద్ధచూపించడంలేదు. యీ కార్యక్రమం నుంచి న్యాయం జరగడంలేదనే సందేహం కొంతమంది మిత్రులు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ యాక్టివిటీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలలో 15 శాతం కనీసం హరిజన వాడలలో ట్రైబల్ ఏరియాస్‌కు అదనంగా ఖర్చు పెట్టండనే సూచన చేయడం జరిగింది. దానిని కూడా యే విధంగా చేయాలో ప్రభుత్వం పరిశీలనచేస్తుంది.

బడిపంతుళ్ళ transfers హెచ్చుగా జరుగుతున్నవని విమర్శ జరిగింది. హద్దూ పద్దూ లేకుండా సాగుతున్నవని కొన్ని పంచాయితీ సమితుల పేర్లుకూడ గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. ఇది ఒక జిల్లాలో పరిశీలన చేయడం జరిగింది. కొంత వాస్తవమనే విషయముకూడ నాదృష్టికి వచ్చింది. ప్రత్యేకముగా నెల్లూరు జిల్లా విషయము ప్రస్తావించివున్నారు. చాల హెచ్చుగా transfers జరగడము, తరువాత 1, 2 transfers సక్రమముగా జరగకుండా వుండడము ఇవి ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు "దీనిని వెంటనే మీరు సవరించండి" అని వారికి చెప్పడం జరిగింది. భవిష్యత్తులో అనవసరముగా జరిగే ఇటువంటి మార్పులను మాన్పించ డానికి ఏమిచర్య తీసుకోవాలనేది ఆలోచించవలసిన విషయము. వేసవికాల ములో తిరుగ పాఠశాలలు ప్రారంభించడానికి ముందుగా ప్రతి పంచాయితీ సమితి అక్కడున్న పంతుళ్ళ సమావేశము పిలిచి వారిపైనవున్న నిందలను, తప్పిదాలను చర్చించి వాటన్నిటిని దృష్టిలోపెట్టుకొని మార్పులను చేయవలసి వుంటుంది. ఎవరయినా టీచరు "నేను ఫలానా స్కూలులో పనిచేస్తాను" అని అడిగితే, అక్కడున్న మేష్టరు ఈ ప్రాంతానికి రావడానికి సంసిద్ధముగా

వున్నట్లయితే అటువంటివన్నీ చూసి మార్పులు చేయాలి. ఏదయినా ప్రత్యేక పరిస్థితి ఏర్పడితే 1, 2 సార్లు మార్పులు చేయవలసి వుంటుంది. కాబట్టి హెచ్చుగా transfers చేయకుండా నిలుపుదల చేయడానికి అటువంటి పద్ధతి అవలంబిస్తే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. ఇదివరకే నెల్లూరుజిల్లా విషయములో నిర్ణయం చేద్దామనుకొన్నాను. కాని ఈ చర్చల సందర్భములో సభ్యులుచెప్పే మాటలు విని వారి అభిప్రాయాలుకూడ తెలుసుకొని ఏప్రియల్ మాసములో అటువంటి విధానము రూపొందించుదామని ఇదివరకే అనుకొన్నాము. సభ్యులు చేసిన విమర్శలను దృష్టిలో పెట్టుకొని అనవసరంగా ఈ transfers జరగకుండా వుండడానికి చర్యలు తీసుకొంటాను. జీపు్సు అనవసరముగా ఉపయోగించి పెట్రోలు ఖర్చు చేస్తున్నారని విమర్శ చేశారు. దానికి కొన్ని నియమాలను పెట్టాము. ఒక పరిమితికి Standing Committee, తరువాత పంచాయితీ సమితి దానికి దాటినట్లయితే జిల్లా పరిషత్తు అనుమతి తీసుకోవలసివుంటుందని చెప్పి నియమాలు పెట్టాము. పంచాయితీ సమితి అధ్యక్షులు, తమ బాధ్యతలను గ్రహించి ప్రజాకార్యక్రమాలకే వినియోగించుకోవాలనే దృక్పథము వారిలో ఏర్పడినప్పుడే ఇది జయప్రదముగా జరుగుతుంది. ప్రతిఒక్కదానికి ఇక్కడనుంచి రూల్సు పంపించినప్పటికి వాటిని జవదాటాలంటే ఏదో ఒకమార్గము కనుపించ వచ్చు. అనుదినం ఇక్కడనుండి చూసి పర్యవేక్షక అధికారివుండి check చేయాలంటే సాధ్యముకాదు. పంచాయితీ సమితి అధ్యక్షులు ఇక్కడలేకున్నా బయట వున్నప్పటికి ఇక్కడ జరిగిన విమర్శలను దృష్టిలో పెట్టుకొనమని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి విమర్శలకు తావు యివ్వకుండా భవిష్యత్తులో జాగ్రత్తగా మెలగడం అవసరమని, దానికి అదనంగా ప్రభుత్వము తరపునుంచి ఏవయినా నియమాలుచేసి ఇటువంటివి జరగకుండా చేయడానికి వీలుంటే అది కూడ ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను. అట్లాగే జిల్లాపరిషత్తు చైర్మన్‌లకు పంచాయితీ సమితి అధ్యక్షులకు, వారియొక్క ప్రాంతాన్నిదాటి జీపులను తీసుకొని వెళ్లకూడదని, ఒకవేళ తీసుకొనివెడితే permission తీసుకోవాలని చెప్పి అనేక నియమాలు చేయడం జరిగింది. దానివల్ల భవిష్యత్తులో ఏదో ఇష్టము వచ్చినట్లు ఉపయోగించుకొనే పద్ధతి తగ్గిపోతుందని ఆశిస్తున్నాను.

శ్రీ బి. అప్పారావు : ఎవరి పెర్మిషన్ తీసుకోవాలని ఆజ్ఞాపించారు?

శ్రీ పి. రంగారెడ్డి : కలెక్టరు పెర్మిషన్ తీసుకోవాలి.

శ్రీ బి. అప్పారావు : అదే జరగడంలేదు.

శ్రీ పి. రంగారెడ్డి : Fertilisers విషయములోను, loans ఇచ్చే విషయములోను విమర్శచేశారు. పంచాయితీ సమితివారు loans మొదలైనవి

తమ పార్టీ వారికి భాగ్యవంతులకు ఇవ్వడంజరుగుతోంది కాని పేదలకు లభించడం లేదని విమర్శించారు. దానికికూడ నేను జవాబు చెప్పాను. 3 వేల రూపాయల వరకు **irrigation loan** ఇచ్చేదానికి అధికారం ఇచ్చారు అని నరసింహారావు గారు చెప్పారు. అది ఒక హద్దు 3 వేల వరకు ఇవ్వవచ్చునని చెప్పడం కాని ప్రతి ఒక్కరికి 3 వేల రూపాయలు ఇవ్వాండని చెప్పడంకాదు. వారికివున్న అవసరాన్ని బట్టి ఏ కార్యక్రమానికి ఈ డబ్బును అడుగుతున్నారు. ఇవన్నీ చూసి పంచాయితీ సమితివారు చేయవలసివుంటుంది కాని ప్రతిఒక్కరికి 3 వేలు ఇవ్వండి. తీసుకొన్న వారందరు ఆస్తివంతులుగా వుండాలి, వారికే ఇది చెందాలని ప్రభుత్వము వుద్దేశముకాదు. భాగ్యవంతులకు కాకుండా పేదవారి యొక్క అర్హత అవసరమును చూసి, పేదవారికే **priority, preference** ఇవ్వమని ప్రతి పంచాయితీ సమితికి వెళ్లినపుడు చెపుతున్నాను. **Subsidy wells** విషయము చెప్పారు. రు. 750 లు **subsidy** ఇస్తున్నప్పటికి ఇంకా అదనముగా 2 వేలు రూపాయలు వుంటే తప్ప 4, 5 ఎకరాలు వున్న సామాన్యరైతు బావి త్రవ్వుకోవడం కష్టమనే ఉద్దేశముతో ఈ రు. 750 ల సహాయాన్ని కూడ తీసుకోకపోవడం జరుగుతోందేమో ! ఒక బావికి రు. 2500 లు అవుతుంది అనుకోండి. 4, 5 ఎకరాలు గల రైతు **Land Mortgage Bank** ద్వారా రు 2500 లు అప్పుగా తీసుకొని ఆ బావి మీద ఖర్చుపెట్టాడు అనుకోండి ! ఆ బావి యొక్క విలువను కూడ తన ఆస్తిక్రిందే లెక్కలోకి తీసుకొని ఆవిధముగా చిన్నరైతులకు అప్పు ఇచ్చి ఆ బావి పూర్తిచేసిన తరువాత, ఆ రైతు తీసుకొన్న రు. 2500 ల లోను **land mortgage Bank** ఈ రు. 750 లను **subsidy** గా తీసివేసి మిగతా మొత్తమును 15 కంతులలోనో, 20 కంతులలోనో తీర్చుకొనే విధముగా చేసినట్లయితే చాల ఉపయోగం అవుతుందనే అభిప్రాయముతో పరిశీలన చేస్తున్నాము. ఇది గుజరాత్, సౌ రాష్ట్రాలలో జరుగుతోంది. అక్కడ **Community Development Staff, land Mortgage Bank** సహకరించి **subsidy wells, pump sets** ఇచ్చి ఒక కార్యక్రమము రూపొందించుకొని, చేస్తున్నారు. నేను నేరుగా వాటిని పరిశీలనచేశాను. అది ఎంతో సంతృప్తిగా జరుగుతోందని చెప్పగలను. అటువంటి విధానము మన రాష్ట్రములో కూడ అమలులో పెట్టుకొంటే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. కొన్ని **subsidy wells** కు రు. 1000 లో రు. 2000 లో ఈ సంవత్సరానికి ఒకే ప్రాంతములో ఇచ్చి ప్రయత్నము చేద్దామా ? లేక ఒకొ్కక జిల్లాలో ఒకొ్కక ప్రాంతము తీసుకొని చూద్దామా ? దీనిలోవున్న సాధకబాధకాలు ఏమిటి ? దాని కొరకు **land mortgage bank rules** మార్పుచేయవలసిన అవసరం వుందా అని గత మాసము రోజులుగా పరిశీలనలో వుంది. త్వరలో దానిపైన నిర్ణయం తీసుకొని

ఆ విధముగా చేసినట్లయితే సామాన్య రైతాంగానికి ఎంతో ఉపయోగ పడుతుందని నేనుఅనుకొంటున్నాను. ఎరువుల విషయము, కెమికల్ మెన్యూర్సు మనరాష్ట్రానికి ఎంతవస్తున్నవి ? ఎంత అవసరం వుంది. ఎంత దిగుమతి అయినది. అగ్రికల్చర్ డిమాండుపై చర్చసందర్భంలో మా మిత్రులు చెబుతారు. గత సంవత్సరములో ఈ ఎరువుల పంపకం పంచాయితీ సమితులకు అప్పగించి గ్రామ పంచాయితీలు, సహకార సంఘాలు పంపకంచేసే విధానాన్ని అమలులో పెట్టాము.

నేను సోదర సభ్యులకు ఒక అభ్యర్థన చేస్తున్నాను. అంతకుముందు కూడా ఈ లోటుపాట్లు లేకుండా, blackmarket లేకుండా లేదు. మనకు ఎంత అవసరము వున్నదో అంతకంటే తక్కువ లభిస్తున్నది. అందువల్ల అనేక విధాల కష్టముగా వుంటున్నది. జిల్లా పరిషత్‌వారు అక్కడి స్టాండింగ్ కమిటీద్వారా ఆ జిల్లాలో ఏఏ పంచాయితి సమితిలో ఏఏ పైరుకు ఎంత అవసరము వుంటుందో ఎగ్రికల్చరల్ ఆఫీసర్ ద్వారా తెలిసుకొంటూ సహకార సంఘాలద్వారా వాటికి కోటాను పంపకము చేస్తే న్యాయముగా దొరకటానికి అవకాశము వుంటుందనే సద్భావముతో చేయటము జరిగింది, ఆ అనుభవాన్ని చూశాము. దానిలోనూ కొన్ని లోపాలు లేకపోలేదు. కొన్ని పంచాయితీ సమితులకు అన్యాయం జరిగిందని నాకు తెలుసు. కాని ఈ విధానము ద్వారా ఈ ప్రాంతానికి ఇంత కోటా వచ్చిందని బహిరంగంగా తెలుస్తుంది. అనేకమైన అక్రమాలు జరుగకుండా అరికట్టే విధానంగా వుందనే విశ్వాసం నాకు వుంది. ఈ విషయం గౌరవ సభ్యులుకూడా ఆలోచించండి. అంతకుముందు విధానం బాగుందా ? ఏవైనా లోపాలువుంటే వాటిని సవరిస్తే మంచి కలుగచేయటానికి వీలుంటుందా? అనే విషయాన్ని పరిశీలించండి. బహుశః ఈ సమావేశం పూర్తిఅయ్యేలోగానే నేను, అగ్రికల్చరల్ మినిష్టరుగారు, యింకా కొంతమంది అనుభవం వున్నవారు, అక్కడక్కడ ఏమి జరుగుతున్నదో బాగా చెప్పగల ప్రతిపక్షసభ్యులు అంతా కలసి ఆ విషయాన్ని గురించి ఆలోచిద్దాము. అప్పుడు అసలు ఈ విధానాన్ని పూర్తిగా తీసివేద్దామా? లేక ఈ విధానంలో కొన్ని మార్పులుతెస్తే బాగుంటుందా అనేది సాకల్యంగా చర్చించుకొందాము. ఏమైనప్పటికి గ్రామజీవనానికి సంబంధించి ఈ సంస్థలద్వారా ఎప్పటికైనా సక్రమంగా జరగటానికి వీలౌతుంది. ఏమైనా దానిపట్ల అంతిమనిర్ణయం తీసికొనేముందు నేను చెప్పినట్లుగా కొంత మంది అనుభవజ్ఞులను పిలచి ఆలోచించి నిర్ణయం తెల్సుకొంటాను.

పంచాయితీలకు సీక్రెట్ బాలెట్ విషయం చెప్పారు. సీక్రెట్ బాలట్ యొక్క సిద్ధాంతాన్ని అంగీకరించాము. గ్రామపంచాయితి సమగ్రశాసనం

సెలక్టు కమిటిస్టేజ్‌లో వుంది. అనేకమైన విషయాలు ఆలోచనలోవున్నాయి. సాధ్యమైనంత త్వరలోనే సెలక్టు కమిటియొక్క కార్యక్రమాన్ని పూర్తిచేసి త్వరలోనే శాసనం చేయాలనే ఆశవుంది. అనేకమైన కారణాలవల్ల ఇంతవరకు ప్రవేశపెట్టటానికి వీలులేకుండాపోయింది. శాసనం చేసుకొనేటప్పుడు దానిలో రహస్యబాలెట్ పద్ధతి, యింకా అనేకవిషయాలు దానిలో చేర్చుకోవచ్చును.

గ్రాంట్స్ కమీషన్ ఏర్పాటుచేయాలని చెప్పారు. మనం ఇచ్చే 25 న.పై. 30 న. పై. గ్రాంటు పాపులేషన్ బేసిస్‌పైన చేసుకొందాము. దానికో కమీషన్ వుండవలసిన అవసరంలేదనిఅనుకొంటున్నాను. పెద్దగా గ్రాంట్సు యివ్వవలసి వచ్చినప్పుడు కమిషన్ ఏర్పాటు చేయవలసిన అగత్యం వచ్చినరోజున ఆ విషయం ఆలోచించుకోవచ్చు. ఇప్పట్లో అది అవసరంలేదని భావిస్తున్నాను.

శ్రీ బి. వి. శివయ్య : గ్రాంట్స్ కమీషన్ కావాలని సూచించినది ప్రభుత్వము ఇచ్చే గ్రాంటులకు కాదు. జిల్లా పరిషత్తులు పంచాయితి సమితులకు distribute చేయటానికి గ్రాంట్సు కమీషన్ వుండాలని చెప్పాము.

శ్రీ పి. రంగారెడ్డి : అక్కడవున్న స్టాండింగ్ కమిటీతే గ్రాంట్స్ కమీషన్ అని అనుకొంటే సరిపోతుంది. అదేకదా వారికి అప్పగించింది !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈక్వలైజేషన్ ఫండ్‌లో జిల్లాపరిషత్తు amuont దానికి డైరక్ట్‌గా ఇచ్చి పంచాయితి సమితులకు కూడ direct గా ఇవ్వటంలో ప్రభుత్వానికి వున్న ఇబ్బంది ఏమిటి? Non-block areas లో జిల్లా పరిషత్తులకు, సమితివున్న areas లో direct గా సమితికే ఇవ్వటంలో వున్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ పి. రంగారెడ్డి : ఇదివరకు ఈక్వలైజేషన్ ఫండ్ జిల్లా పరిషత్తులకు ఇచ్చి ఏఏ పంచాయితీలు ఆర్థికంగా వెనుకబడివున్నాయో అక్కడ పనులకు ఎస్టిమేట్స్ వేసుకొని పరిషత్తులకు పంపేస్తే దానిప్రకారము వాటికి sanction చేసే పద్ధతి వుంది. కాని దానివల్ల కొంత ఆలస్యం అవుతున్నదన్న అభిప్రాయముతో మూడు మాసాలక్రితం ఆ జిల్లాకు ఇచ్చిన ఈక్విలైజేషన్ ఫండ్‌ను పంచాయితి సమితులకు మీరే పంపకం చేయండి. ఆయా ప్రాంతాల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని చేయండి. పంచాయితీ సమితులకుఇంత ఇస్తున్నాము, నాన్ పంచాయితి ఏరియాలకు నాన్ బ్లాక్ ఏరియాలకు ఇంతవుండి, అని చెప్పాము. కాని ఇక్కడనుంచే నేరుగా ఎందుకు చేయకూడదని అడగవచ్చు. కాని ప్రతినిధులంతా అక్కడే దగ్గరగా వుంటారు. ఏ ప్రాంతానికి ఎంత అవసరం వున్నదో అక్కడి స్టాండిగ్ కమిటీలలో వున్నవారికి బాగా తెలుస్తుంది. L. D. works కు కాని, village roads కు కాని ఒక్కొకచోట అదనంగా ఖర్చుచేయవలసి వస్తుంది.

ఇక్కడవున్న ప్రభుత్వం మొత్తం రాష్ట్రంలోవున్న మొత్తం పంచాయితీల నన్నిటిని చూడటంకంటె జిల్లాలోవున్న పంచాయితీసమితుల అవసరాలను వారే చూచుకొంటే న్యాయం కలుగటానికి అవకాశం వుంటుందనే అభిప్రాయంతో అలా చేయటం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : జిల్లా జనాభా ప్రకారం జిల్లా పరిషత్తులకే ఇవ్వదలచుకొన్నారా ? లేక సమితులకు ప్రపోర్షనేట్‌గా direct గా ఇవ్వదలచుకొన్నారా ?

శ్రీ పి. రంగారెడ్డి : పాపులేషన్ బేసిస్‌పైన అది కాన్‌స్టిట్యూట్ చేయటము జరుగుతున్నది. ఒకమనిషికి 25 న. పై. వంతున లెక్కవేసి ఆ జిల్లాలకు ఇవ్వటం జరుగుతున్నది. జిల్లా పరిషత్తులలో ఒక్కొక్క ప్రాంతంలో వున్న అవసరాలను బట్టి ఆయా పంచాయితీలకు అవి ఇవ్వవచ్చు. అవనిగడ్డలో బాగా డబ్బువుంటుంది. జగ్గయ్యపేటలో లేకపోవచ్చు. జిల్లాపరిషత్ వారు ఆ విషయాన్ని పరిశీలించి జగ్గయ్యపేటకు అదనంగా ఇవ్వాలని అనుకొని ఇవ్వటానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఇలా పంపకము చేయటం జరుగుతున్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మంత్రిగారిచ్చిన ఇంటర్‌ప్రెటేషన్ G. O. లో లేదని నా అభిప్రాయం. ఈ విషయం మా జిల్లాపరిషత్‌లో చర్చకు వచ్చింది. సమితియొక్క జనాభాను బట్టి ఈక్విలైజేషన్ ఫండును పంచాలనే వాదన అక్కడ వచ్చింది. అదే సరైనదని నేను వాదించటం జరిగింది. మంత్రిగారు, వెనుకబడిన ప్రాంతం, డబ్బు మొదలైనవాటిని చూచి ఇవ్వాలని అంటున్నారు. G. O. లో అట్లాలేదు.

శ్రీ పి. రంగారెడ్డి : మా ఉద్దేశం అది. Equal గా పాపులేషన్ బేసిస్ మీద పంచిపెట్టండని చెప్పలేదు. కాని ప్రతిగ్రామానికి ఏదో అవసరం వుంటుంది. అందుకు పాపులేషన్ బేసిస్‌పైన చేస్తేనే బాగావుంటుందని కొన్ని జిల్లాపరిషత్తులు చేస్తున్నాయి. దానికి అభ్యంతరంలేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : పాపులేషన్ బేసిస్‌తోపాటు బ్యాక్‌వర్డ్ ఏరియాను దృష్టిలో పెట్టుకొని వాటికి ప్రత్యేకంగా ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ పి. రంగారెడ్డి : ఆ విషయం జిల్లాపరిషత్తులు ఆలోచించుకోవచ్చు. మా వద్ద 25 పాళ్ళు వుంచుకొని పాపులేషన్ బట్టి 75 పాళ్ళు మేము ఇస్తాము. అవసరాన్నిబట్టి వారుచేస్తే మాకు అభ్యంతరంలేదు. అలాకాక నేరుగా పంచాయితి

సమితికే ఇవ్వాలని అన్నా - జిల్లాపరిషత్తుకు ఇంత అని కేటాయించేదానినే పంచాయితీ సమితులకు ఇంతింత అని ఇక్కడే పాపులేషన్ బేసిస్‌పై ప్రత్యేకంగా కేటాయించటం కూడా కష్టమైన విషయంకాదు.

1-4-61 నుంచి minor irrigation కూడ పంచాయితీలకు జిల్లాపరిషత్‌ల ద్వారా అప్పగించడం జరుగుతున్నది. యిదివరకు మాదిరిగానే ప్రతి జిల్లాకు ఎంత మాగాణి ఉన్నది, ఎన్ని చెరువులు ఉన్నవి, వాటి పరిస్థితి మొదలైనవన్నీ దృష్టిలో పెట్టుకుని రెవిన్యూ బోర్డు ప్రతి జిల్లాకు grants యివ్వడానికి నిర్ణయం చేస్తున్నది. పంచాయితీ సమితులు అక్కడ ఉండే చెరువులకు వేటికి మరమ్మతు అవసరమో అవన్నీ estimates వేయించి, ఆ schemes అన్నీ జిల్లాపరిషత్‌కు పంపిస్తే, యిదివరకు పవిధంగా R. D. O. s ద్వారా వచ్చిన schemes ను జిల్లాపరిషత్ వారు, కలెక్టరు sanction చేస్తున్నారో ఆదేవిధముగా జిల్లాపరిషత్ వారు sanction చేసి ఆ పంచాయితీ సమితికి ఆ ధనం యివ్వడం జరుగుతుంది. అయితే ఈ స్కీమ్స్‌లో యింత contribution రావాలని నిబంధనలేదు. పంచాయితీ సమితిలో ధనం తక్కువగా ఉన్నది. ఎన్నోపనులు చేయాల్సిన అవసరం ఉన్నది. Contribution ద్వారా కొంత సహాయాన్ని ఆ గ్రామం నుండి ఆ పంచాయితీ సమితి సేకరించేటట్లుగా ఉంటే వారు ఆ స్కీములో total estimate యింత, దీనిలో యింత భాగాన్ని 12%, 16% లేకపోతే 25% ఆ గ్రామం ప్రజలు సహాయం యిస్తున్నారు అని ఆ estimate లో వ్రాసి పంపించవచ్చు. ఆవిధంగా పంపించిన స్కీమ్సు ఎక్కువగా ఉన్నప్పుడు ఆ పంచాయితీ సమితులలో చాల పనులు చేయించడానికి వీలుగాఉంటుంది. కనుక ఆపద్ధతిపైన Minor Irrigation Works అన్నీ వచ్చే సంవత్సరానికి పంచాయితీ సమితులకు యివ్వడం జరుగబోతున్నది.

శ్రీ ఎ. ఎఱుకునాయుడు : వ్యవసాయానికి నీరు అవసరం. Contribution పెట్టినందువల్ల డబ్బు యిచ్చినవాళ్ళకు చేసి, డబ్బు యివ్వనివాళ్ళకు వెనకబడిపోతే వ్యవసాయం కుంటుపడిపోతుంది కాబట్టి contribution పద్ధతిలేకుండా చేస్తే బాగుంటుంది. Definite orders యివ్వాలి. లేకపోతే contribution లేనిచోట వ్యవసాయం జరగదు.

శ్రీ పి. రంగారెడ్డి : ఆవిధంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఆ పంచాయితీ పరిశీలన చేయవచ్చు. గండిపడిన చిన్న చెరువు ఉన్నదనుకోండి. 2, 3 వేల రూపాయలు ఖర్చుపెట్టినట్లయితే మట్టివేసుకుని ఆ గండి పూడ్చుకోనేదానికి వీలుఉంటుంది. మేము ఎన్నోసార్లు చెప్పాము పాడుబడిపోయింది, మేము కొంత భాగాన్ని భరిస్తాము, మాకు యివ్వండి అని. ప్రజలే ముందుకు వచ్చి ఆ

సహాయాన్ని యిస్తే, పంచాయితీ సమితి దానిని తీసుకుని ఆ గ్రామ పంచాయితీకి యిచ్చి చేయించడంలో తప్పు ఏమిఉన్నదో చెప్పండి. ఆవిధంగా చేసినట్లయితే ఈ కార్యక్రమాన్ని విస్తృతస్థాయిలో సాగించడానికి వీలుఉంటుందని ఆ సలహా చెప్పడం జరిగింది. ఎక్కడైన పెద్దవర్షాలు వచ్చి breaches జరిగితే contribution లేకపోతే నీళ్ళుపోతే పోయినాయితే, అట్లే ఉంచండి అని చెప్పే పద్ధతి కాదు. ఏ పనికి ఎంతవరకు contribution తీసుకోవచ్చునో అ పంచాయితీసమితి ఆలోచనచేస్తుంది. మనం చేయవలసిన పనులు హెచ్చుగా ఉన్నవి కనుక ప్రజల నుంచి కూడ contribution సంపాదించడానికి ప్రయత్నం చేస్తే బాగా చేయడానికి వీలు ఉంటుంది.

*శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం - జనరల్) : రైతాంగానికి సంబంధించినంతవరకు irrigation చాలా అవసరము. ముఖ్యంగా జమిందారీ ఏరియాలో మరమ్మతులు లేని పరిస్థితులలో contribution అనే ఒక్కముక్క అని సమితికో, పరిషత్‌కో అప్పచెప్పితే అధికారాన్ని దుర్వినియోగము చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వానికి చెరువులు మరమ్మతు చేయించవలసిన బాధ్యత ఉన్నది. Minor irrigation కు కూడ contribution అన్నట్లయితే వ్యవసాయం చాలా దెబ్బతింటుంది. కాబట్టి ఈ విషయం ప్రభుత్వము యోచన చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి : అసలు యిది పునాది సిద్ధాంతానికే పోతున్నది. అక్కడ స్థానికంగా పంచాయితీ సమితులలో ఉండే వారిపైన విశ్వాసము ఉంచడమా, లేదా అనే ప్రశ్నకు పోతుంది. వారు అంతా ఏదో దుర్వినియోగము చేస్తారు, వారి బాధ్యత వాళ్ళు తెలుసుకోరు. వారికి minor irrigation అప్పగించినట్లయితే చెరువులు మరమ్మతుచేయడంలో అలక్ష్యం చేస్తారు. అందులో కూడ పక్షపాతం చేస్తారు అనడం న్యాయం కాదేమో ననుకుంటున్నాను. కొంత విశ్వాసాన్ని ఉంచి చూస్తాము. మొత్తం 271 పంచాయితీ సమితులు ఉన్నాయి. అన్నికూడ నిర్దుష్టంగా న్యాయంగా పక్షపాతం లేకుండా ఉన్నాయని చెప్పడం లేదు. ఇంకా వారికి అదనంగా పనులు అప్పగించి ఆవిధంగా జరుగుతూ ఉంటే అది జరగకుండా చూడడానికి ప్రయత్నం చేస్తాము. ఏమైనప్పటికి minor irrigation విషయంలో కూడ ఈ పద్ధతి అవలంబించి సంవత్సరంపాటు చూచిన తరువాత ఏదైన మార్పు అవసరం ఉంటే చేసుకోవచ్చు. ఇవే చర్చలలో చెప్పిన ప్రధానవిషయాలు. ఇకపోతే సభ్యులు స్థానికంగా ఆ పంచాయితీలలో, పంచాయితీ సమితులలో ఏ విధముగా కార్యక్రమాన్ని జరుపుతున్నారో, అట్లాగే జిల్లా పరిషత్తులపైన కొంతవిమర్శ చేయడం జరిగింది. రాజా సాగి సూర్యనారాయణ

రాజుగారు minor irrigation కొరకు అదనముగా staff కావాలని చెప్పి నారు. పంచాయితీ సమితులలో ఉండే staff ఉండనే వున్నది. ఇదివరకు minor irrigation చూస్తున్న staff కూడ ఉంటుంది. పంచాయితీ సమితు లకు యిచ్చే number of schemes ను దృష్టిలో పెట్టుకొని, work load ను దృష్టిలో పెట్టుకొని పంచాయితీ సమితిలో ఉన్న engineering staff చాలక పోయినట్లయితే నేరుగా జిల్లా పరిషత్ కు attach చేయబడిన staff ను కొంత కాలంవరకు వారికి యివ్వడానికి ఆలోచన చేయండి అని జిల్లా పరిషత్ వారికి చెప్పడం జరిగింది. ఈ విధముగా మన యొక్క కార్యక్రమాలు చాల ఎక్కువై పోయి అదనముగా సిబ్బంది కావాలనేటట్లయితే అవసరము వచ్చినప్పుడు పరి శీలన చేసుకోవచ్చు. వెంగళ్రాయనాయుడుగారు యిక్కడ లేరేమో, వారికి జవాబు చెప్పాల్సిన అవసరం అంతగా లేదనుకుంటాను. ఆయన నాకు చెప్పిన సలహా ఒక్కటే. కొన్ని సంవత్సరాలక్రితం నా మిత్రుడు జిల్లాబోర్డు అధ్యక్షు డుగా పనిచేశాడు. ఆ విధముగా మీరుకూడ మంత్రిగా పరిపాలన చేయండి అంటాడు. అది సాధ్యపడే విషయంకాదు అని నేను సవినయంగా చెప్పుకుంటు న్నాను. నల్గొండజిల్లాలో జరుగుతున్న విషయాలగురించి మధుసూదన్ గారు చెప్పి నారు. అవి నేను పరిశీలన చేయిస్తాను. సుబ్బారావుగారు శిక్షణ అవసరం అని చెప్పినారు. ముస్సోరిలో అనేకవిధాలుగా training ఇవ్వడం జరుగుతున్నది. పంచాయితీ అధ్యక్షులను, పంచాయితి సమితి సభ్యులను అందరినీ పంపిస్తున్నాం. ఇది చాలకుంటే ప్రతిజిల్లాలో ఒక institution ఏర్పాటు చేసి కొంతమంది అందులో శిక్షణపొందే ఏర్పాటు చేయాలనేదికూడ ఆలోచనలో ఉన్నది. 1961-62 సంవత్సరములో ఇటువంటివి రెండు institutes ఏర్పాటుచేసి శిక్షణ తర గతులను ఏర్పాటు చేయడము జరుగుతున్నది. శ్రీ వెంకయ్యగారు కొన్ని పంచాయతీ సమితులు Act లో ఉండే provisions నే పాటించడము లేదు అని చెప్పినారు. అది వారు నాకు వ్రాసినట్లయితే నేను ఏవిధముగా జవదాటు తున్నారో చూచి తప్పకుండా తగినచర్య తీసుకుంటాను. శ్రీ నరసింహప్పా రావుగారు అధికారాలు చాల ఎక్కువ ఇస్తున్నారు అని చెపుతూ high schools కూడ పంచాయితి సమితికి యిస్తే బాగుంటుదని చెప్పినారు. పంచా యితి సమితికి సగటున ఒక high school ఉండవచ్చు లేదా 2 high schools ఉండవచ్చు. అంతమాత్రముచేత అక్కడఉండే సిబ్బంది యివన్నీ ఆ పంచాయితీ సమితికి పరిమితము చేసినట్లయితే promotions విషయములో కొంతయిబ్బంది ఉంటుంది. చాల హెచ్చుగా high schools ఏర్పడి పంచాయితి సమితిలోనే సిబ్బంది మొదలైనవన్నీ ఏర్పాటుచేసుకునేస్థితి 4, 5 సంవత్సరాలవరకు ఏర్పడ డానికి వీలుండదు. ప్రస్తుతానికి secondary education జిల్లాపరిషత్ ఆధ్వర్యం

కింద నే వుంచి అన్ని ప్రాంతాలలో పంచాయితి సమితులు ఏర్పడి చాలస్థూళ్ళు అయినప్పుడు ఈ విషయము ఆలోచన చేసి పరిశీలన చేయవచ్చు. అట్లాగే సబ్సిడి వెల్స్ స్కీమ్ క్రింద లోన్సు యివ్వటంలో అన్యాయం జరుగుతోందని క్రమలాదేవిగారు చెప్పారు.

శ్రీ బాగారెడ్డిగారు ఒక సూచన చేశారు. స్టాండింగ్ కమిటీస్‌కు పంచాయితీ సమితి అధ్యక్షుడినే ప్రెసిడెంటుగా ఉంచే బదులు, ఒక్కొక్క స్టాండింగ్ కమిటీకి ఆ కమిటీ సభ్యులలోనే ఒకరిని ఏర్పాటుచేసుకుంటే బాగుంటుం దని, ఆవిధంగా రాజస్థాన్‌లో చేస్తున్నారని చెప్పారు. రాజస్థాన్‌కు పోయిన బృందంవారి రిపోర్టులో దీని ప్రస్తావన చేస్తారేమో చూచి, మంచి ఉంటే మనం కూడ మార్పుకు నేందుకు ప్రయత్నం చేయవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : యుగోస్లావియా వెళ్ళి వచ్చిన Dey Team వారి రిపోర్టులో పంచాయితీ సమితులలో ½ elected representation ఉండాలని చెప్పారు. అది యీ ప్రభుత్వం ఆలోచించిందా ?

శ్రీ పి. రంగారెడ్డి : ఆలోచించలేదు. చూస్తాము. బొమ్మకంటి సత్య నారాయణరావుగారు ఒక సూచన చేశారు. జిల్లాపరిషత్తులలో అధికారం అంతా కేంద్రీకరించబడి, అవి అడ్డంగా ఉన్నవని, వాటిని తీసివేయాలని అన్నారు. జిల్లాపరిషత్తుల అవసరం రెండు విధాల ఉన్నది. మన రాష్ట్రంలో యింకా 25% non-block area గా ఉన్నది. సెకండరీ విద్య మొదలైన కొన్ని ప్రధాన మైన విషయాలు జిల్లాపరిషత్తుల స్థాయిలో చేయుట అవసరమేమో! ఇంకా కొన్ని సంవత్సరాలు అయిన తరువాత, అన్ని ప్రాంతాలలో పంచాయితీ సమితులు ఏర్పడిన తరువాత, పంచాయితీ సమతులకు పోయే గ్రాంట్సు పరిషత్తులలో కేంద్రీకృతము కాకుండ, వీరి పెత్తనం మరీ అధికంగా లేకుండ తగ్గించటానికి ప్రయత్నించవచ్చును ; మరియు సూపర్‌వైజింగ్ బాడీగా ఉండి జిల్లాస్థాయిలో ఆఫీసర్సును co-ordinate చేయటం చేయవచ్చును. ఏమైనప్పటికి బలవంతరాయి మెహతాగారి ఆధ్వర్యం క్రింద పంపే Evaluation Committee వారు పరిశీలనచేసిన తరువాత మార్పులు ఆలోచించుకొనవచ్చును. అట్లాగే డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఉండే సెక్రెటరీ కలెక్టరు, జాయింట్ కలెక్టరు, చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగా పెట్టే విషయంలో 15 మాసాలలో జరిగిన వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలించి, Evaluation Committee Report వస్తే అది కూడా చూచి, అప్పుడు మార్పులు ఆలోచించుటకు సరైన సమయమని మనవిచేస్తున్నాను.

చివరకు మాట్లాడిన నరసింహారావుగారు, బ్లాక్సులో ఉండే అనేక విషయాల గురించి హెచ్చుగా చెప్పారు. సిబ్బందికి బ్లాక్ హెడ్ క్వార్టర్సులో

అదనంగా చాల డబ్బు ఖర్చుపెడుతున్నారని చెప్పారు. వాస్తవమే. Extension Officers పైన ఖర్చుచేసే డబ్బు మనం లెక్కవేసుకుంటే ఆవిధంగానే కనిపిస్తుంది. Agriculture, Animal husbandry, industries కు సంబంధించిన Extenion staff ను ప్రత్యేకంగా చూసి, వారుచేసేపని దానివిలువ లెక్కకట్టితే వారి సర్వీసెస్ కూడ అవసరమే. అందువల్ల తప్పనిసరిగా కొంత అదనంగా ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఇప్పుడు పంచాయితీ సమితులు ఏర్పడిన తరువాత కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రామే కాకుండా యింకా యితర డిపార్టుమెంట్సునుంచి వప్పజెప్పే విధులను కూడ నిర్వర్తించవలసి యుంటుంది. అందువల్ల వారి సర్వీసెస్ ఎక్కువగా ఉపయోగపడటానికి భవిష్యత్తులో వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను.

ప్రణాళికల విషయంకూడ గౌరవసభ్యులు ప్రస్తావించారు. రెండవ ప్లానులో భారతదేశంలో అదనంగా ప్లాను సీలింగ్ కంటె హెచ్చుగా ఖర్చుపెట్ట గలిగిన రాష్ట్రాలలో మనది మూడవరాష్ట్రం. అట్లాగే కేంద్రం స్టేట్ సెక్టార్ కు యిచ్చిన సహాయం చూచినా, ఉత్తరప్రదేశ్ ను మినహాయిస్తే మనకు అదనంగా రెండవ ప్లాన్ లో సహాయం లభించింది. అయితే ఇండస్ట్రీస్ లో వెనుకపడి ఉన్నామనేది అందరికి తెలుసు. మూడవప్లానులో యిచ్చిన సహాయం చూస్తే ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ — యీ మూడు రాష్ట్రాలను మినహాయిస్తే మనకు హెచ్చుగా సహాయం వచ్చింది. ఏమయినప్పటికీ రు. 305 కోట్ల ప్రణాళిక పెట్టుకొని, యింకా మన resources పెరిగితే దానినుంచి ఖర్చుచేసుకోగలిగిన అవకాశం ఉంటే ఖర్చుపెట్టుకొనుటకు అభ్యంతరం ఉండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మన ప్రణాళిక తుదినిర్ణయం జరిగి వచ్చిందా? ఏప స్టేట్సుకు ఎంతెంత యిచ్చారు? సెంట్రల్ గవర్నమెంటు సెక్టార్ కు మొదట అనుకొన్న మొత్తానికన్న ఎక్కువ యిచ్చారని, యితర స్టేట్సు adjust చేసుకోవలసి వస్తుందని అన్నారు. అది చేరిస్తే మన రూ. 305 కోట్లు యింకా పెరిగిందా?

శ్రీ పి. రంగారెడ్డి: నాకు తెలిసినంతవరకు యిదే. ఇంకా కొంత యీ ప్లానుకు సంబంధం లేకుండ agriculture విషయంలో అదనంగా సహాయము యిస్తామని ఉన్నదిగాని, సీలింగ్ కు సంబంధించినంతవరకు యిదే నికరము. లోగడ, ప్లానింగ్ కు సంబంధించిన చర్చల సందర్భంలో ప్రతిపక్ష నాయకులు కొన్ని సూచనలుచేశారు. అగ్రికల్చర్ లో poultry development మొదలైన అనవసరముగా జరిగే కార్యక్రమములు ఉన్నవిని వానిని తొలగించియో, తగ్గించో యితర అవసరమైన కార్యక్రమాలకు ఖర్చు చేయుట మంచిదని సూచించారు.

దానికొరకు యీ సంవత్సరములో ఆ డిపార్టుమెంట్సు ఏప స్కీమ్సు put-up చేస్తున్నారో దీనికి ఎంత ఖర్చు పెట్టుతున్నారో, తిరిగి ప్రత్యేకముగా ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారు, నేను, ఫైనాన్సు మినిస్టరు కూర్చుని పరిశీలించి వారు చెప్పిన సలహాలదృష్ట్యా ఏమి మార్పులు చేయాలనేది చూచి, ఆ విధంగా ప్రణాళిక కార్యక్రమాలు జయప్రదంగాచేసుకొంటానుని ఆశిస్తున్నాను.

ప్రతియొక్క చిన్న విషయానికి యీ స్వల్ప వ్యవధిలో వివరముగా జవాబు చెప్పటం కష్టము. పెద్ద విషయాలు ప్రస్తావన చేసినదానికి నేను చెప్పిన సమాధానం సభవారికి తృప్తికలిగించిందని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో గత సంవత్సరకాలముగా యీ అధికారవికేంద్రీకరణ అమలులో పెట్టినతరువాత స్టేట్ డిపార్టుమెంట్ డెవలప్‌మెంట్ కమిషనరు, అడిషనల్ డెవలప్‌మెంట్ కమీషనర్, యితర ఉద్యోగస్థులు- వీరందరు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధాభక్తులు చూపించి, అనేక సందర్భాలలో వచ్చిన అనేక చిక్కులను ఎప్పటికప్పుడు తగ్గించటానికి ప్రయత్నం చేసినందువల్ల యింతవరకైనా సంతృప్తికరమైన ఫలితాలను సాధించగలిగాము. వారికి నా ప్రత్యేక అభినందనలు చెప్పవలసిన అవసరం ఉన్నదని చెబుతూ, యీ కట్‌మోషన్సు తెచ్చిన గౌరవ సభ్యులను వాటిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. అప్పారావు : జిల్లా కలెక్టర్సును ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగా వేసి, వారి అధీనం క్రింద అన్ని శాఖలు ఉంచుతానుని చెప్పారు. ఆ విషయం ఏమి చేశారు ?

శ్రీ పి. రంగారెడ్డి : డిస్ట్రిక్టు సెటప్ ఏవిధంగా మార్పుచేయాలనేది ఆలోచనలో ఉన్నది. ఈ కార్యక్రమానికి సంబంధించి డిపార్ట్‌మెంటల్ హెడ్ ఎవరూలేరు. ఈ set-upకు ఒక స్వరూపం ఏర్పడినతరువాత వివరాలు చెప్పుటకు వీలుంటుంది.

శ్రీ కె. కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) : ఈక్వలైజేషన్ గురించి మంత్రిగారు ఏదో చెప్పినారు. అది నాకు సరిగా తెలియలేదు. **The very idea of equalisation is to get over ups and downs.** పాపులేషన్ బేసిస్‌పైన కొంత గ్రాంటు ఇస్తామన్నారు. బేక్‌వర్డ్ ఏరియా, ఫార్‌వర్డ్ ఏరియా-ఈక్వల్ చేయటానికి యీ ఈక్వలైజేషన్ ఫండ్ ఉన్నది. పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్‌లలో ఉన్న బేక్‌వర్డ్ ఏరియా, ఫార్‌వర్డ్ ఏరియాలకు ఇంతింత ఇవ్వాలి అని కాకుండా, మొత్తం స్టేటులో వున్నటువంటి బేక్‌వర్డ్ ఏరియా, ఫార్‌వర్డ్ ఏరియా చూసి, ఆ ఫండ్ వినియోగించవలసి వుంటుంది. ఆ విషయముగురించి మంత్రిగారు విశదము చేయవలెనని కోరిక. మైనర్ ఇరిగేషన్ వర్క్సు సమితు

లకు ఇస్తున్నామన్నారు. సంతోషము. సమితులు చేయవలసింది వాటి రిపేర్స్ మెయిన్‌టెనెన్స్ ఏనా? లేక క్రొత్తమైనర్ వర్క్స కన్‌స్ట్రక్ట్ చేసి, బ్రీచ్‌డ్ టాంక్స్ కన్‌స్ట్రక్ట్ చేసేదానికి అవకాశం ఉన్నదా? ఈ రెండింటినిగురించి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి : ఈక్వలైజేషన్ ఫండుకు సంబంధించినంతవరకు గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయము సరైనటువంటిది. ఈక్వలైజేషన్ ఫండ్ జనాభా దృష్టిలో పెట్టుకొని ప్రతి పంచాయితీ సమితికి సమానంగా పంపకం చేసేటటువంటిది కాదు. ఆయా ప్రాంతాలలో జరగవలసిన పనిని దృష్టిలో పెట్టుకొని, ఆ ఫండ్ నుండి సహాయము చేయటం జరుగుతుంది. ఒక ప్రాంతము చాలా వెనకబడివుంటుంది; అక్కడ అభివృద్ధి చేయాలంటే అక్కడున్న పంచాయితీలకు ఆర్థికస్తోమత తక్కువగా ఉంటుంది. అవి దృష్టిలో పెట్టుకొని యీ ఈక్వలైజేషన్ ఫండునుండి సహాయము అందించబడుతుంది. అది రాష్ట్రస్థాయిలో 14 వేల పంచాయితీలను చూడటమా, లేక జిల్లాలస్థాయిలో పంచాయితీ సమితులద్వారా (వారికి నేరుగా చూసే సందర్భం హెచ్చుగా ఉంటుంది గనుక) పరిశీలన చేయించి ఇవ్వటమా అన్నదే సమస్య. ఇప్పటికి-జిల్లాపరిషత్‌ల ద్వారా చేయండి అని చెప్పటము జరిగింది. అది సక్రమముగా జరుగుతోందని నేను ఆశిస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు—ఒక్క మరమతు విషయమేకాదు. మైనర్ ఇరిగేషన్ నిర్వచనం క్రింద వచ్చేపనులన్నీ వాటి ద్వారానే నిర్వహించబడతాయి. పి.డబ్ల్యు.డి.వారు చేయవలసిన స్కీములుంటే అవి పంచాయితీ సమితులకు అప్పగించకపోవచ్చును. ఒక నదికి పదిలక్షలు ఖర్చు పెట్టి ఆనకట్ట కట్టించవలసి ఉంటే, ఆ పని పంచాయితీసమితులకు అప్పగించకపోవచ్చును. మైనర్ ఇరిగేషన్ నిర్వచనం క్రింద వచ్చే వర్క్స—అన్ని చెరువుల యొక్క పూర్తి మరమతులు, సంవత్సరం సంవత్సరం చేయవలసిన మరమతులు. వాటికివచ్చే బ్రీచెస్ మరమతులు మొదలైన పనులన్నీ — పంచాయితీ సమితుల ద్వారానే జరగాలనేది ప్రభుత్వ అభిప్రాయము.

DEMAND No. XXXV—Local Administration Rs. 68,13,800

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not conducting secret elections to Panchayats.

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not alloting 75% of the revenue collections made in the Panchayats to them respectively and make them self-sufficient.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

నెల్లూరు టవున్‌లో చెట్టిగుంటరోడ్డు హారిజనులకు బ్రిడ్జి కట్టుటలో అనేక సంవత్సరములు జాప్యం చేయుచున్నందుకు.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not bringing integrated Act for Municipal Administration.

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

To criticise the Government for not conducting secret elections in Panchayats.

The motions were negatived.

Temporary Chairman : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 68,13,800 under Demand No. XXXV—Local Administration."

The motion was adopted and the grant made.

DEMAND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works—Rs. 5,34,19,300

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

To criticise the Government, for not appointing an independent Grants Commission to allot funds to various Zilla Parishads, Samithis and Panchayats in the State.

The motion was negatived.

Sri P. Rajagopal Naidu demanded a division.

The House then divided.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా, మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు తమ స్వస్థానంలో కూర్చోకుండా వేరే ఇంకొకరి స్థానంలో కూర్చున్నారు గనుక, వారి ఓటు కౌంటుచేయకూడదని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : స్వస్థానంలోనే కూర్చోవలసిన అవసరంలేదని, ఎక్కడకూర్చున్నా ఓటు కౌంట్ చేస్తారని ఇదివరకు స్పీకరుగారు రూలింగ్ ఇచ్చారు. కాబట్టి ఓటు కౌంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారు చెప్పింది సరైనదికాదు. ఓటింగ్ సమయంలో ప్రతిసభ్యుడూ తమ స్వస్థానంలో కూర్చోవలెనని, లేకపోతే వారి ఓటు కౌంటు చేయబడదని స్పీకరుగారు రూలింగ్ ఇచ్చారు. కాబట్టి వారి ఓటు కౌంటు చేయకూడదని కోరుతున్నాను.

టెంపొరరీ చైర్మన్ : ఈసారికిమాత్రం వారి ఓటు కౌంటుచేయబడుతుంది. ఇకముందుమాత్రం ఖచ్చితంగా స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగ్ ప్రకారం గౌరవసభ్యులు—తమతమ స్థానాల్లో కూర్చున్నవారి—ఓట్లుమాత్రమే కౌంటు చేయబడతాయి.

శ్రీ పి. సుందరయ్య : ఈసారి మాత్రం ఎందుకు కౌంట్‌చేయాలి. ఇదివరకే స్పీకర్‌గారి రూలింగ్ ఉన్నప్పుడు—మంత్రిగారి ఓటును కౌంట్‌చేయకూడదనేది నా పాయింట్.

టెంపొరరీ చైర్మన్ : నాకు తెలిసినంతవరకు ఈ సెషన్‌లో ఎవరు ఏ స్థానంలో కూర్చున్నా, వారి ఓటు కౌంట్‌చేయటం జరుగుతున్నది. ఇకముందు మాత్రం స్పీకర్‌గారి రూలింగ్ ప్రకారం గౌ. సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నవారి ఓటు మాత్రమే కౌంట్‌చేయబడుతుంది. ఈసారి మాత్రం వారి ఓటు కౌంట్‌చేయబడుతుంది.

శ్రీ పి. సుందరయ్య : ఎక్కడ కూర్చున్నా కౌంట్ చేయవచ్చునని స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారని మంత్రిగారు కోట్ చేయటం వల్ల నేను ఇంతగా చెప్పవలసివచ్చింది.

టెంపొరరీ చైర్మన్ : రేపటి నుండి మంత్రిగారు తమ స్వస్థానంలో కూర్చోవలసి ఉన్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మంచిదండి. తమరు ఎక్కడ కూర్చోమంటే అక్కడే కూర్చుంటాను.

Ayes: 18 Noes: 74

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

For not reducing the number of officials in C. D. Blocks.

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తు, సమితులకు ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిని అవలంబించనందుకు, యీ సంస్థలలో ఉపాధ్యాయులు ట్రాన్సఫర్సు విషయములోను, ఉద్యోగాల నియామకములోను, ఎరువులు, ఇతర అప్పులు యివ్వటంలోను రాజకీయ పక్షపాత వైఖరిని అరికట్టనందుకుగాను.

The motion was negatived.

Sri P. Sundarayya demanded a division.

The House then divided.

Ayes : 18 Noes: 83

The motion was negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా, సర్వేపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్ల బావిని త్రవ్వించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా పడగండ్ల గ్రామ హారిజనులకు మంచినీళ్ళు బావి త్రవ్వించమని కోరుటకు.

The motions were negatived

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తులలో ముఖ్యంగా నెల్లూరు జిల్లా పరిషత్తు నాన్ బ్లాకు ప్రాంతాలలో ఉపాధ్యాయులను ఏ నిబంధనలు లేకుండానే అక్రమంగా బదిలీ చేసినందుకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా పొదిలి బ్లాక్ సమితి ప్రెసిడెంటు ఎన్నిక గత సంవత్సర అక్టోబరు నెల 4 వ తేదీ జరిగిన తర్వాత కూడా జిల్లా పరిషత్తువారు సమితి ప్రాంతంలో ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేసినందుకు.

The motions were negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

మాచర్ల బ్లాకులో, జాతీయ నీటి సరఫరా పారిశుధ్య పథకం క్రింద నుంచిన నీటి సప్లయి పథకం అనేక గ్రామాలలో సక్రమంగా పనిచేయక, ప్రజలను యిబ్బందులకు గురిచేస్తున్నందులకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Exteusion Service and Local Development Works by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో యింతవరకు ఒక బ్లాకు కూడా మంజూరు కాకుండ ప్రభుత్వము చేయుచున్న పక్షపాత విధానమును చర్చించుటకు.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నల్లగొండ జిల్లా పరిషత్తులో ఉద్యోగాలు సెలక్టు చేసే కమిటీలోకి ప్రతిపక్ష సభ్యులను తీసుకోకుండా, లేక ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండానే ఏకపక్ష నిర్ణయాలు చేస్తూ పరిపాలనా యంత్రాంగాన్ని తమ రాజకీయ స్వార్థానికి ఉపయోగించుచున్నందున.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు అప్పులు గాని లేక సబ్‌సిడీ బావుల మంజూరీ యివ్వటంలో పాలకవర్గం రాజకీయ పక్షపాతం చూపించుతున్నందున.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

సూర్యాపేట బ్లాకు సమితి అధ్యక్షులు సమితి కారును ఎక్కి తిరగడానికి ఉపయోగిస్తూ, ఒక సందర్భములో ఎక్కువమంది కార్యకర్తలు ఎక్కి కారును విరగగొట్టినా దీని విషయంలో జిల్లా పరిషత్తు ఎలాంటి చర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

సూర్యాపేట బ్లాకు సమితి అధ్యక్షులు రైతులకు తక్కావి దరఖాస్తులను ఆపుచేసి తాము అనుకున్న వారికే వారి దరఖాస్తులు తర్వాత వచ్చినా మొదలు మంజూరి యిచ్చినందున.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

రైతులకోసమనే పేరుతో నిత్యం కుమ్మరించబడుతున్న లక్షలాది అభివృద్ధి స్కీముల నిధులు కాంగ్రెసు నాయకుల పరం, భూస్వాముల పరం చేస్తున్నందుకు.

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

ప్రజాతంత్ర వికేంద్రీకరణ పేరుతో కాంగ్రెసుపార్టీ నాయకత్వము భూస్వాములు తమ ఆదాయ వనరులుగా అధికార సాధనాలుగా ఉపయోగించుకుంటున్న విషయం చర్చించుటకై.

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లాపరిషత్తువారు వెంకటగిరి హైస్కూలులో సైన్సు అసిస్టెంటుగా పనిచేస్తున్నవారు మెటర్నిటీలీవుమీద వుండగా ఆమె పుల్లీ క్వాలిఫైడ్ నివాసి అయివుండగా అట్టి పసిబిడ్డతల్లిని విద్యాసంవత్సరం మధ్యలో (1960-61) బిట్రగుంటకు ట్రాన్స్‌ఫర్ చేసి, ఫుల్లీక్వాలిఫైడ్ కాని టీచరును కావలినుండి వెంకటగిరికి మార్చుగా యీ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపినప్పటికి ఇంతవరకు ఆమెను వెంకటగిరికి మార్చని ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి అసమ్మతి తెలుపుటకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లాపరిషత్తువారు హయ్యర్ ఎలిమెంటరీస్కూలు హెడ్ మాష్టరుగారిని ఒక సింగిల్‌స్కూలు టీచరుగా శ్రీహరికూటవంటి అనారోగ్య ప్రదేశానికి ట్రాన్స్‌ఫర్ చేయగా ప్రభుత్వం అట్టి అక్రమాన్ని అరికట్టనందుకు.

The motions were negatived

Temporary Chairman : The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 5,34,19,300 under Demand No. XXXVI— Community Development Projects, National Extension Service and Local Development Works."

The motion was adopted and the grant made.

DEMAND No. XX—Agriculture Rs. 3,79,48,900

DEMAND No. XLI—Capital outlay on Schemes of Agricultural Improvement and Research - Rs. 44,38,000

**Sri N. Ramachandra Reddy :* Sir, with your permission, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 3,79,48,900 under Demand No. XX — Agriculture".

Sir, I also beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 44,38,000 under Demand No. XLI — Capital Outlay on Schemes of Agricultural Improvement and Research".

Temporary Chairman : Motions moved.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Agricultural demand కు సంబంధించి నంతవరకు వివరంగా తెలుగులో, ఇంగ్లీషులో రెండు notes ఇవ్వడం జరిగింది. దానిలో ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో సాధించిన వివరాలు మూడవ ప్రణాళికలో, అందులో 1961-62 వ సంవత్సరం ఏ పథకాలను ఏ రీతిగా పర్పాటు చేస్తున్నదీ వివరాలు ఆ భాషలోనే యివ్వడం జరిగింది. దానిపై గౌరవసభ్యులను చర్చ ప్రారంభించవలసిందిగా తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Rajagopal Naidu : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For introducing co-operative farming.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not finding out medicines to eradicate some kind of 'Peleruchettu' in the uplands of Chittoor and other districts.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not developing blast resistance varities in paddy.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not starting sugar-cane research station at Chittoor district.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

For not providing a power boring set at each Block in Famine effected areas so as to enable the peasants to deepen their irrigation wells.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

To criticise the failure of the Govt. for not keeping most of the tractors and the bulldozers in the State in order.

Temporary Chairman : Motions moved.

Sri G. Yellamanda Reddy : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

రాష్ట్రములో ఎరువులు తగినంత సప్లయి లేకపోవటము, కేంద్రము మనకు ఇస్తానన్న కోటా సక్రమంగా రాబట్టలేక పోయినందుకు, సప్లయి అయినంతవరకు కూడా సక్రమంగా పంపకము జరుగనందుకుగాను.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

రాష్ట్రములో పేద రైతాంగమునకు, వివిధ పద్దుల క్రింద ఇచ్చు అప్పు సౌకర్యములు సక్రమంగా అందనందుకు.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

బావులకిచ్చు సబ్సిడీలు కేవలం ధనికులకే లభించుటకు గాను పక్షపాతముగా కృషి జరుగుచున్నందుకు, ఇందువలన పేద రైతులకు న్యాయము జరుగనందుకు.

Temporary Chairman : Motions Moved.

Sri V. Visweswara Rao : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agiculture by Rs. 100

రాష్ట్రంలో ప్రభుత్వము అవసరమైన ఎరువులను సప్లయి చేయలేక పోయినందుకు, సప్లయిచేసిన మేరకు పంపకం సరిగా లేనందుకు, జాప్యమైనందుకు.

Temporary Chairman: Motions moved.

Sri M. Nagi Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

గ్రామాలలోని వ్యవసాయదారులకు ఎరువులు సప్లయి చేయుటలో ప్రభుత్వ ఉద్యోగుల పక్షపాతవైఖరి అవలంబించి డబ్బున్నవారికే ఎక్కువ బస్తాలు ఖరీదుకుగాని లేక తక్కావి అప్పుగాని యిచ్చి వారు అట్టి బస్తాలను చీకటి బజారులో అమ్ముతున్నా నిరోధించనందుకు.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

సూర్యాపేటలో అమోనియం బస్తాల దొంగవ్యాపారం చేయుటకు తీసు కెళ్ళే లారీలను పట్టుకొని వ్యవసాయ శాఖాధికారికి చూపించినా దానిపై ఏలాంటిచర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మూసిప్రాజెక్టు ఏరియాలోని రైతులకు 1950 లో నీరు అందిస్తామని చెప్పిన మేరకైనా అందించని కారణాన నదులు ఎండిపోయి పంటలు పండక బాధపడుచున్న రైతులకు అప్పులు యిచ్చుటలో వ్యవసాయశాఖ జాప్యము చేస్తున్నందున.

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మూసీప్రాజెక్టు ప్రాంతములో మెట్ట భూములను తరి భూములుగా మార్చుటకు ఎత్తుపల్లాలను చదును చేయుటకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు చౌక రేట్లతో బీదరైతులకు అందనందున రైతులు యిబ్బందిపడుచున్నారు.

Temporary Chairman : Motions moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

To impress upon the Govt. to start the Rural University atonce.

Temporary Chairman : Motion moved.

Sri M. Nagi Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by R.s 100

నల్లగొండజిల్లాలో వ్యవసాయకోత్పత్తి సగానికి సగం పడిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికీ ఇంకను కరువు నివారణ కార్యక్రమం ప్రభుత్వం పెద్దఎత్తున ప్రారంభించనందుకు—

Temporary Chairman : Motion moved.

Sri S. Vemayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

మన రాష్ట్రములో ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన ఏ చర్యను తీసుకోనందుకు.

Temporary Chairman: Motion moved.

Sri Dharmabhiksham : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,79,48,900 for Agriculture by Rs. 100

సూర్యాపేటలో వ్యవసాయ స్కూలు తెరచుటకై ప్రజలనుండి దొరికిన వ్యవసాయమును సద్వినియోగపరచ లేకుండా పోయినందులకు చర్చించుటనుగాను.

Temporary Chairman : Motion moved.

*శ్రీ ఎ. వెంకటరామరాజు (రాజోల్ - జనరల్): అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు యిచ్చినటువంటి report లో ఉన్న వివరాలన్నీ పూర్తిగా చదవడానికి అవకాశం లేకపోయినప్పటికీ budget ఉపన్యాసంలో వున్న కొన్ని ప్రధానమైన విషయాలను దృష్టిలో పెట్టుకొని రెండో ప్రణాళికా కాలంలో నిర్వహించిన కర్తవ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రధానమైన విషయాలను మనవిచేస్తున్నాను. వ్యవసాయశాఖకు సంబంధించినంతవరకు మన ప్రభుత్వం వారు ఇచ్చిన లెక్కలప్రకారం దాదాపు 3 కోట్ల ఎకరాలు ఉన్నదని అందులో 80 లక్షల ఎకరాలు ప్రస్తుతం సాగు అవుతున్నదని తెలుసుకుంటున్నాము. పరిపూర్ణమైన నీటివనరులతో 80 లక్షల ఎకరాలు సాగులో వున్నవని ప్రభుత్వం లెక్కలే తెలియజేస్తున్నవి. దరిమిలా పంపింగ్ స్కీమ్స్, ఫిల్టర్ పాయింట్స్ వగైరాల ద్వారా కొద్ది భాగాన్ని మాత్రమే వ్యవసాయంలోకి తీసుకురావడం జరిగింది. మొదటి ప్రణాళికలో, రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో అధి

కాహారోత్పత్తి క్రింద ఎన్నో లక్షల టన్నులు అదనంగా పండించాలని అనుకున్నాము. ఎంతవరకు పండించగలిగామో ఆ లెక్కలనుకూడ మంత్రిగారు ఇచ్చిన report లో తెలియజేయడం జరిగింది. రెండవ ప్రణాళికా కాలంలో మొదటి నాలుగు సంవత్సరాలలోను షుమారు

(Srimathi T. Lakshmi Kantamma in the Chair)

10 లక్షల టన్నులు మనం అదనంగా పండించాము. 16 లక్షలు షుమారుగా పండించాలని మనం target పెట్టుకొన్నాము అని వారి రిపోర్టులోనే తెలియజేయడం జరిగింది. 5 వ సంవత్సరంతో 5 లక్షల టన్నులు షుమారు పండించవలసి వచ్చినది. ప్రధానంగా అతివృష్టి, అనావృష్టి కారణాలచేత మనము పండించలేకపోయినాము అనికూడ వారి రిపోర్టులో తెలియజేశారు. రెండో ప్రణాళికా కాలంలో మొదటి నాలుగు సంవత్సరాలలోను ప్రతి సంవత్సరం షుమారు 2 లక్షల టన్నులు అదనంగా పండించాము. అనేది వారి యిచ్చిన రిపోర్టే తెలియజేస్తున్నది. మనకు వున్న నీటి వనరులను పరిపూర్ణంగా ఉపయోగించుకోవడం ద్వారా ప్రతి సంవత్సరము 2 లక్షల టన్నులకన్నా ఎక్కువ పండించేందుకు తగిన అవకాశాలు మనరాష్ట్రంలో వున్నాయా లేదా అనే విషయాన్ని మనం పరిశీలన చేసుకోవలసిన అవసరం వున్నదని గమనించాలి.

ముఖ్యముగా వ్యవసాయరాష్ట్రమైన మనకు నీటివనరులయొక్క అవశ్యకత ఎంతయినా ఉంది. వాటిని పెంచుకొనవలసిన, ఉన్నవాటిని సద్వినియోగము చేసుకొనవలసిన అవసరం ఉంది. చక్కని నీటివనరులు కలిగి కూడా మనము ఎందువలన ఇంత కొద్ది మొత్తమునే పండించగలిగాము? పూర్తి టార్ గెట్ ను ఎందుకు మనం మీట్ కాలేకపోయినాము? ఆ విషయం యీ రిపోర్టు చెప్పలేకపోయిందని నా అభిప్రాయం. మనం పండించిన పదిలక్షల టన్నుల ధాన్యంలో అదనంగా సాగులోనికి తీసుకువచ్చిన భూమి ద్వారా సాధించినదెంత? లేక, యిదివరకు సాగులోనున్న భూమిలోనే యిన్ టెన్సివ్ కల్టివేషన్ ద్వారా సాధించినదెంత? ఈ విషయం కూడా యీ రిపోర్టులో పొందుపరచడం జరగలేదు. నాకున్న అనుభంద్వారాను, రైతాంగం చెప్పే విషయాలనుబట్టి చూస్తే మనకున్న నీటివనరులను మనం సద్వినియోగం చేసుకోవడంలేదని విషయం స్పష్టమవుతుంది. అందువలననే మనం నిర్ణయించుకున్న టార్ గెట్ ను మీట్ కాలేకపోయినామని నా అభిప్రాయం. అదేవిధంగా మనం కేంద్రంనుండి ఇందుకు సంబంధించిన అధిక కోటాను పొందలేకపోవడం కూడా జరుగుతున్నది. అధికాహారోత్పత్తి చేయవలసినదిగా చెబుతున్న కేంద్రానికి యీ విషయాలన్నీ విపులంగా చెప్పడానికి మన వ్యవసాయ శాఖా

మాత్యులు జంకవలసిన పని ఎంతమాత్రం లేదని నేను మనవిజేస్తున్నాను. అధికాహారోత్పత్తికి మన రాష్ట్రం ఎంత కృషి చేయవలయునని కేంద్రం మన మీద భారం పెడుతున్నదో, దానిని సాధించుటకు అంత సౌకర్యము కూడ కలుగజేయవలసి యున్నది. ఈ విషయాన్ని మనం స్పష్టపరచవలసిన అవసరం కూడ ఎంతో ఉంది. ఉదాహరణకు నేను తూర్పుగోదావరి జిల్లా గురించి ఒక విషయం చెప్పగలను. డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తూర్పుగోదావరి జిల్లాకు 23 లక్షల టన్నులు యిస్తే ఆ జిల్లా అడిగే డిమాండును మీట్ కాగలమని చెప్పారు. కాని, గత సంవత్సరం 14 వేల 700 టన్నులు యిస్తే, యీ సంవత్సరం 13 వేల 200 టన్నులు మాత్రమే యివ్వగలిగారు. అంటే, మనం వేసుకున్న టార్గెట్ విషయ మటుంచి, గత సంవత్సరం యిచ్చినంతకూడ యీ సంవత్సరం యివ్వలేకపోయినామన్నమాట. ఇట్లా అయితే, మన మేవిధంగా అభివృద్ధిని సాధించగలం ? కనుక, కేంద్రంనుండి మనం సాధించగల అభివృద్ధికి దోహదంగా తగు సహాయం రావడంలేదని యీ సందర్భంలో మనవి జేయవలసి వుంది.

ఎరువులకు సంబంధించి మరొక విషయం కూడ మనవిజేయవలసివుంది. అది పంపక విధానంలో వున్న లోపాలనుగురించినది. ఇంతకుముందు ప్రణాళికా శాఖామాత్యులు తమ ప్రసంగములో జిల్లా పరిషత్తులు, సమితులు ప్రముఖమైన సంస్థలుగా నున్నవిగనుక వాటికి యీ పంపకపు బాధ్యతను యిస్తే బాగుంటుందని తాము భావిస్తున్నామన్నారు. వారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని, ఇందులోకూడ కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరముంది. వస్తున్న కొద్ది మొత్తంకూడ సరియైన విధముగా పంపకం రావడంలేదు. ఎంతో దుర్వినియోగమవుతున్నది. దానిని అదుపులోకి తీసుకురావలసిన అవసరమున్నది. ఇందులో వున్న ప్రధానమైన లోపముల గూర్చికూడ నేను యీ సందర్భములో రెండు విషయాలు మనవిచేస్తాను. పండించిన మొదటి దశలోనే 23, 24 రూపాయలకు పేద రైతాంగం అమ్ముకుంటున్నారు. కాని, వారు ఎరువులు పొందవలసి వచ్చినప్పుడు మాత్రం 80, 90 రూపాయల వరకు వుంటున్నదనే విషయాన్ని దృష్టిలోకి తీసుకోవాలి. దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యతీసుకోవాలి. ఆయా ప్రాంతాలలో నున్న కార్మిక కేంద్రములకు, పట్టణ ప్రజానీకమునకు డిపోలను ఏర్పాటుచేసి ఆహారధాన్యాలను అందించవలసిన అవసరం ప్రభుత్వంపై వున్నది; ఆ విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఎరువులను ఇచ్చే విధానములో ప్రస్తుతమున్న దానిని మార్చి, ధాన్యాన్ని సరియైన రేటుకు ప్రభుత్వానికి ఏ రైతు అయితే

ఇవ్వడానికి సంసిద్ధ మవుతాడో, అదే రేటుకు ఎరువులను ఇచ్చేపద్ధతి ప్రవేశ పెడితే సక్రమమైన పరిస్థితులు ఏర్పడతాయని మనవిచేస్తున్నాను. జనవరి, ఫిబ్రవరి నెలలలో నిర్బంధముగా ప్రొక్యూర్ మెంట్ చేయనవసరంలేదు. కాని, ఆ మాసాలలో మనం ఎరువులను ఇవ్వడంద్వారా పరిస్థితులను చక్కబరచిన వారమవుతాం. ఈ విషయాన్ని పరిశీలించాలి. ఎరువులను జిల్లాలకు కేటాయించ డంలో మరొక ప్రధానమైన విషయంకూడ గమనించాలి. మనకు సీజనల్ క్రాప్స్ వున్నవి. సంవత్సరానికి రెండు మూడు పంటలు పండే ప్రదేశాలున్నవి. తూర్పుగోదావరి జిల్లాకు 13 వేల 200 టన్నులు ఇస్తున్నారనుకోండి– ఆ కోటా పది ఇంస్టెంట్సుగా ఇస్తున్నారు. దీనిని 25 బ్లాక్సులో పంపకం చేస్తున్నాము. ఈ బ్లాక్సు 30, 40 గ్రామాలకు దీనిని పంపకం చేస్తాయి. అది రైతుకు వెళ్ళేప్పటికి, ఎకరానికి 15, 20 పౌన్లకు మించడం లేదు. అది అప్పుడు ఎందుకు కొరగాని పరిస్థితి ఏర్పడుతున్నది. అందువలన ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ మాసాలలో పంటలు వుంటున్నవో దృష్టిలోకి తీసుకుని, కోటాను జిల్లాలకు పంపించి జాగ్రత్తచేసి వుంచితే బాగుంటుంది. ఇందులో ఇంకో విషయంకూడ ఉంది. వరి పండించే ప్రాంతాలు రాష్ట్రం మొత్తమ్మీద ఒకేసారి డిమాండు అడిగే పరిస్థితి వుంది. అది ఏ విధంగా పరిష్కరించడమనికూడ మంత్రిగారు అడగవచ్చును. అందుకు నేను ఉదాహరణ పూర్వకంగా చెబుతాను. మార్చి నెలలో సెకండ్ క్రాప్ సీజన్ అయిపోయింది. మార్చి, ఏప్రిల్, మే ఈ మూడు నెలలో వచ్చే కోటాను తమ బరువును దించుకునే నిమిత్తం డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జిల్లాలకు పంపించే యడం, వారు సమితులకు పంపించేయడం, ఆ విధంగా అది దుర్వినియోగం అయిపోవడం జరుగుతున్నది. అందువలన ఫిబ్రవరి తరువాత వచ్చే సరుకు నంతటిని జిల్లా కేంద్రములలోగాని, మార్కెటింగ్ సొసైటీలలో గాని దానిని అపుచెయ్యాలని నా మనవి. తరువాత, మే అఖరు వారంలో అది పంపకం జరగాలి. అప్పుడది సరాసరి పంటకు అందే అవకాశముంది. ఆ విధంగా దానిని సద్వినియోగం చేయవలసిందిగా మనవిజేస్తున్నాను.

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిస్తున్న లెక్కల ప్రకారము దాదాపు 45 లక్షల ఎకరాల భూమి, వ్యవసాయమునకు లాయకి అయినది. ప్రభుత్వం చేతిలో వున్నట్లు తెలుస్తున్నది. ఈ భూమిని వెంటనే సాగులోకి తీసుకురావ డానికిగాను పథకం వేయడములో ద్వితీయ ప్రణాళికా కాలములో ఫెయిల్ అయినామని మంత్రిగారు ఈ సమయంలో నొక్కి చెప్పాలని మనవిజేస్తున్నాను. ఎందుకు ఫెయిల్ అయినామో మనం పరిశీలించవచ్చు. అయిదు ఎకరాల చొప్పున దీనిని తొమ్మిది లక్షల కుటుంబాలకు యిచ్చి వుండేవారము. ఆ విధంగా

సాగులోనికి తీసుకవచ్చి వుండేవారము. ఆ విధంగా వారికి గ్రాసం చూపించి వుండేవారం. కాని, దానికి సంబంధించి సరియైన వివరం యీ రిపోర్టులో లేదని మనవిచేస్తున్నాను.

వ్యవసాయ యంత్రాలకు సంబంధించి ఒక విషయం చెప్పవలసి వుంది. వ్యవసాయ డిపార్టుమెంటు ద్వారా బుల్‌డోజర్లు, మొదలగు యంత్రాలను రైతులకు అందజేయుటకు ప్రయత్నించారు. తూర్పుగోదావరి జిల్లాలో మూడు బుల్‌డోజర్లు వున్నాయి. రెండు సంవత్సరాలలో ఒక బుల్‌డోజర్ మాత్రమే పని చేసింది. ఇప్పటికి మూడు దఫాలు ఆ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం కూడ జరిగింది. సంవత్సరానికి నూరు రోజులు పనిచేసిన యంత్రం ఏదీ లేదు. వాటి ఉపయోగం ఏమాత్రం పొందలేకపోవడం జరుగుతున్నది. కాని, మనకిన్ని బుల్‌డోజర్లున్నాయి అని సంఖ్య చెప్పుకోడానికి మాత్రం ఇవి ఉపయోగపడుతున్నాయి. వాటిని ఏ మాత్రం వినియోగించుకొనడానికి ప్రయత్నించడం లేదని యీ సందర్భంలో మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత ఎరువుల అప్పులకు సంబంధించిన సమస్యఉంది. జిల్లాపరిషత్తుల స్థాయిలో స్టాండింగ్ కమిటీలలో తీవ్రమైన చర్చలు జరిగాయి. అది మంత్రిగారి దృష్టికి వచ్చిఉండలేదు. ఆ విషయం తమదృష్టికి తెస్తున్నాను. ఎరువుల కోటా జిల్లాలోనికి వచ్చినపుడు అగ్రికల్చరు డిపార్టుమెంటునుంచి ఎరువులలోన్సు శాన్‌క్షన్ అయివచ్చేవరకు అపుచేయించి వుంచే పద్ధతివల్ల చాలా అనర్థాలు జరుగుతున్నాయి. ఎరువులను మనం కంట్రోలు రేట్సుకు ఇస్తున్నా, అందుకు మనం లోన్సు ఇస్తున్నా, రైతులు cash కు కూడా కొని ఎరువులను ఉపయోగించు కుంటూనే ఉన్నారు. లోన్సు శాన్‌క్షనై వచ్చేవరకు ఎరువులను cash కు కూడా అమ్మకుండా అపుచేయాలనే పద్ధతివల్ల లోన్స్ రావడంలో ఆలస్యం కావడం, తీరావచ్చి ఎరువును తీసుకోబోయేసరికి సీజన్ దాటిపోయే పరిస్థితులు అనేకసందర్భాలలో కలుగుతున్నాయి. లోన్స్ వచ్చే సందర్భాలలో ముందుగా కూడా ఇవ్వవచ్చుననే సలహా ఉండాలని మనవిచేస్తున్నాను. లోన్స్‌కు సంబంధించి ఆ డబ్బును అమోనియా సల్ఫేటువంటి manure కొనడానికిమాత్రమే ఉపయోగించాలని కన్‌డిషన్ పెట్టడం పొరపాటు అని అభిప్రాయపడుతున్నాను. వేరుశెనగపిండి, ఆముదపుపిండి, సూపర్‌వంటి వాటిని కూడా విపరీతంగా రైతులు వాడుతున్నారు కాబట్టి అందుకుకూడా ఉపయోగించే వీలు ఉండాలి. గోదావరి డెల్టాలో ఈ సంవత్సరం సెకండ్ క్రాపుకు అధికంగా ప్యారీకంపెనీ, షావాలిస్ కంపెనీవారి సూపర్‌ను వేయకుండా ఒక్క ఎకరం ఊడ్పులేదని తెలుస్తోంది. వీటినన్నింటిని కొనడానికి కూడా లోన్ ఉపయోగించేటట్లు ఉండా

అని ఒక రసాయనిక ఎరువులు మాత్రమే కొనాలనే కన్‌డిషన్ పెట్టనక్కర లేదని అభిప్రాయ పడుతున్నాను. సోవియట్ యూనియన్ వారి సహాయంతో ప్రోత్సాహంతో ఒక యూనిట్ సోవ్‌ఘర్‌లో ఒక పద్ధతిని ప్రవేశపెట్టి వ్యవసాయంలో ఎంత ఫలసాయం తీయగలుగుతామో చూడడానికి ఒక మోడల్ క్షేత్రం పెడుతున్నట్లు పత్రికలలో వచ్చింది. ప్రభుత్వం చేతులలో బ్రహ్మాండమైన సేరీ లున్నాయి. వ్యవసాయానికి మూలంగా ఉన్న ఆంధ్రదేశంలో అటువంటి experimental క్షేత్రం ఎందుకు ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేయలేదో నాకు అర్థం కావడంలేదు. ఆంధ్రదేశంలోని రైతాంగానికి ప్రోత్సాహకరంగా ఉండే ఈ పద్ధతిని అనుసరించడానికి మంత్రిగారు ఎందుకు పూనుకొనలేదో అర్థంకావడంలేదు. ఇక తెగుళ్ళకు సంబంధించిన విషయం ఉంది. క్రొత్తరకాలైన తెగుళ్ళు వ్యవసాయంలో వస్తున్నాయి. అందుకు అనేక రకాలైన కారణాలు చెబుతున్నారు. ఇదివరకు వ్యవసాయానికి ఎప్పుడూ రాని తెగుళ్ళు ఈనాడు వస్తున్నాయి. రైతాంగ అభిప్రాయం ప్రకారం ఎరువులు విపరీతంగా వాడడం కారణం. వచ్చే తెగుళ్ళలోను మార్పులు వస్తున్నాయి. వాటిని నూతనమైన మందులకు ప్రభుత్వం experiments చేయడం జరిగింది. వాటిని వాడకంలోనికి తీసుకురావడం జరిగింది. అందుకు మనం సంతోషించవలసినదే. కాని ఆ మందులు సకాలంలో అందకపోవడం ప్రధానమైన లోపం అని మంత్రిగారు గ్రహించాలి. ఏ ఏ సీజన్‌లో ఏ ప్రాంతాలకు పంటలకు తెగుళ్ళు వస్తాయో మంత్రిగారు దృష్టిలోపెట్టుకొని వాటికి కావలసిన మందులకు అడ్వాన్సుగానే జిల్లాకేంద్రాలలో నుంచి సమితి area నుంచి మందులు కావాలని టెలిగ్రాం వచ్చిన వెంటనే సమితి కేంద్రాలకు పంపేటట్లు ఏర్పాట్లుచేస్తేనే ఈ మందుల ఉపయోగం ఉంటుందితప్ప అక్కడ రోగంరావడం, దానిని తెలియ చేయటానికి అధికారులకు కొంతకాలం పట్టడం, రాష్ట్రకేంద్రానికి సమాచారానికి తెలిసిన తరువాత ఎప్పుడో మందుకు పంపితే మందువచ్చేసరికి చేను తుడిచిపెట్టుకు పోతుంది. అందుచేత జిల్లా కేంద్రాలలో ఆయా ప్రాంతాలలో గత నాలుగైదు సంవత్సరాలుగా ఏ ఏ తెగుళ్ళు వస్తున్నది దృష్టిలోపెట్టుకొని మందులను కేంద్రీకరించాలి. విత్తనాలు, seed farms కు సంబంధించి జిల్లాపరిషత్తు స్థాయిలో జరిగిన సెమినార్సులో వివరణతోకూడిన చర్చలుజరిగాయి. దానిపై రికమండేషన్సు, అభిప్రాయాలు రాష్ట్రప్రభుత్వానికి పంపారు. మంత్రిగారికి చేరినదో లేదో తెలియదు. తూర్పుగోదావరి జిల్లానుంచి చాలా వివరంగా పంపించడము జరిగింది. Farm seed కు seed farm కు మధ్య ఒక అఘాతం ఉంది. మా తూర్పుగోదావరి జిల్లాలో ఒక seed farm ఉంది. రైతాంగానికి ఒక ఎకరానికి కావలసిన farm seed ను పంపుతామని వారు అన్నారు,

తరువాత seed farm తయారైన తరువాత అతనే అట్టేపెట్టుకోడం కాని, ఇతర రైతాంగానికి పంపుకోవడము కాని చేయవచ్చునని ఈ రకముగా farm seed నుంచి seed farm తయారవడంలో ప్రోత్సాహం కల్పిస్తున్న మాట నిజమే. దీనిని సేకరించడంలో తీవ్రమైన అజాగ్రత్త జరగడంవల్ల విపరీతమైన వ్యతిరేకత, నిస్పృహ రైతాంగంలో వస్తున్నది. కొందరు రైతులు seed farm ను తయారుచేయడంలో లోపం జరిగినపుడు-విత్తనం తడిసినా దానినే అట్టేపెట్టినపుడు-దానినే తీసుకువెళ్ళి రైతాంగానికి ఇవ్వడం, ఒక మొక్క కూడ మొలవకపోవడం, నారుమళ్లు నాశనం కావడం, సీజన్ చేయి జారిపోవడం వాటితో రైతాంగానికి అపనమ్మకం ఏర్పడుతోంది. రైతు రెండు ఎకరాలలో ఎరువులు, విత్తనాలు వేసుకున్నతరువాత నారుమళ్లు నాశనమైనాయంటే ఎకరానికి రు. 400 లు చొప్పున నష్టపరిహారం ప్రభుత్వంనుంచి పుచ్చుకోమనే రీతిగా రైతులలో తీవ్రమైన వ్యతిరేకత వస్తున్నదని మనం గుర్తుంచుకోవాలి. సీజన్ చేయి జారిపోయిన తరువాత బంగారం ఇచ్చినా రైతుకు ఉపయోగం లేదు. విత్తనాల విషయంలో ఇంకా ఎక్కువ శ్రద్ధను ప్రభుత్వం తీసుకోవాలి. ప్రభుత్వం నుంచి విత్తనాలు తెచ్చుకునేదానికంటే గోతిలో దొరికిన విత్తనాలు ఏరుకోవడం మంచిదనే రీతిగా కట్టుకథలుగా ఉన్నది. ఈ విత్తనాల వ్యవహారం, ఈ విత్తనాల విషయంలో చేస్తున్న లోటును మంత్రిగారు తీవ్రంగా గమనంలోనికి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంపై పరిషత్తు లెవెలులో చర్చించి సలహాలు ఇచ్చాము. వాటిని పరిశీలించాలని కోరుతున్నాను. అగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటరు తన పూచీమీద ఒక రైతుకు విత్తనాలు అందచేసాడో, ఆ విత్తనాలు సరిగా లేకపోతే ఆ డిమాన్‌స్ట్రేటరుకు punishment విధించడం సూక్ష్మమైనమార్గం, సాధ్యమైనమార్గం. దానిని సర్దుబాటు చేయకపోతే రైతాంగానికి మనం ఇచ్చే మంచి విత్తనాలు లేకుండా పోతాయి. మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో విత్తనాలు జాగ్రత్త చేయడానికి గొడవున్సు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెట్టప్రాంతాలలో అనుభవం నాకు లేదు. కాని మాగాణిప్రాంతాలలో వడ్లు సంబంధించినంతవరకు సిమెంటు కొట్లలో విత్తనాలను జాగ్రత్త పెడితే మొక్క మొలవదు అని. శాస్త్రరీత్యా ఏమో కాని, నాలుగైదు తరాలనుంచి మా తాతల తండ్రులకాలంనుంచి చెబుతున్న విషయం. విత్తనాలకోసమని ఈ కొట్లుకడుతున్నామని అంటున్నాము, అనుభవంబట్టి వీటిలో పెట్టిన విత్తనం మొలవదని అంటున్నారు. అందుకే రైతాంగం గడ్డిలోపెట్టి వేరే మడికట్టి జాగ్రత్త పెడుతున్నారు. గింజకు మూడు మొక్కలు వస్తాయని చెబుతున్నారు. అందుచేత మనం అనుసరిస్తున్న godown system ఉపయోగమైనదేనా ? ఈ విషయమై తగిన పరిశోధన జరప

కుండా వేలాది రూపాయలు ఖర్చుచేసి కొట్లు కట్టడం గురించి తిరిగి పరిశీలించవలసి ఉన్నది. కొబ్బరి పరిశోధనా కార్యక్రమాల గురించి ఈ మధ్యనే నాలుగైదు మాసాలకు పూర్వం పంపిన రెండవ ప్రణాళిక targets కు సంబంధించిన రిపోర్టులో 1959-60 లో అంబాజీపేటలో కొబ్బరి పరిశోధనా కేంద్రం పెట్టారని ఉంది. ఆ మధ్యనే నేను ఆ ఉద్యోగిని కలుసుకోవడం జరిగింది. వారు పరిశోధించిన ఒక చిన్నవిషయం చెబితే ఆశ్చర్యం కలుగుతుంది. చాలా మంచివిషయము. కాని ప్రజానీకానికి అందుబాటు కాలేదు. ఎన్నిచెట్లమీద ప్రయోగించారో తెలియడంలేదు. మాప్రాంతంలో కొబ్బరిచెట్లు 60, 70కాయలతో బైటకు వస్తాయి, అన్నీ నీరు చాల్పవు. కొన్ని రాలిపోయి 15, 20 మిగులుతాయి. ఎందుచేతనంటే వాటికి కావలసిన పుష్టాది అందడంలో లోపం జరుగుతుంది. అందుకు ఒక నయాపైస ఖరీదుతో ఒక కృత్రిమమైన దానిని తయారు చేశారు. దానితో 70, 80 కాయలకు నీరు నిలబడ్డానికి వీలవుతుందని ఒక మంచి విషయం చెప్పారు. ఎంతమంది రైతాంగానికిచ్చి పరిశోధన చేయించారు, పరిశోధన చేస్తున్న వాటిలో ఎంతవరకు ఉపయోగించారంటే దానిగురించి మాత్రం సమాధానం రాలేదు. ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరితోటలలో మొదట తయారైన కాయలలో కొన్ని లక్షలకాయలు కొన్నివేలసంఖ్యకు తగ్గిపోతోంది, అందుచేత యిలాంటిమందే కనుక ఉంటే తయారుచేసి మొత్తం రైతాంగానికి అందిస్తే ఎకరానికి ఈనాడు కాస్తున్న నాలుగువేలకాయలు బదులు ఎకరానికి 15000 కాయలు కాస్తాయి. పరిశోధనల ఫలితాల్ని వినియోగిస్తే వేస్టును తగ్గించి ఇప్పటికంటె మూడురెట్లు ఆదాయం పెంచుకోవచ్చును. ఆ విధముగా జాతీయాదాయం పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. ఇక బీడితోటలకు సంబంధించి తిమ్మారెడ్డిగారున్నప్పటినుంచి కేంద్రంనుంచి ప్రోత్సాహం వస్తోందని, ఫారెన్ ఎక్స్ఛేంజి సంపాదించగల పంట అనీ ఎందుకూ పనికిరాని భూమిలో కూడ పండుతుందనీ తర్జనభర్జనలు జరిగి లోన్సు యిస్తున్నామన్నారు. రెండవప్రణాళిక కాలంలో ఎన్నితోటలు బ్రతికాయో, ఎంతవరకు ఫలసాయం వచ్చిందో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఎన్ని మంజూరైనవో ఏమీ అర్థం కాలేదు. ప్రభుత్వ యాజమాన్యమున అక్కడక్కడ జీడితోటలు పెంచడానికి ప్రయత్నం చేసినట్లుగా తోస్తున్నది. అదికూడా ఎంతవరకు ఫలప్రదం అయినదో నాకు అర్థంకాలేదు. వచ్చిన ఇన్‌ఫర్మేషనుకూడా లేదు. మన రాష్ట్రంలో ఆహారాన్ని అధికంగా పండించాలని ప్రయత్నంచేసే సందర్భంలో గత నాలుగైదు సంవత్సరాలలో పెద్ద ఎత్తున రైతాంగంలో ఒక పోటీ ప్రవేశించింది. ప్రక్కరైతు

ఎక్కువ పండిస్తే వెనువెంటనే ఎరువువేసి ఎక్కువ కృషిచేసి ఎక్కువ పండించడానికి రైతు పోటీ పడుతున్నాడు. ఆ పోటీని యినుమడింపచేయడానికి ఉన్న అవకాశం యేమిటో పరిశీలించవలసిన అవసరం ఉంది. పశ్చిమగోదావరిజిల్లాలో ఒక మోడల్ ఫారంను ప్రవేశపెట్టారని తెలియజేస్తున్నాను. ఇప్పటికప్పుడే చాల ప్రాథమికదశలోనే దానిలో వేస్టు ప్రారంభమైనదని కట్టుకథలుగా వినిపిస్తోంది. పశ్చిమ గోదావరిలోని భూములన్నీ మంచివి అనుకోకూడదు. మాస్టరు ప్లానులోని ప్రధానమైన విషయమే అనుమానాస్పదముగా తయారైనదని గమనించవలసి ఉంది. గ్రామాలను విభజించడంలో బాగా ఉండేవి, నీటివనరులు కలవి, పంటలు చాల త్వరగా యివ్వగలిగిన పరిస్థితులు ఉండగా గ్రామాలు కేటాయించడంలో పొరపాట్లు జరుగుతున్నట్లు వినిపిస్తోంది. వాటిని మార్పు చేయాలి. మాస్టరు ప్లానుద్వారా ముందు కార్యక్రమం జరగవలసి ఉంది కనుక మాస్టరుప్లాను విజయవంతం అయ్యేటట్లు లోపాలు సవరించుకోవాలి. అంతేగాని మాస్టరు ప్లాను కూడా ఫేలయినదని అనిపించుకోకూడదు. ప్రధానమైన లోపాలను సవరించి ముందుకు తీసుకుపోవాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ఇ. అయ్యపురెడ్డి(నందికొట్కూరు–జనరల్): అధ్యక్షా, డిమాండును బలపరుస్తూ, ఉపన్యాసం చేయకుండా అంశాలను మాత్రం సంక్షిప్తంగా చెబుతాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏ ఏ పద్దుల క్రింద ఎంత లుప్తం అయిపోయిందో మంత్రిగారు దీనిలో చూపించలేదు. ఆవిధంగా చూపించిఉంటే నిజమైన స్వరూపం బయటపడేది. వాస్తవానికి చాల మొత్తం లుప్తంఅయినదని నాకు తెలుసును. ఆ వివరాలు చెప్పడానికి వీలులేదు. వ్యవసాయ కళాశాలలను గురించి చెబుతూ బాపట్లలోను, రాజేంద్రనగర్‌లోనూ రెండున్నాయని చెప్పారు. ఇంక తృతీయ పంచవర్ష ప్రణాళికలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాలను ఏర్పాటుచేసుకున్నప్పటికీ కేవలం ప్రభుత్వానికి కావలసిన ప్రభుత్వోద్యోగుల సంఖ్యకూడా యీ మూడు కళాశాలలు ఉత్పన్నంచేయలేవని చెప్పారు. అది వాస్తవమే. దేశం ముందుకు పోవాలంటే ప్రతిఒక్క గ్రామంలో కూడా వ్యవసాయాన్ని రివల్యూషనైజ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. దేశంలో దౌర్భాగ్య పరిస్థితి యేమంటే S.S.L.C. పాసై, P.U.C. ఫేలై గ్రామానికి వచ్చినవానికి ఎప్పుడు ఎరువువేయాలో, ఎప్పుడు పంటపండించాలో, ఆయిల్ ఇంజన్ చెడిపోతే ఎలా రిపేరుచేయాలో, సల్ఫేటు అంటే యేమిటో, యూరియా అంటే యేమిటో, అమ్మోనియా అంటే యేమిటో, పైరులకు వచ్చే వ్యాధులను నిర్మూలించడం ఎలాగో తెలియదు. అసలు నేను యింతవరకు

వచ్చినా, నా తోటలో చిక్కుడుపాదులకు వచ్చే వ్యాధిని ఎలా నివారించాలి అనే ఫండమెంటల్ బేసిక్ అగ్రికల్చరల్ నాలెడ్జి లేదు. కంపల్సరీ ఎడ్యుకేషన్ శాసనం చేశాము. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. S.S.L.C. పాసై P.U.C. ఫేలై గ్రామానికి వచ్చే నిరుద్యోగి అగ్రికల్చరల్ సెక్టారులో యేవిధముగా ఉపయోగిస్తాడనేది ఆలోచించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అగ్రికల్చరల్ మినిస్టరుగారు ప్రవేశం చేసుకుని, S.S.L.C. పాసయే లోపల కెమిస్ట్రీ, ఫిజిక్సు, జాగ్రఫీ ఎన్నో పనికిమాలిన చదువు నెత్తిమీద రుద్దుతున్నాం. వాటితో పాటు బేసిక్ ఫండమెంటల్ అగ్రికల్చరల్ నాలెడ్జి కలుగజేయాలి. మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయం అనే సబ్జెక్టు IV ఫారం నుంచి VI వరకు పెట్టి, ఏ విధమైన ఎరువులు వాడాలి, ఏ శీతోష్ణ పరిస్థితులలో ఏ పంటలు పండుతాయి మున్నగు నాలెడ్జిని ఇంపార్ట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అది చేసేటంతవరకు సమ్మర్ స్కూల్స్ ఆఫ్ అగ్రికల్చర్ చాలా అవసరం. ఎమ్మిగనూరు గ్రామంలో రైతుల కుమారులకు పంపుసెట్ల వినియోగాన్ని, ఎరువుల వినియోగాన్ని అగ్రికల్చర్ స్కూలు పెట్టి నేర్పిస్తామని చెప్పారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. మన గ్రామాలలో గ్రామానికి కనీసం ఒక యువకుడైనా వ్యవసాయజ్ఞానం తెలిసినవాడు కావాలంటే ప్రతి జిల్లా కేంద్రంలో సమ్మర్ కాలేజి ఆఫ్ అగ్రికల్చర్ పెట్టాలి.

"Atleast for 6 months, 3 months or 4 months, wherein all these boys will be taught and the youth will be taught and all those who are interested in agriculture will be taught as to how to raise a garden, how to run a pump set, what are the uses of these manures."

ఇవన్నీ చెప్పడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

Fertilisers యొక్క సరఫరా ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో చెప్పాలంటే అవకాశములేదని అనుకొంటాను. నాగార్జునసాగర్ ప్రాజక్టు కడుతున్నారు. దాని ఉపయోగములేదని అనను. ఆ ప్రాజెక్టుకంటె first problem fertilisers అని గుర్తు వుంచుకోవాలని కోరుతున్నాను. ఈదినము సమితి లెవెల్‌లోను, జిల్లా పరిషత్తు లెవెల్‌లోను రాజకీయాలు అంతా ఈ fertilisers distribution పైన ఆధారపడివున్నవి. రాష్ట్ర రాజకీయాలను కూడ తలక్రిందులుచేసే విషమపరిస్థితి ఏర్పడుతోందని చెప్పడానికి ఏమీ సందేహంలేదు. నాగార్జునసాగర్ ప్రాజక్టునంబరు వన్‌ప్రోబ్లమ్ అనుకోకుండా fertiliser factories for the State నంబరు వన్‌ప్రోబ్లమ్ అని consider చేసేటంతవరకు దీనిని solve చేయలేము అని మనవిచేస్తున్నాను. కొత్తగూడె

ములో ఒక ఫ్యాక్టరీని విశాఖపట్టణంలో ఒక ఫ్యాక్టరీని పెట్టడానికి తలపెట్టు కొన్నాము అని అంటున్నారు. ఆ factories ఎప్పుడు కట్టించడం అవుతుంది ఎప్పటికి అవి ఉత్పత్తి చేయగలవు అనే విషయాలు ఏమాత్రము సూచన చేయ లేదు. ద్వితీయ ప్రణాళిక ముగిసేటప్పటికి ఆంధ్రదేశములో 2 fertiliser factories అయినా లేకపోవడం చాల శోచనీయము. ఇప్పుడయినా మంత్రి గారు దీనిని గురించి 3 సంవత్సరములోపల production లోకి వచ్చేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కొత్తగూడెం, విశాఖపట్నం ఫ్యాక్టరీలు ఆంధ్రదేశపు ఎరువులకొరతను తీరుస్తాయని అనుకోను. బెజవాడలో ఇంకొకటి, రాయలసీమ ప్రాంతములో ఒకటి ప్రత్యేకముగా ఏర్పాటుచేయాలి. కే. సి. కెనాల్ క్రింద, తుంగభద్ర లోలెవెల్ కెనాల్ క్రిందవున్న రైతుల పరిస్థితి చూస్తున్నాము. ఒక్కొక్కడికి 10, 20 ఎకరాలు ఆయకట్టు తీసుకొనివచ్చారు. పన్నులు వేస్తున్నారు. 10 సెంట్లు భూమిలో కూడ ఎరువులు వేసుకొనే దానికి వారికి తాహతు లేదు. ఎక్కడనుంచి ఎరువులు తీసుకొని రాగలడు? వారికి వున్న మూడు మూరల భూమిలో ఒక పశువు కూడ కట్టు కొనేదానికి వీలులేదు. గ్రామము బయట పశువులు కట్టుకొనే దానికి అధి కారము లేదు. నూటికి 90 గ్రామాలలో ఏరైతు కూడ 10, 20 పశువుల కంటె ఎక్కువ పశువులను పెట్టుకొనేదానికి అనుకూలమైన పరిస్థితులు లేవు. ఎరువు పెంచు, ఎరువు పెంచు అని ఉద్బోధిస్తే ఏ విధముగా వీలవుతుందో మంత్రిగారు ఆలోచించాలి. మన గ్రామాలలో పశుసంపదలను అభివృద్ధి చేసేదానికి ఏ మాత్రము వీలులేదు. గ్రామాలలో పశువును పెంచుకొనే దానికి తగిన వసతి వుందా లేదా అని ఆలోచించాలి. 50 ఎకరాలు లేక 100 ఎకరాలు భూమి వుండి ఒక అర్ధ ఎకరము లేక ఒక ఎకరం కళ్ళంవున్న రైతు అయితే ఒంగోలు ఎద్దులను breed చేయగలడు. రకరకములయిన ఆవులను తయారు చేయగలడు. వున్న కొంపలలో మనుష్యులు వుండే దానికే వీలులేని పరిస్థితులలో ఒంగోలు బుల్సు కాదుకదా ఏ Bull ను కూడ breed చేయలేదు. అందువల్ల Chemical manures ను వాడక తప్పదు. సహజమైన ఎరువులు ఇప్పుడు కాదుకదా ఇంకొక దశాబ్దమయినప్పటికి సాధించుకోలేము. Agricultural implements విషయములో research చేస్తున్నామని చెప్పారు. Plough గురించి research చేశామని చెపుతున్నారు. కాని basic గా వున్న రెండు ఎద్దులబండి గురించి research చేయడం లేదేమోనని మంత్రిగారికి సవాలు చేస్తున్నాను. ప్రతి రైతుకు సాధారణముగా బండి వుంటుంది. కృత యుగము లోనో, త్రేతాయుగంలోనో, తయారుచేసిన బండిని ఆటంబాంబుల యుగము వచ్చినప్పటికి, ఎన్ని ప్లాన్సు వేసినప్పటికి సులభముగా, సుకరముగా, సునాయా

సముగా వుండేదానికి ప్రయత్నము చేయలేదు. దీనిని గురించి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఒక అగ్రికల్చర్ కళాశాలను తిరుపతిలో ఏర్పాటు చేస్తున్నాము అంటున్నారు. తిరుపతి అన్ని విధాల సౌకర్యముగా వుంటుందని అనుకొంటున్నారు. కాని అది రాయలసీమ ప్రాంతములో ఒక మూలగా వుంటుంది. నంద్యాలలోనో, కడప జిల్లాలోని ప్రొద్దుటూరులోనో, కె. సి. కెనాల్ ఏరియా క్రిందనో ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

(The House then adjourned to meet again at 8.30 a. m. on Tuesday, the 14th March, 1961).

అనుబంధం

వ్యవసాయం డిమాండు

1961 – 62

శ్రీ నూకల రామచంద్రారెడ్డి

సభాపతి మహాశయా !

1961-62 బడ్జెటు అంచనాలలో 'వ్యవసాయపు రెవిన్యూ అకౌంటు క్రింద డిమాండు XX క్రింద వెరశి రు. 3,79,48,900-ల డిమాండున్ను, డిమాండు XLI క్రింద రు. 44,38,000- ల డిమాండున్ను చేయబడినవి.

ఈ 1961-62 వ సంవత్సరపు బడ్జెటుతో మూడవ పంచవర్ష ప్రణాళిక ఆరంభ మవుతున్నది. మూడవ ప్రణాళిక ముఖ్యోద్దేశాలు మన మూల పరిశ్రమలలోను, వ్యవసాయోత్పత్తిలోను, గ్రామీణాభివృద్ధిలోను భావి ప్రగతి గట్టి పునాది వేసి స్వయంసమర్థమూ, స్వయం వర్ధకమూ అగు ఆర్థిక వ్యవస్థకు దారి యేర్పరచడం అని భారత రాష్ట్రపతి వివరించారు. కాబట్టి మూడవ ప్రణాళికను సాంద్రాభివృద్ధిలో అతి ముఖ్యమైన దశగా భావిస్తున్నారు. ఈ దశలోనే మన దేశ ఆర్థికవ్యవస్థ పురోగమనాన్ని సాధించగలగాలి. మూడవ ప్రణాళికలోని ముఖ్య అంశాలలో ఆహారధాన్యాలలో స్వయంసమృద్ధతను సాధించడమున్ను, దినదినాభివృద్ధి చెందుతున్న పరిశ్రమలకు ఎగుమతులకు సరిపోవునంతగా వ్యవసాయోత్పత్తిని వృద్ధి చేయడమున్ను ఒక అంశంగా వుండాలని ఈ సందర్భంలో ఒక సూచన చేయబడింది. కాబట్టి అభివృద్ధి పథకంలో వ్యవసాయానికి ముఖ్యమైన స్థానం వుంది. ముఖ్యంగా వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ రాజ్యంలో మరీని.

"ప్రతి పంచవర్ష ప్రణాళిక కూడా గతానికి నిర్ధారణ, భవిష్యత్తుకు హెచ్చరిక వంటిది" అని ప్రణాళికా సంఘంవారు అన్నారు. అది నిజమే. కాగా, మొదటి రెండు ప్రణాళికలలోను సాధించిన విజయాలను సమీక్షించుకుంటే మూడవ ప్రణాళికలో మరింత కృతనిశ్చయంతో కృషి చేయడానికి కావలసిన పూర్వరంగం లభిస్తుంది. ఆంధ్రప్రదేశంలో సాగు చేయబడిన భూమి వైశాల్యంలో క్రమాభివృద్ధి కనిపిస్తుంది. 1951-52 లో సాగు చేయబడిన భూమియొక్క భౌగోళిక వైశాల్యం 38% వుండగా అది పెరిగి 1959-60 లో 43.1% అయింది. దానితోబాటే, అధిక వ్యవసాయోత్పత్తి ఉద్యమం ఫలితంగా ప్రతి ఎకరా పంటలోకూడా తగు పెరుగుదల జరిగింది. ఉదాహరణకు, వరి ధాన్యం 1951-52 లో ఎకర మొక్కింటికి 941 పౌనులు పండితే 1958-59 లో

ఆ పంట 1,116 పౌనులవరకు పెరిగింది. అలాగే జొన్నపంటకూడా ఎకరానికి 308 పౌనులనుండి 492 పౌనులకు, రాగిపంట 629 పౌనులనుండి 823 పౌనుల వరకు పెరిగింది. ఈ విస్తృత, సాంద్ర చర్యలు రెండింటి ద్వారా ఆహారోత్పత్తిలో సాధించిన విజయాల ఫలితంగా 1951-'52 లో ఆహార ధాన్యాలలో వుండిన 8.64 లక్షల టన్నుల కొరతను తీర్చివేయడమే కాక 1959-'60 లో 5.48 లక్షల మిగులు సాధించడం జరిగింది.

రాజ్యంలో ఆహార ధాన్యోత్పత్తి స్థాయి 1950-'51 లో 40.10 లక్షల టన్నులు అయివుండగా అది పెరిగి మొదటి ప్రణాళిక ముగిసేనాటికి 54.21 లక్షల టన్నులు అయింది. రెండవ ప్రణాళికా కాలంలో 16.43 లక్షల టన్నుల ఆహారధాన్యాన్ని అదనంగా ఉత్పత్తిచేసి రెండవ ప్రణాళిక ముగిసేనాటికి రాజ్యంలో ఆహారధాన్యోత్పత్తి స్థాయిని 70.64 లక్షల టన్నుల వరకు పెంచాలని కార్యక్రమం రూపొందించబడింది. రెండవ ప్రణాళికా కాలపు మొదటి నాలుగు సంవత్సరాలలో మొత్తం 10.84 లక్షల టన్నుల ఆహార ధాన్యం అదనంగా ఉత్పత్తి జరిగింది. పోతే 1960-'61 లో పండించవలసంది 5.59 లక్షలు మాత్రమే. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం మన రాజ్యంలో అనేక జిల్లాలలో తీవ్రమైన అనావృష్టి పరిస్థితులు ఏర్పడి, అనేక పంటలు దెబ్బ తిన్నాయి. అంతేగాక ఆంధ్ర ప్రదేశం సాధారణంగా మిడతల దాడికి గురి కాని ప్రదేశంగా భావించబడినప్పటికీ, అసాధారణంగా మిడతల దాడి కూడా జరిగింది. అయినా వ్యవసాయశాఖ జాగరూకతవల్లను, ప్రజాసహకారం వల్లను, రాజ్య సమాజ వికాస, రెవిన్యూ, పోలీసు శాఖల యొక్కయు భారత ప్రభుత్వ ఆకాశవాణి, సస్య సంరక్షణ శాఖల యొక్కయు సమన్విత కృషి వల్లను మిడతల వలన నష్టాన్ని తప్పించడం జరిగింది. మహబూబ్ నగరం, కర్నూలు, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాలలోని కొన్ని భాగాలలో కొన్నివేల ఎకరాల పంటకు మాత్రమే నష్టం వాటిల్లింది. అంతేకాక, ఎరువుల సరఫరా కూడా మన అవసరాలకు పూర్తిగా సరిపోయేటంత లభించలేదు. ఎరువుల సరఫరా ఏమాత్రం తగ్గినా ఉత్పత్తి లక్ష్యాల సాధనకు పెద్ద ఆటంకం ఏర్పడుతుంది. 1960-'61 లో నత్రజని ఎరువులు పూర్తిగా సరఫరా జరిగితే 1.59 లక్షల టన్నుల ఆహార ధాన్యం అదనంగా ఉత్పత్తి అవుతుందని ఆశించాం. కాని వాస్తవానికి మనకు కావలసిన దానిలో ఇంతవరకూ 30% మాత్రమే లభించింది. ఇంతవరకు లభించిన నత్రజని ఎరువుల పరిమాణం గతసంవత్సరం కంటే తక్కువైనందువలన నత్రజని ఎరువుల మూలంగా 1960-61 లో ఆశించిన 1.59 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి సాధ్యం కాకపోవచ్చు. ఏమైనా, రెండవ ప్రణాళిక ముగిసే నాటికి లక్ష్యంగా పెట్టుకొన్న 16.43 లక్షల టన్నుల అదనపు ఆహార ధాన్యోత్పత్తిని సాధ్యమైనంతవరకు సాధించాలనే సంక

ల్పంలో తదితర ఉత్పత్తి కార్యక్రమాల నన్నింటినీ చాలా వరకు సమన్వయం చేయడం జరిగింది.

మూడవప్రణాళికలో, 24.04 లక్షల టన్నుల, ఆహారధాన్యం అదనంగా ఉత్పత్తిచేసి, ఉత్పత్తిస్థాయిని 84.68 లక్షల టన్నులకు పెంచాలని కార్యక్రమం రూపొందించబడింది. ఈ ప్రకారంగా 1950-'51 లో 40.10 లక్షల టన్నుల ఆహారోత్పత్తి స్థాయి ప్రాతిపదికతో పోల్చి చూస్తే మూడవప్రణాళిక ముగిసే నాటికి ఉత్పత్తి స్థాయి రెట్టింపుకంటె మించిపోతుంది. అయినా ప్రణాళికా సంఘంవారు మనం వ్యవసాయోత్పత్తిలో సాధించిన విజయాన్ని మనకున్న సాధన సంపత్తినీ గుర్తించి, ఆహారధాన్యాల అదనపు ఉత్పత్తిలక్ష్యాన్ని 24.04 నుండి 28.64 లక్షల టన్నులవరకు పెంచాలని ఇటీవల 1960 డిసెంబరులో క్రొత్తఢిల్లీలో జరిగిన చర్చల సందర్భంలో సూచించారు. ఇందు నిమిత్తము మన రాజ్యానికి మధ్యతరహా నీటిపారుదల, భూసార రక్షణక్రింద అదనంగా ధనం ఇస్తామనిన్నీ, ఎరువుల సరఫరా ఉదారంగా జరిగే ఏర్పాట్లు చేస్తామనిన్నీ కూడా వారు సూచించారు. వ్యవసాయోత్పత్తి క్రింద, ఆహార ధాన్యాలనే కాక, చెరుకు, ప్రత్తి నూనెగింజల ఉత్పత్తిని పెంచడానికి కూడా పథకాలు రూపొందించబడినవి. మూడవప్రణాళిక కాలంలో, 1.26 లక్షలటన్నుల చెరుకు (బెల్లం) $4\frac{1}{4}$ లక్షలటన్నుల నూనెగింజలు, 85,000 బేళ్ళ ప్రత్తి అదనంగా ఉత్పత్తి చేయడానికి కార్యక్రమం రూపొందించబడింది. రెండవ ప్రణాళికా కాలంలో జరిగిన అదనపుఉత్పత్తి 1.58 లక్షల టన్నుల చెరుకు (బెల్లం), 1.50 లక్షల టన్నుల నూనెగింజలు, 0.74 లక్షల బేళ్ళ ప్రత్తి అని ఈ సందర్భంలో గమనించ దగును. రెండవ ప్రణాళికలో ఉద్దేశించిన ఈ లక్ష్యాలు రెండవ ప్రణాళిక ముగిసేనాటికి పూర్తిగా సాధించబడగలవని ఆశిస్తున్నాము.

వ్యవసాయానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటుచేయబడిన పెట్టుబడిని సవరించి రు. 7.51 కోట్లు చేయడం జరిగింది. ప్రణాళిక యొక్క మొదటి నాలుగుసంవత్సరాలలో వాస్తవంగా జరిగిన ఖర్చు రు 4.42 కోట్లు, రెండవ ప్రణాళిక యొక్క మొదటి నాలుగు సంవత్సరాలలో వరుసగా రు 49.64 లక్షలు, రు 102.21 లక్షలు, రు 125.75 లక్షలు, రు 164.80 లక్షలు, ఈ ప్రకారంగా జరిగిన ఖర్చు చూస్తే ప్రణాళికా పథకాలపై ఏటేటా ఖర్చు పెరుగుతున్న విషయం విదితం కాగలదు. 1960-'61 వ సంవత్సరం నిమిత్తం ఏర్పాటు చేయబడిన రు 2.85 కోట్ల కేటాయింపులో 1961 మార్చి నాటికి సుమారు రు 2.45 కోట్లు ఖర్చు చేయబడగలదని ఆశిస్తున్నాము. దీన్నిబట్టి, ఇంతకంటె చాలా పెద్ద ప్రణాళికను ఇప్పటికంటె గురుతరబాధ్యతలతో నిర్వర్తించడానికి తగువిధంగా శాఖా కార్యకలాపాలు సమన్వితం చేయబడినట్లు తేటపడుతుంది.

మూడవ ప్రణాళికలో, వ్యవసాయానికి కేటాయించిన మొత్తం పెట్టుబడి రు 15.17 కోట్లు, అంటే రెండవ ప్రణాళికలోని పెట్టుబడికి రెండురెట్లకంటె ఎక్కువ అన్నమాట. మూడవ ప్రణాళికా పథకాల అమలు నిమిత్తము మామూలుగా, 1961-62 లో, రు 15.17 కోట్లలో $\frac{1}{6}$ వంతు కేటాయించబడేది, కాని రాజ్యఆర్థిక సాధనోపాయాల దృష్ట్యా 1961-62 లో మన వార్షిక ప్రణాళికా పథకాలను మొత్తం కేటాయింపులో $\frac{1}{6}$ వ వంతు అంటే రు 254.77 లక్షల వరకు పరిమితం చేయడం అవసరమైంది. గౌరవనీయమైన సభా సముఖంలో ప్రస్తుతం సమర్పించబడిన మొత్తం డిమాండులో ప్రణాళికా పథకాల కేటాయింపేకాక ప్రణాళికేతర పథకాల కేటాయింపులు కూడా చేరివున్నాయి.

వ్యవసాయశాఖ కార్యకలాపాలు స్థూలంగా యీ దిగువ వర్గాలుగా వర్గీకరింపబడవచ్చును.

(1) పరిశోధన, (2) విద్య, (3) విస్తరణ, (4) ఇంజనీరింగు, (5) మార్కెటింగు లేక వాణిజ్యం. సదరు వర్గాలలో ప్రతిదాని క్రింద ముఖ్య విషయాలు సంగ్రహంగా దిగువ ఈయబడినవి.

(1) పరిశోధన

వ్యవసాయదారు తరచు తన భూమి పైరు అనుకూలమైన కాలానికి సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కొనవలసివుంది. వ్యవసాయశాఖ పరిశోధనాధికార్లు ఇట్టి సమస్యలన్నిటినిగూర్చి పరిశోధించి, పరిశోధన కేంద్రాల్లో ప్రయోగాలు నడిపి తమ పరిశోధన ఫలితాలను శాఖలోని విస్తరణ పక్షానికి పంపిస్తారు. భూమి, వాతావరణ, పైరు పరిస్థితులు, వానికి సంబంధించిన సమస్యలు రాజ్యంలోని ఆయా ప్రాంతాలనుబట్టి మారుతవి గనుక అట్టి స్థానిక సమస్యలను పరిశీలించే నిమిత్తం అనేక ప్రాంతాల్లో పరిశోధన కేంద్రాలు స్థాపన అత్యవసరమైనది. ప్రస్తుతం రాజ్యమండలిలో 43 పరిశోధక కేంద్రాలు ఉన్నవి. మన రాజ్యం అనేక పరిశోధక పథకాలను చేర్చుటద్వారా, పరిశోధనకు అవసరమగు సౌకర్యాలను సమకూర్చి అనేక పరిశోధక కేంద్రాలను అప్-గ్రేడు చేయుటద్వారా ద్వితీయ ప్రణాళిక వ్యవసాయ సెక్టరులోని పరిశోధక పథకాలకు మిక్కిలి అగ్రిమతను చేకూర్చింది. ఇది 3 వ ప్రణాళికలో ఇంకా ఎక్కువ తీవ్రంగా సాగుతోంది. 3 వ ప్రణాళికలో సరకు పైరుల అభివృద్ధి పథకాలు చేరి పరిశోధన క్రింద రు. 481.57 లక్షలు కేటాయించబడినవి. 2 వ ప్రణాళికలో దీనిక్రింద రు. 168.55 లక్షలు మాత్రమే కేటాయించబడినవి. ఇది సుమారుగా 3 వ పథకంలో 31.82% 2 వ ప్రణాళికలో కేటాయించింది 22.4% అవుతుంది.

మన రాజ్యంలో ముఖ్య ఆహార పైరు అయిన బియ్యంలో, ఇప్పటి వరకు 80 కి పైగా మేలు రకాలు బయటికి వచ్చినవి. ఒరగకుండా, రసాయనిక ఎరువుల ఎక్కువ దోసులకు ఆగేరకాలను కనిపెట్టే దృష్టితో, ఇండియా, జపానీసు రకాలతో సాంకర్యం 1953 లో ఆరంభించబడింది. ఈ ఉత్పత్తి కార్యం ఫలితంగా, సుమారు ఒకడజను ఆశాజనకమైన రకాలు జిల్లాలలో ఎక్కువదిగుబడి ప్రయోగాల క్రింద ఉన్నవి. వానిఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నవి. ఈ క్రొత్తరకాలు కంట్రోలుపై 10% నుండి 90% వరకు ఎక్కువ దిగుబడి చూపించడమేగాక గట్టికర్ర, ఒరగపోవుట, ఎక్కువ ఎరువుకు ఆగడం మొదలైన వాంఛనీయమైన గుణాలనుకూడా కలిగివున్నవి. దాళ్వాబియ్యానికి గాను ఇంకా మంచిరకాన్ని కనిపెట్టేనిమిత్తం సామర్లకోటవద్ద ఎన్.టి.యు.-3 ఎన్.ఎల్.ఓ. - 19 ల మధ్య అనేక సంకరజాతులు తయారుచేయబడినవి. నెం.272 మరియు 289 అనబడే రెండు కల్చర్లు 1959-60లో కంట్రోలుకు పైగా దాదాపు 500 - 600 పౌన్లు ఎక్కువ దిగుబడిని ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం రాబీకాలంలో వాటి ప్రగతిని బట్టి కూడా అవి చాలా ఆశాజనకంగా వున్నట్లు కనుగొనబడింది.

1961-62 లో గుంటూరు జిల్లాలో స్థానిక ధాన్యం సమస్యలపై పరిశోధనను సాగించే నిమిత్తం తెనాలిలో ఒక ధాన్య పరిశోధక కేంద్రాన్ని స్థాపించవలెనని ప్రతిపాదింపబడింది. సామర్లకోట, రాజేంద్రనగరు, రుద్రూరు వద్ద ధాన్య పరిశోధక కార్యం 1961-62 లో మరికొంత విస్తరింపబడుతుంది. గోధుమకు గాను రాజేంద్రనగరు వద్ద ఒక పరిశోధక కేంద్రం స్థాపించవలెనని కూడా ప్రతిపాదింపబడింది.

వరిలో ఇంత ఎక్కువ సంఖ్యలో అనువైన రకాలను కనిపెట్టుటకు సాధ్యపడినా, జొన్నల విషయంలో ఇంత ఫలితం సాధ్యంకాలేదు. జొన్నలు ఎక్కువగా ప్రాంతాన్ని బట్టి ప్రవర్తించడం, ఒక ప్రాంతానికి తగిన రకాలు మరియొక ప్రాంతంలో వర్ధిల్లకపోవడమే దీనికి కారణం. ఇంతేకాక, సజ్జ మొక్కజొన్న వంటి జొన్నల రకాలకు పుప్పొడి సాంకర్యం వుండడం వల్ల ఇప్పుడు వాడుకలో ఉన్న సాధారణ ఉత్పత్తి సాంకేతిక విధానాల ద్వారా ఈ పైరుల మేలురకాల తయారీ సాధ్యంకాదు. ఇందువల్ల సంకరజాతి విత్తనాల ఉత్పత్తినిమిత్తం జొన్నల పరిశోధనలో క్రొత్తరీతి ప్రవేశపెట్టబడింది. 1961-62 లో నంద్యాల, విజయనగరం, పెద్దాపురం, ఒంగోలు, కర్నూలు, అనంతపురం పరిశోధన కేంద్రాలలో జొన్నల పరిశోధన తీవ్రతరం చేయాలని ప్రతిపాదింపబడింది మొక్కజొన్నల్లో సంకర విత్తనాన్ని ఉత్పత్తి చేయుటకై అనేక ఫ్లిన్టు డెన్టు రకాల అమెరికను, ఆస్ట్రేలియను, కెనేడియను విత్తనాలు స్థానిక రకాలతో కూడ ఉపయోగింపబడినవి.. వానిలో కొన్ని వాస్తవంగా

అమితంగా దిగుబడులను ఇచ్చినవి. సంకరజాతి మొక్కజొన్న, సంకరజాతి చిరుధాన్యాల జొన్న విత్తనాలను ఉత్పత్తిచేసే ఈ క్రొత్త సాంకేతిక విధానం అనుక్రమంగా అంబరుపేట మొక్కజొన్న పరిశోధక కేంద్రం వద్ద (గుంటూరు జిల్లాలో) వ్యవసాయ పరిశోధక కేంద్రం వద్ద అమెరికా నుంచి తెప్పించిన సాధనాలతో జరుగుతోంది. సంకరజాతి మొక్క జొన్న ఉత్పత్తి నిమిత్తం విత్తన క్షేత్రాల స్థాపన రు. 152 లక్షల కేటాయింపుతో 1961-62 తృతీయ ప్రణాళికలో చేర్చబడింది. చెరకు పరిశోధన ముఖ్యంగా అనకాపల్లి చెరకు పరిశోధక కేంద్రం వద్ద రుద్రూరు వద్ద, దాని ఉపకేంద్రంలోను జరుగుతోంది. మరియొక పరిశోధక కేంద్రం చిత్తూరులో ఆరంభించవలెనని ప్రతిపాదించబడింది. ఆ క్షేత్రమునకై స్థలము పరిశీలన క్రింద వున్నది. బొబ్బిలి ప్రాంతంలో గల సాంకేతిక సమస్యల దృష్ట్యా బొబ్బిలి వద్ద ఒక చెరకు పరిశోధక కేంద్రాన్ని స్థాపించవలెనని కూడా ప్రతిపాదింపబడినది.

ఆంధ్రప్రదేశ్‌లో పండే పంటలలో ముఖ్యమైన మరొక వర్గం వడ్లది. కోడూరు పండ్ల పరిశోధన కేంద్రంలో గడచిన కొన్ని సంవత్సరాలనుండి పరిశోధన బాగా జరిగింది. 1961-62 లోనే ఇది రజతోత్సవం జరుపుకుంటుంది. ఈ స్టేషనులో చేసిన పరిశోధనను భారతప్రభుత్వము గుర్తించి, దీని అంతస్తును దక్షిణభారత దేశంలో ప్రాంతీయ ఫలపరిశోధనా కేంద్రస్థాయికి హెచ్చించడానికి నిశ్చయించింది. 1960 నుండే ఇది అమలులోనికి వచ్చింది. మామిడి, అరటి పండ్లనిమిత్తం, 1961-'62 లో సంగారెడ్డి, తణుకులలో ప్రాంతీయ ఫల ఉప కేంద్రాలను నెలకోల్పాలని కూడా ప్రతిపాదించడమైనది. వికారాబాదు దగ్గర అటవీశాఖ కంచెభూముల్లో ఒక అడవి పండ్ల పరిశోధనా కేంద్రమున్ను. తిరుపతి వద్ద ఒక సబ్-హ్యూమిడ్ ట్రాపికల్ ఫల పరిశోధనా కేంద్రమున్ను 1960-61 లో తెరువబడినవి.

ప్రస్తుతం అమలులో వున్న పథకాలను అమలు పరచడానికి తోడుగా, తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతం, నందికొండ ప్రాజెక్టు మరియు చెరువు నీటి ప్రాంతాలలో, ఆయా ప్రాంతాలకు అనుగుణమైన మేలిరకపు ప్రత్తిని రూపొందించడానికిగాను ప్రత్తిపై పరిశోధన జరిపే నిమిత్తం 1961-62 లో క్రొత్త పథకాలను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదన జరిగింది. విశాఖపట్నం జిల్లాలో నూనె గింజల పంటలను, ప్రత్యేకించి నువ్వుల పంటను అభివృద్ధిపరిచే ఉద్దేశంతో ఎలమంచిలి వద్ద 1960-61 లో ఒక పరిశోధనాకేంద్రం తెరువబడింది. మూడవ ప్రణాళికలో పరిశోధన తీవ్రతరం చేయబడుతుంది. 1961-62 లో బోర్గంపాడు వద్దగల పొగాకు ఎక్స్‌ప్లోరేటరీ కేంద్రాన్ని రెగ్యులర్ పరిశోధనా కేంద్రంగా రూపొందించుటకు ప్రతిపాదన జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల్లో వ్యవసాయ దార్లకు మొక్కల సరఫరా సౌకర్యాన్ని లభింపజేయడానికి ప్రస్తుతం రుద్రూరు,

కాళహస్తిల వద్దగల కొబ్బరి నర్సరీలలో 1961-62 లో రెండు పోకచెట్లు నర్సరీలు నెలకొల్పి చుట్టుప్రక్కల గ్రామాల వ్యవసాయదార్లకు మొక్కల సరఫరా సౌకర్యం కలుగజేయబడుతుంది. నూనెగింజల సమన్విత అభివృద్ధి పథకం క్రింద, నూనెగింజల ఉత్పత్తిలో పెంపుదల సాధించే నిమిత్తం, కార్య కలాపాలు విస్తరణ చేయడానికి గూడా ప్రతిపాదన జరిగింది.

రాజేంద్రనగర్ లో వున్న నిపుణుల సహాయంతో వివిధ వ్యవసాయ సమస్యలను గురించి తీవ్రమైన పరిశోధన కొనసాగించడానికిగాను రాజేంద్ర నగర్ లోని ప్రధాన క్షేత్రాన్ని వ్యవసాయ పరిశోధనాసంస్థగా రూపొందించడ మైనది. అందువలన, ఈ వ్యవసాయ పరిశోధనా సంస్థయొక్క అదనపు అవస రాలకుగాను రు. 20,00,000 లు తృతీయ పంచవర్ష ప్రణాళికలో సమకూర్చడ మైనది. పరిశోధనా కార్యకలాపాలను సమన్వయపర్చుటకు, సలహా ఇచ్చుటకు వాటి విలువ కట్టుటకుగాను ఈ సంస్థకు ఇన్‌చార్జిగా ఒక పూర్తికాల అధికారిని ఏర్పాటు చేయాలనిన్నీ ఒక పరిశోధనా పరిషత్తు నెలకొల్పాలనిన్నీ ప్రతిపాదన జరిగింది,

పైన తెల్పిన అభివృద్ధుల ఫలితంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధనాసంస్థ ప్రాముఖ్యం ఇంకా పెరిగి, అది వ్యవసాయరంగంలో జరిగే సమస్త పరిశోధన కార్యకలాపాలకు కేంద్రంగా వుపయోగపడుతుంది. పంట దిగుబడిని హెచ్చించడంలో మేలిరకపు విత్తనాలకు గల ప్రాముఖ్యమును ప్రచారం చేయడానికి ఎఫ్. ఎ. ఓ. ప్రతిపాదించిన ప్రపంచ విత్తన ఉద్యమాన్ని భారతదేశంలో ఆరంభించిన మొట్టమొదటి రాజ్యం ఆంధ్రప్రదేశ్ కావడం ముదావహం.

2. వవ్యసాయ విద్య

ప్రస్తుతం రాజ్యంలో రెండు వ్యవసాయ కళాశాలలు వున్నాయి. ఒకటి బాపట్ల (గుంటూరు జిల్లా) లోను మరొకటి హైదరాబాదులోను వున్నవి. రాజేంద్రనగరులో భవనాలు, హాస్టలు వసతులు పూర్తి అవటంతో వ్యవసాయ కళాశాలను ఉస్మానియా విద్యాలయ ప్రదేశంనుండి రాజేంద్రనగరులోని క్రొత్త భవనాలలోకి మార్చడం 1959-60 లో ఆరంభమైంది. ప్రస్తుతం మొదటి రెండు సంవత్సరాల తరగతులు రాజేంద్రనగరులో నిర్వహింపబడుతున్నవి. ఆఖరు సంవత్సరపు తరగతిని గూడా అక్కడికి 1961-62 నుండి తరలించుటకు ప్రతిపాదన జరిగింది. బాపట్ల కళాశాలలో 144 మంది విద్యార్థులను, హైదరా బాదు కళాశాలలో 96 మంది విద్యార్థులను చేర్చుకోవడమైనది. ఇంత ఏర్పాటు జరిగినా, తృతీయ పంచవర్ష ప్రణాళిక పథకాలన్నీ సకాలంలో అమలు జరపా లంటే ఈ శాఖకు వ్యవసాయ పట్టభద్రుల కొరత ఇంకా వుండగలదనే అంచనా వేయబడింది.

ఇంతేకాక ప్రణాళిక, విద్య, సహకార శాఖలవంటి ఇతర ప్రభుత్వ శాఖలకున్నూ రసాయన ఎరువులు, వ్యవసాయ పరికరాల వ్యాపారం చేసే ప్రయివేటు ఫర్ములకున్నూ వ్యవసాయ పట్టభద్రులు కావలసివున్నారు. అందు వల్ల మూడవ పంచవర్ష ప్రణాళికలో వేంకటేశ్వర విశ్వవిద్యాలయములో మూడవ వ్యవసాయ కళాశాలను ప్రారంభించడానికి ప్రతిపాదింపబడింది. దాని స్థాపన నిమిత్తం తగిన స్థలాన్ని పరిశీలించి నిర్ణయించడానికై ఒక చిన్న సంఘం కూడ ఏర్పాటు చేయబడింది. బాపట్లలో ఎం. ఎస్‌సి. డిగ్రీ రాగల పోస్టు గ్రాడ్యుయేటు చదువులు ప్రారంభించబడి, ఎం. ఎస్‌సి. (వ్యవసాయ) అభ్యర్థు లకు పి. హెచ్‌డి., డి. ఎస్‌సి. వంటి ఉన్నత డిగ్రీలకు అర్హులు కావడానికై సదుపాయాలు కూడ చేయబడుతున్నాయి. బాపట్లలో 1961-62 లో ప్రీ-ప్రొఫెషనలుకోర్సును బి. ఎస్‌సి. (వ్యవసాయ) డిగ్రీతో సమన్వితం చేయడానికి కూడ ఉద్దేశింపబడింది. ఇందుకుగాను రూ. 2,00,000- లు కేటాయింపు చేయ బడింది.

వ్యవసాయదార్లు అన్ని చిన్నతరహా మరమ్మత్తులను, సర్దుబాట్లను తనుంత తామే చేసుకోవడానికి వీలుగా ఆయిలు ఇంజన్లను నడపడంలోను, కాపాడు కోవడంలోను వారికి శిక్షణ ఈయబడింది. కోడూరు, హైదరాబాదులలో పండ్ల తోటలను పెంచడంలోను, నిర్వహించడంలోను, పండ్లను, కూరగాయలను నిల్వ చేయడంలోను కూడ శిక్షణ ఈయబడింది. మేలురకం వ్యవసాయ పద్ధతులలో రైతుబిడ్డలకు శిక్షణ నీయడంకోసం బాపట్ల వ్యవసాయకళాశాలలోను, రాజేంద్రనగరు వ్యవసాయపరిశోధనసంస్థలోను స్వల్పకాలిక కోర్సులు ఏర్పాటు చేయబడినాయి. దీనికితోడుగా నీటిపారుదల క్రింద పంటలను పండించడంలో రైతులకు శిక్షణ నీయడంకోసం 1960-61 లో గొమ్మిగనూరు వ్యవసాయ క్షేత్రంలో ఒక వ్యవసాయ పాఠశాల ప్రారంభించబడింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం : భారతదేశంలో గ్రామీణ విశ్వవిద్యా లయం స్థాపనకోసం గడచిన మూడు నాలుగు సంవత్సరాలనుండి భారత ప్రభుత్వమున్ను, కొన్ని రాజ్యప్రభుత్వాలున్నూ ఆలోచిస్తున్నాయి. భారత దేశంలో అటువంటి విశ్వవిద్యాలయాలను స్థాపించాలని ప్రథమ విశ్వవిద్యా లయాల విద్యాసంఘంవారు సూచించారు. జాగ్రత్తగా పరిశీలించిన తరువాత సుమారు రూ. 3·63 కోట్ల ఖర్చుతో రాజేంద్రనగరువద్ద ఒక గ్రామీణ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటుచేయడం అభిలషణీయమని భావింపబడింది. గ్రామీణ విశ్వవిద్యాలయం ఏ రాజ్యంలో ఏర్పాటుచేయబడినను అది అన్ని ప్రాంతీయావ సరాలను తీర్చడానికి వీలుగా ఉండవలెనని భారతప్రభుత్వం ప్రణాళికా సంఘం కార్యనిర్వాహక వర్గంవారు సూచించారు. అందువల్ల దానిని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేసే విషయం ఆహార, వ్యవసాయ యంత్రాంగ శాఖవారు, ప్రణా

శిక్షా సంఘంవారు మొత్తం భారతదేశాన్ని దృష్టిలో వుంచుకొని ప్రత్యేకంగా పరిశీలిస్తారు. అపైన ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా తీర్మానించినట్లయితే అవసరమైన నిధులు ప్రత్యేకంగా సమకూర్చబడతాయి.

విశ్వవిద్యాలయపు ముసాయిదా శాసనము ఇదివరకే తయారుచేయబడి, కమింగ్స్ కమిటీవారిచే వివరంగా పరిశీలింపబడింది. పరిశోధనను, విద్యను విస్తరణను సమన్వయించేసే మార్గాలను సూచించడానికై ఈ రాజ్య ప్రభుత్వం వారు ప్రత్యేకంగా కోరగా ఆ సంఘంవారు ఇచ్చటికివచ్చి వారు ఈ విషయంలో తమ నివేదికను సమర్పించారు. అమెరికా విద్యావిధానాన్ని, భూమి గ్రాంటు కళాశాలలను వివిధంగా అవలంబించి మన స్థానిక పరిస్థితులకు, ఆచారములకు సరిపోతుందో పరిశీలింపబడుతోంది.

3. వ్యవసాయ విస్తరణ

వ్యవసాయదారులకు పరిశోధనా ఫలితాలను తెలియజేయడానికి వ్యవసాయశాఖ ఒక కట్టుదిట్టమైన విస్తరణ విభాగాన్ని ఏర్పరచింది. విస్తరణ సిబ్బంది ప్రాథమికంగా పంచవర్ష ప్రణాళిక పథకాలను అమలు నరచడంలోను పంట ఉత్పత్తి ఉద్యమాలలోను, సాధారణంగా వ్యవసాయాభివృద్ధి విషయంలోను పనిచేస్తున్నది. రాజ్యంలోని ప్రతి 17 నుండి 18 గ్రామాలకు ఒక విస్తరణ కార్యకర్త, ఒక ఫీల్డుమన్ లేదా కాంగార్, వివిధ దశలలోవున్న పర్యవేక్షక సిబ్బంది అజ్మాయిషీ క్రింద పనిచేస్తున్నారు. బ్లాకు ప్రాంతంలో, ప్రతిసమితి బ్లాకులోను 10 మంది గ్రామసేవకుల సహాయంతో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారితోకూడిన మామూలు సిబ్బందికూడా పనిచేస్తున్నది. బ్లాకేతర ప్రాంతాలలో తాలూకా అగ్రికల్చరల్ అసిస్టెంటు ఫీల్డు సిబ్బందిపనిని పర్యవేక్షిస్తారు. ఈ విస్తరణ సిబ్బందిఅంతా వ్యవసాయంలో అభివృద్ధి కరమైన పద్ధతులను గురించి వ్యవసాయ దారులకు సలహానివ్వడానికి, రైతులకు మంచి విత్తనాలను, రసాయనిక ఎరువులను, ఋణసౌకర్యాలు మొదలైన వాటిని పొందడంలోను పంటలకుపట్టే చీడలు, తెగుళ్ళు నివారించడంలోను తోడ్పడడానికి వీరు పనిచేస్తారు.

విత్తనాలక్షేత్రాలు, విత్తనాల స్టోరులు: వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయడంలో మేలురకం విత్తనాలను వినియోగించడమనేది పాడుకలోవున్న గుర్తింపబడ్డ సాధనం. రైతులనుండి మేలురకం విత్తనాల విషయంలో ఎక్కువవుతున్న గిరాకిని తట్టుకోవడానికి ఎక్కువ విత్తనాలు స్వచ్ఛంగా ఉంచడానికి, రాజ్యవిత్తనాలక్షేత్రాలను నెలకొల్పి, కావలసిన మేలురకం విత్తనాలను చాలినన్ని ఉత్పత్తిచేయడం చాలా అవసరమని భావించబడింది. అందువల్ల ప్రతి సమాజ వికాస బ్లాకులోను ఒక విత్తనపు క్షేత్రాన్ని నెలకొల్పాలని భారత ప్రభుత్వపు

ప్రతిపాదన అమలు పరచబడుచున్నది. 445 విత్తనాల క్షేత్రాలను నెలకొల్ప వలసివుండగా ఇంతవరకు 440 విత్తనాల క్షేత్రాలు నెలకొల్పబడ్డాయి. చిన్న తరహా విత్తనాల క్షేత్రాలను అధికసంఖ్యలో సమర్ధవంతంగాను, తక్కువ ఖర్చుతోను నడపడమనేది కష్టమనేవిషయం అనుభవంవల్ల తెలిసింది. కౌలుకు తీసికొని, కూలీలను పెట్టుకొని పశువులు మొదలైనవాటిని అద్దెకుతెచ్చి క్షేత్రాలను నడపడం మరీ కష్టమవుతుంది. ఈచిక్కులను తొలగించే వుద్దేశంతో ప్రభుత్వ భూములమీద పెద్దతరహా విత్తనాల క్షేత్రాలను నెలకొల్పడానికి వ్యవసాయశాఖ ప్రయత్నిస్తున్నది. వీటిని సమర్ధవంతమైన నిర్వాహకవర్గం క్రిందవుంచి, అధికోత్పత్తిని సాధించేందుకు శాశ్వత అభివృద్ధి పనులను చేయడానికి వీలుంటుంది. విత్తనాల క్షేత్రాలను, నెలకొల్పడానికి ఆమోదించబడిన పద్ధతిప్రకారం. విత్తనాల క్షేత్రాలకోసం 8,115 ఎకరాల మొత్తం విస్తీర్ణాన్ని సేకరించాల్సి వుంటుంది. వ్యవసాయశాఖ చేసిన కృషి ఫలితముగా 2,526 ఎకరాల మేరకువుండే 16 పెద్ద తరహా విత్తనాల క్షేత్రాలు నెలకొల్పబడ్డాయి. వీలున్నంతవరకు రాజ్యములోని జిల్లా లన్నింటిలోను తగిన ప్రభుత్వ భూములను తీసుకోవడానికి తదుపరి పని జరుగుతూ వున్నది. ప్రభుత్వ భూముల మీద పెద్దతరహా విత్తనాల క్షేత్రాలను నెలకొల్పడానికి సాధ్యంకాని పక్షములో అవసరము వున్నంతమేర ప్రైవేటు భూములను సేకరించడానికి తలపెట్ట బడింది. ఇందుకోసం మూడవ పంచవర్ష ప్రణాళికలో రూ. 91.00 లక్షల మొత్తం కేటాయించ బడింది, లాభదాయకముగా వుండని ఋతువులలో ప్రభుత్వం వారికి నష్టం రాకుండా చూసేటందుకు కౌలు భూములమీద మెట్ట విత్తనాల క్షేత్రాలను క్రమక్రమంగా మానివేయడానికి గూడా ఉద్దేశింపబడింది. ప్రభుత్వ భూమిమీద గాని సేకరించబడ్డ ప్రైవేటు భూమిమీదగాని పెద్దతరహా విత్తనాల క్షేత్రాలను నెలకొల్పి, క్షేత్రానికి కావలసిన పశువులు, పరికరాలు, ఇతర ప్రధానంగా అవసరమయ్యే వస్తువులు ఏర్పాటు చేసినప్పుడు స్వయంపోషకంగా విత్తనాల క్షేత్రాలను నడపడానికి, ఈ అతి ముఖ్యమైన పథకాన్ని విజయవంతం చేయడానికి సాధ్యమౌతుంది.

వ్యవసాయశాఖ చిన్నతరహా విత్తనాల క్షేత్రాలను నడపడంలో ఎదురయ్యే అనేక చిక్కులను గమనించిందని పై విషయాలనుబట్టి తెలుసుకోవచ్చును. వీలయినంతవరకు కౌలు భూములను మానివేయడము ద్వారాను, ప్రభుత్వ భూములమీద పెద్దతరహా విత్తనాల క్షేత్రాలను నెలకొల్పడంద్వారాను ప్రభుత్వ భూములను సేకరించడం కష్టసాధ్యం అయ్యేచోట ప్రైవేటు భూముల్ని కొనడం ద్వారాను తగిన సాంకేతిక సిబ్బందిని విత్తనాల క్షేత్రాలన్నిటికి సమకూర్చి, పర్యవేక్షణను కట్టుదిట్టంగా జరిపించడం ద్వారాను లాభదాయకముగా వీటిని నడపడానికి ఉద్దేశింపబడింది. పై చర్యలలో చాలవరకు ఇదివరకే పరిశీల

నలో ఉన్నాయి. వాటిలో కొన్ని వాస్తవంగా అమలుపరచబడ్డాయి. మూడవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వానికి ఎటువంటి నష్టంగాని రాకుండా విత్తనాల క్షేత్రాలను నడపడానికి సాధ్యమౌతుందనీ, వ్యవసాయోత్పత్తి అధికము చేసే టందుకుగాను స్వచ్ఛమైన విత్తనాలను చాలినన్ని లభ్యమయ్యేటట్లు చేయడానికి సాధ్యమౌతుందని ఆశింపబడుతున్నది.

ఉత్పత్తి చేయబడ్డ విత్తనాన్ని నిల్వచేయడం, రైతులకు వారి గ్రామాలకు అత్యంత సమీపంలో లభ్యమయ్యేటట్లు చేయడం కూడా చాలా అవసరం. ఈ ఉద్దేశంతో రెండవ ప్రణాళికలో జాతీయ విస్తరణ సేవా బ్లాకులలో ప్రతి దానిలోను ఒక విత్తనాల స్టోరును నిర్మించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇంత వరకు 325 విత్తనాల స్టోరులు నిర్మించబడ్డాయి. మిగిలిన 120 విత్తనాల స్టోరులు కూడా ఈ సంవత్సరంలోనే పూర్తిచేయబడతాయి. వ్యవసాయ దారులకు విత్తనాలు ఇతర వ్యవసాయ అవసరాలు సులభంగా లభ్యం అయ్యేటట్లు చేయడానికి మూడవ ప్రణాళికలో ప్రతి సమితి బ్లాకులోను మరొక విత్తనాల స్టోరును నిర్మించడానికి కూడా తలపెట్టబడింది.

రసాయనిక ఎరువులు

(ఏ) రసాయనిక ఎరువులు : వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయడానికి రసాయనిక ఎరువు అతిముఖ్యమైన అంశం. వ్యవసాయశాఖవారు చేసిన తీవ్రమైన ప్రచారఫలితంగాను, మొదట్లో ప్రత్యేక ఋణాలు మొదలైనవి ఇవ్వడం వల్లను వ్యవసాయదారులు ఎక్కువగా రసాయనిక ఎరువులమీద మోజు చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలో ఎక్కువ రసాయనిక ఎరువులను వాడే ప్రాంతం అని చెప్పవచ్చును. రాజ్యంలో పంపిణీ జరుగుతున్న అతిముఖ్యమైన నత్రజని మిశ్రితరసాయనిక ఎరువులు అమ్మోనియం సల్ఫేటు, యూరియా, అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు, కాల్షియం అమ్మోనియంనైట్రేటు, ప్రధానమయిన భాస్వరమిశ్రిత రసాయనిక ఎరువు సూపరు ఫాస్ఫేటు; నత్రజని వుండే రసాయనిక ఎరువులు, వ్యవసాయశాఖవారు సహకార సంఘాలు నడుపుతున్న 1,199 డిపోలు ద్వారా రాజ్యంలో పంపిణీ చేయబడుతున్నవి. (ఇందులో 800 వ్యవసాయశాఖ డిపోలు, 399 సహకార సంఘాల డిపోలు) 1960-61 లో 1,57,800 టన్నుల అమ్మోనియం సల్ఫేటు, 26,000 టన్నుల యూరియా, 35,000 టన్నుల అమ్మోనియంసల్ఫేటు నైట్రేటు, 18,000 టన్నుల కాల్షియం అమ్మోనియం నైట్రేటు పంపిణీ చేయడానికి ఏర్పాటు చేయబడింది. భారత ప్రభుత్వంవారు, మనకు కావలసిన సరుకులో సుమారు సగంమాత్రమే కేటాయించారు. కేటాయించబడ్డ పరిమాణములోనైనా పూర్తిగా అందలేదు.

రవాణా సౌకర్యాలలో వుండే నిర్బంధాలు, సమ్మెలు, మానవశక్తికి అతీతమైన ఇతరవిషయాలు ఈ ఆలస్యానికి కారణాలని చెప్పబడుతున్నాయి. ఐతే కేటాయించబడ్డ సరకు 1961 మార్చి మాసాంతానికి పూర్తిగా అందవలసివుంది.

1961-62 దశలవారీ కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ కేటాయింపులను కనీసం పంపిణీ చేయదలచిన పరిమాణాలవరకైనా చేయాల్సిన అవసరాన్ని గురించి అనేకసార్లు అన్ని సమావేశాల్లోనూ చివరకు 1960 ఆగస్టు 26, 27 తేదీల్లో క్రొత్తఢిల్లీలో జరిగిన వ్యవసాయమంత్రుల సమావేశంలో కూడా భారతప్రభుత్వానికి నొక్కిచెప్పడం జరిగింది. అంతేకాకుండా ఈ విషయాన్ని కేంద్రవ్యవసాయమంత్రితో స్వయంగా చర్చించడం జరిగింది. మూడవప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు కావలసిన పరిమాణంలో రసాయనిక ఎరువులు లభ్యంచేయబడతాయనీ 1960 డిశంబరులో క్రొత్తఢిల్లీలో ఇటీవల జరిగిన చర్చలలో ప్లానింగు కమీషను తరపున హామీ ఇవ్వబడింది. మూడవ ప్రణాళిక మొత్తం కాలపరిమితిలో పంపిణీ చేయడానికి కావలసిన రసాయినిక ఎరువులలో అమోనియం సల్ఫేటు 23,73,500 టన్నులుంటుంది. రాజ్యంలో ఎక్కువవుతున్న రసాయినిక ఎరువుల గిరాకిని తట్టుకోటానికి రానున్న సంవత్సరాలలో మరికొన్ని నిల్వలను మనం పొందగలమని ఆశింప బడుతున్నది. 1,58,500 టన్నుల అమోనియంసల్ఫేటు, 33,000 టన్నుల యురేయా, 48,000 టన్నుల అమోనియం సల్ఫేటు నైట్రేటు, 30,000 టన్నుల కాల్షియం అమోనియం నైట్రేటు లేదా 3,23,500 టన్నుల అమోనియం సల్ఫేటును పంపిణీ చేయడానికి ఉద్దేశించబడింది. అందిన సమాచారాన్ని బట్టి ఈ సంవత్సరంలో ఎరువుల సరఫరా మెరుగుకావచ్చును.

పంపిణీ ఏర్పాట్లు

రసాయనిక ఎరువుల గిరాకీ అధికమౌతూ వుండడం అవి చాలినన్ని సరఫరా చేయబడక పోవడంవల్ల రాజ్యంలోని బ్లాకు ప్రాంతాలలోను బ్లాకేతర ప్రాంతాలలోను రసాయనిక ఎరువుల పంపిణీని సమానంగాను సంతృప్తికరంగాను జరిగేటట్టు చూడ్డం అత్యవసరం. అందువల్ల రసాయనిక ఎరువుల పంపిణీ జిల్లా పరిషత్తులు సమితుల ద్వారా జరవడానికి కొన్ని ఏర్పాట్లు ప్రభుత్వం వారిచే గత సంవత్సరం చేయబడ్డాయి. అవి ఏవిధంగా పంపిణీ చేయబడుతున్నాయో తెలిపే నివేదిక కోరబడింది. అందులో ఏమైనా మార్పులు అవసరమేమో చూచే విషయం ప్రభుత్వం పరిశీలనలో వుంది.

మూడవ ప్రణాళికా కాలంలో ఎరువుల కర్మాగారాలు : రాజ్యంలో సరఫరా పరిస్థితి మెరుగు పరచి, ఎరువులు సకాలంలో సరఫరా అయ్యేట్లు

చేయడం కోసం కొత్తగూడెంలో ఎనభై వేల టన్నుల నత్రజనిని ఉత్పత్తిచేసే ఎరువుల కర్మాగారాన్ని స్థాపించటానికి ప్రభుత్వం ఇదివరకే నిశ్చయించింది. మూడో పంచవర్ష ప్రణాళికాకాలంలో విశాఖపట్నంలో మరో ఎరువుల కర్మాగారాన్ని స్థాపించాలనే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఆ రెండు కర్మాగారాల స్థాపనతో రాజ్యంలో ఎరువుల సరఫరా స్థితి మెరుగవుతుందని ఆశించబడుతోంది.

సూపర్ ఫాస్ఫేటుకు సంబంధించినంతవరకు రాజ్యంలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్‌లో బెల్లంపల్లి, తాడేపల్లి, కొవ్వూరులలో మూడు సూపర్ ఫాస్ఫేటు కర్మాగారాలున్నాయి. అవి ఏడాదికి లక్ష టన్నుల ఫాస్ఫేటును ఉత్పత్తి చేస్తాయి. పైగా దక్షిణ మండలంలోగల సంస్థలనేకం ఆంధ్రప్రదేశానికి సూపర్ ఫాస్ఫేటు సరఫరా చేసేటందుకు తమ ఉత్సుకతను ప్రదర్శిస్తున్నాయి. అందువల్ల మన రైతులకు కావలసినంత పాస్ఫేటు సరసధరలకు లభిస్తుంది.

స్థానిక ఎరువు వనరులు, గోతి ఎరువులు, పచ్చి ఎరువులు: రసాయినిక ఎరువులకు తోడు గోతి ఎరువులు, పచ్చి ఎరువులు కూడ పంట రాలుబడిని అధికం చేస్తాయి. కనుక స్థానిక ఎరువు వనరులనుంచి గోతి ఎరువుల ఉత్పత్తిని ఎక్కువ చెయ్యడానికి, వీలైనన్నివిధాల పచ్చి ఎరువుల వినియోగాన్ని వ్యాప్తి లోకి తెచ్చి సాధ్యమైనంత మేరకు రసాయినిక ఎరువుల కొరత తీర్చడానికి తగు చర్యలు తీసుకోబడుతున్నాయి.

మనరాజ్య మందలిబ్లాకు గ్రామాల్లో స్థానిక ఎరువువనర్లను అభివృద్ధిచేసి, నాణ్యతలోను, పరిమాణంలోను గోతి ఎరువుల ఉత్పత్తిని అధికం చెయ్యడానికి ఉద్దేశించిన పథకం అమలుపరచ బడుతోంది. ఆ పథకం క్రింద ప్రతి బ్లాకులోను పందమంది రైతులకు శాస్త్రీయపద్ధతుల్లో గోతి ఎరువు తయారు చెయ్యడంలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఆ రైతులు గ్రామాలలోని మిగతారైతులకు ఆ పద్ధతులు ఎరుకపరుస్తారు.

1961-62 సంవత్సరంలో 2,74,700 టన్నుల పట్టణ గోతి ఎరువులను, మలమూత్రాదులతో 22,500 టన్నుల ఎరువులనూ ఉత్పత్తి చేయదలచిన ఇతర పథకాలుకూడ ఉన్నాయి. ఎరువులకోసం మురికి నీటిని వినియోగించే కొత్త పథక మొకటి మూడవ ప్రణాళిక 1961-62 సంవత్సరంకాలంలో చేర్చబడింది.

పచ్చి ఎరువులు వెయ్యటం పూర్వంనుంచీ వాడుకలో వుంది కనుక ప్రజలు వాటిని సులభంగానే వాడుతున్నారు. కాని ఇటీవలే బాగుచెయ్యబడ్డ భూములను పచ్చి ఎరువులు వెయ్యటం ద్వారా సారవంతం చేయవలసి వుంది.

మరికొన్ని ప్రాంతాలలో కర్షకుల అవసరాలు తీర్చడానికి చాలినన్ని పచ్చి ఎరువు విత్తనాలు దొరకడం కష్టంగా ఉన్నది. ఈ చిక్కు అన్నిటినీ తొలగించుట కోసం పచ్చి ఎరువు విత్తనాలను తెలంగాణాలో తగ్గింపు రేట్లకు ఆంధ్ర ప్రాంతంలో పూర్తి రేట్లకు పంపిణీచేసే పథకాలు అమలు జరుపబడుతున్నాయి. రైతులు సొంతంగా విత్తనాలు పండించుకొని, స్వయంసమృద్ధి సాధించుకోగలిగేట్లు చేయుటకోసం మూడవ ప్రణాళిక కాలంలో రాజ్య మంతటా ఒక్కొక్కటి నాలుగు ఔన్సులు వుండే పచ్చి ఎరువు విత్తనాలు పొట్లాలు పదమూడు లక్షలు పంపిణీ చెయ్యబడతాయి. 1961-62 లో రెండు లక్షల ఆరవై వేల పొట్లాలు యివ్వబడతాయి. రైతులు నామమాత్రమైన రుసుం చెల్లించి అడవులనుంచి పచ్చి ఆకులు తెచ్చుకోటానికి అటవీశాఖ అనుమతిస్తోంది. ఆంధ్రప్రాంతంలో పచ్చి ఎరువు విత్తనాలు ఎరువులు కొనుక్కునేందుకు తక్కువ రుణాలు మంజూరు చెయ్యబడుతున్నాయి.

సాంద్ర వ్యవసాయ జిల్లా పథకం: ప్యాకేజి పథకం అని బాగా పేరు పొందిన సాంద్ర వ్యవసాయ జిల్లా పథకానికి 1960-61 రాబీ సీజనులో 23-12-1960 తేదీన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సం చేసిన సంగతి గౌరవసభ్యులకు తెలుసు పథకం అమలు జరపబడే ప్రాంతంలో వ్యవసాయోత్పత్తిని గరిష్టపరిమితి మేరకు అధికం చేయడం, అందుకోసం ఆ ప్రాతంలోని రైతులందరికీ కావలసిన సమష్టి వ్యవసాయ సాధన సంపత్తి, పరపతి సౌకర్యాలనూ, తదితర అవసరాలనూ సమకూర్చటం ఈ పథకం యొక్క లక్ష్యం. రైతు ఎక్కువ కష్టపడకుండా ఆ సదుపాయాలను సమకూర్చాలనికూడ పథకం ఉద్దేశిస్తున్నది. ఈ పథకం మొదటి సంవత్సరంలో ఇరవై శాతపు ప్రాంతములలో అమలు జరపబడుతోంది. అయిదు సంవత్సరాలు గడిచేటప్పటికి అరవై అయిదు శాతపు ప్రాంతానికి వర్తింపజేయబడుతుంది. అందుకోసం మూడవ ప్రణాళికలో ఒక కోటినలభై లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది. ఆ మొత్తము కోటిరూపాయలు ఆ వృతవ్యయం. మిగతా నలభై లక్షల రూపాయలు ఋణాలుగా ఇవ్వబడుతాయి. ఈ పథకం కోసం 1961-62లో ఇరవై అయిదు లక్షల రూపాయలు మొత్తం కేటాయించబడింది.

ఈ పథకం వరి, చెరకు, మిర్చి, బనానా పంటలకు వర్తిస్తుంది. ఈ పథకానికి ఫోర్డుసంస్థ, భారతప్రభుత్వం, రాజ్యప్రభుత్వం ఒక అంగీకృత నిష్పత్తి ప్రకారం సమిష్టిగా ద్రవ్యసహాయం చేస్తున్నాయి. అయిదు సంవత్సరాలపాటు ఆ పథకం కొనసాగగలదని భావించబడుతున్నది. అయిదు సంవత్సరాలు ముగిసేనాటికి ఈ జిల్లాలలో ఆహారధాన్యాల ఉత్పత్తి మూడున్నర లక్షల టన్నుల నుంచి అయిదు లక్షల టన్నులకు పెరగగలదని ఆశించబడుతోంది.

సాంద్రవ్యవసాయ పథకం అమలుజరుగుతున్న తీరునుగూర్చి స్వయంగా తెలుసుకొనే నిమిత్తం అమెరికన్ నిపుణుల బృందమొకటి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించింది. పథకాన్ని రూపొందించిన పద్ధతినీ, అది అమలు జరుప బడుతున్న విధానాన్ని ఆ బృందంవారు ఎంతో మెచ్చుకున్నారని తెల్పడానికి సంతోషిస్తున్నాను.

సీజనల్ ఉద్యమాలలో ప్యాకేజీ పథకం : రాజ్యంలో ఆహారోత్పత్తి ఉద్య మాలు వరుసగా ఖారీఫ్, రాబీ సీజన్ల రెంటిలోను నిర్విహించబడుతున్నాయి. మొదటి ఉద్యమం 1958-59 సంవత్సరం రాబీతో ప్రారంభమైంది. ఈ ఉద్య మంలో మొదటిసారిగా ప్రవేశపెట్టబడిన వినూత్న విధానం ఏమిటంటే 1960 సంవత్సరపు సీజనులో ప్రయోగాత్మక చర్యగా ప్రతి జిల్లాలోను ఒక్కొక్క గ్రామాన్ని ఎంచుకొని అందులో ప్యాకేజి పథకం అమలు జరపబడుతున్నది. ఈ పథకాన్ని అమలు జరిపేందుకు ఎంచుకొన్న గ్రామంలో నమ్మకంగా నీటి సరఫరాలభించగల అయిదువందల ఎకరాల మాగాణిభూమి ఉండాలి.

అట్లు ఎందుకోబడ్డ గ్రామంలోని ప్రతి భూకమతంలోను మేలురకపు విత్తనాలనే వాడాలి. నాటుకుముందు విత్తనాలను అగ్రోసన్ జి. ఎన్. వంటి మందులతో శుభ్రపరచాలి. చీడలు తగలకుండా ఉండేటందుకు గాను మొక్క లపై ఎండ్రిన్ చల్లాలి. వంట జపాన్ సాగు పద్ధతి ప్రకారం వెయ్యబడుతుంది. చీడమందులు సరఫరా చేయడంలో, ఎంచుకోబడిన గ్రామానికి ప్రాధాన్య మివ్వబడుతుంది. ఆ గ్రామానికి ఏభై శాతం సబ్సిడీపై అవి సరఫరా చేయబడ తాయి. తక్కావీ ఋణాలద్వారాను, ప్రత్యేక రుణాల ద్వారాను కర్షకులకు అవసరమైన పరపతి సౌకర్యాలు సమకూర్చబడతాయి.

ఆ విధానం ప్రకారం జిల్లాపరిషత్తులు 1960 ఖారీఫ్ ఉద్యమం కాలంలో గ్రామాలను ఎంచుకొని వ్యవసాయశాఖ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద ప్యాకేజి పథకాన్ని అమలుజరిపాయి. ఇంతవరకు అందిన నివేదికలనుబట్టి అనేక జిల్లా లలో ప్రోత్సాహకరమైన ఫలితాలు సాధించబడ్డాయని తెలుస్తున్నది. ఈ సంద ర్భంలో శ్రీకాకుళంజిల్లా, నందిగామ గ్రామాన్ని ముఖ్యంగా పేర్కొనవచ్చును. ఆ గ్రామంలో ప్యాకేజి పథకంవల్ల ఆహారోత్పత్తి అత్యధికంగా పెరిగింది. ప్యాకేజి పథకం అమలు జరపబడకముందు ఆ గ్రామప్రజలు ఎకరానికి సుమారు పదిహేనుబస్తాల వడ్లు పండిస్తుండేవారు. వారు ఇప్పుడు మొత్తం 521 ఎకరా లలో సగటున ఎకరానికి ఇరవై ఎనిమిది బస్తాల వడ్లను పండించగలుగు తున్నారు. ఎకరానికి సుమారు 289 రూపాయలు ఆదాయం అదనంగా లభిం చింది. ఈ కార్యక్రమాన్ని అమలు జరపడంవల్ల గ్రామం మొత్తంమీద అద నంగా లభించిన ఆదాయం 1.5 లక్షల రూపాయలని అంచనా వేయబడింది.

రానున్న సంవత్సరాలలో కూడ ఈ విధకాన్ని కొనసాగించాలని గ్రామమంతా కృతనిశ్చయమై ఉన్నది. ఆగ్రామప్రజలు తమగ్రామంలో సమాజ వికాస కార్య క్రమాలను అమలుజరిపేందుకు ధారాళంగా సహాయం చెయ్యటానికి సిద్ధంగా ఉన్నారు. ఇది హర్షించదగ్గది. అదేవిధమైన ఉత్సాహం, కృషితో ఇతర జిల్లాలు కూడ ప్రశంసనీయమైన విధంగా ఉత్పత్తిని అధికం చెయ్యడంలో విజయవంతం కాగలవని ఆశిస్తున్నాను.

భారతప్రభుత్వం, గత మూడునాలుగు సంవత్సరాల సగటు పంటకంటె పదిహేను శాతం అధికంగా పండించిన జిల్లాలకు కమ్యూనిటీ ప్రైజు ఇవ్వడం ప్రారంభించింది. ఆ ప్రకారంగా ఆంధ్రప్రదేశంలోని ఈ క్రింది 9 జిల్లాలలో అనగా, శ్రీకాకుళం, కృష్ణా, వరంగల్లు, కరీంనగరం, నిజామాబాదు, ఆదిలాబాదు, మహబూబునగరం, నల్లగొండ, హైదరాబాదు జిల్లాలలో ప్రతి ఒక్కంటికి 1958-59 రబ్బీ ఉద్యమంలో తన కృషికిగాను రూ. 10,000 లు కమ్యూనిటీ బహుమతులను పొందింది. ఈ జిల్లాల్లో, కృష్ణాజిల్లా అన్నిటికంటే ఎక్కువ పంట పండించింది. మూడు సంవత్సరాల సగటు పంటపై 81% ఉత్పత్తి జరిగింది. రూ. 500 లు విలువచేసే "రాజకలశం" వెండి రోలింగు ట్రాఫీ ఈ జిల్లాకు బహుమతిగా లభించింది. 10,000 రూపాయల కమ్యూనిటీ బహుమతిని ఆయా జిల్లాల్లో ఉపయోగించుకుపేందుకు విద్యుచ్ఛక్తి స్ప్రేయర్సు, పనిముట్లు మొదలైనవాటి రూపంలో సరఫరా చేయబడుతాయి.

బలవర్ధక ఆహార కార్యక్రమం

గ్రామాలలోనూ, పాఠశాలలలోను, ఇండ్లలోను కోళ్ళు, గుడ్లు, చేపలు, పళ్ళు, కూరగాయలు మొదలగు బలవర్ధక ఆహారాలను ఉత్పత్తి చేయుటలో స్వయం సమృద్ధిని సాధించే దృష్ట్యా, యు.ని.సి.ఫ్. ఆహార వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థల సహకారంతో విస్తృత బలవర్ధక ఆహార కార్యక్రమ పధకం ప్రవేశ పెట్టబడింది. 1960-61 లో ప్రారంభింపబడి, మూడు సంవత్సరాల అమలు కాలంలో విస్తృతమయ్యే అట్లుగా ఈ ప్రాజెక్టు రూపొందించబడింది. 4 సమితి బ్లాకులలోని 20 గ్రామాలు 1961-62 లో ఈ కార్యక్రమం అమలుపరచి అందుకు గాను ఎంపిక చేసికోబడ్డాయి. మరియు 1961-62 లో 12 సమితి బ్లాకుల్లో అవి 120 గ్రామాలవరకు పెంచబడతాయి. మూడవ సంవత్సరంలో అనగా 1962-63 లో ఈ కార్యక్రమాన్ని 20 సమితి బ్లాకుల్లోని 200 గ్రామాన్ని సమితి బ్లాకుల్లోని 200 గ్రామాలకు విస్తృత పరచడానికి ప్రతిపాదింపబడింది. వ్యవసాయ శాఖకు సంబంధించినంతవరకు ఈ కార్యక్రమము క్రింద పాఠశాలలో తోటల పెంపకాన్ని తీవ్రంగా చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. సక్రమ పద్ధతుల్లో పాఠశాలల్లో తోటలను పెంచటానికి ఈశాఖ పాఠ

శాలకు సలహాలను సహాయాన్ని అందజేస్తుంది. తొందరగా పండే ఫలవృక్షాలకు, కూరగాయలకు సంబంధించి వ్యవసాయపద్ధతుల మాదిరి ప్రణాళికలు పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. పాఠశాలలకు విత్తనాలు, ఎరువులు మరి తదితర అవసరాలు సరఫరా చేయబడతాయి. ఈ తోటల నిర్వహణ పద్ధతులలో ఉపాధ్యాయులకు శిక్షణ ఈయబడుతుంది. బలవర్ధకమైన పండ్లను, కూరగాయలను పండించటంలో చెప్పుకోతగినంత ఫలితాన్ని ఇచ్చేఅట్లున్నూ, గ్రామ ప్రాంతాలలో, కుటుంబ తోటలను పెంచడానికి ప్రోత్సహించేదిగాను, ఆదర్శ ప్రాయమైంది గాను ఉండే ఈ కార్యక్రమం జాగ్రత్తగా రూపొందించబడింది.

పంచాయతీ సమితులకు నిధుల అప్పగింత : పంచాయతీ సమితుల ఏర్పాటు గ్రామీణ జీవితంలో జరిగిన ముఖ్యమైన మార్పుల్లో ఒకటి, తమతమ విధులను నిర్వర్తించడానికి ఈ సంస్థలకు చాలినంత ధనం, అవసరమైన పరిపాలక సిబ్బందిని కేటాయించడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు పరచే సంస్థలుగా ఇవి ఉపయోగపడుతున్నాయి. మేలురకమైన విత్తనాలు మరియు రసాయనిక ఎరువుల సరఫరా, సస్యసంరక్షణ మొదలైన వ్యవసాయశాఖా ముఖ్యకార్యక్రమాలు ఈ సంస్థలచే నిర్వహింపబడుచున్నవి. అవసరమైన నిధులను వాటికి అప్పగించడం జరుగుతూ వుంది. నిధులలో (1) గ్రాంటు-ఇన్. ఎయిడ్, (2) అప్పులు చేరుతాయి. ఇవి సమితులకు అప్పగించబడ్డాయి. ఈ సంవత్సరంలో సమితులున్నాయి. కేటాయింపులు వాటి వాటి అవసరాల ప్రకారం చేయబడుతూ వున్నాయి.

1961-62 లో రాజ్యంలో అదనంగా మరో 116 సమితులు ఏర్పాటు చేయబడతాయి. వాటి అవసరాలను కూడా తీర్చడానికి బడ్జెటులో అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయి.

వెనుకబడిన ప్రాంతాలలో పని

మూడవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయరంగంలో చిన్నతరహా నీటి పారుదల భూసార రక్షణ, భూపునరుద్ధరణ, వ్యవసాయోత్పత్తి, మార్కెటింగు మొదలైన శీర్షికల క్రింద అనేక పథకాలు ఉన్నాయి. వీటివల్ల హరిజనులు షెడ్యూల్డు తెగలు మొదలైన వారికి స్వంత ప్రయోజనాలు చేకూరుతాయి. ఇంతేకాకుండా, ఆంధ్రప్రాంతంలోని ఏజెన్సీ ప్రదేశాల్లో కాఫీ మొక్కలను సరఫరా చేయటానికి, కర్నూలుజిల్లాలోని పతిత ప్రజలు నివసించే ప్రదేశాల్లో ఉన్న సుగాలీలకు మరియు ఇతర వెనుకబడిన వ్యవసాయ తరగతుల వారి అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించబడ్డాయి. ఈ పథకాలు ప్రత్యేకంగా వెనుకబడ్డ తరగతులవారికి లాభదాయకంగా ఉండేటట్లు ఉద్దేశింపబడినవి.

సస్యసంరక్షణ చర్యలు : ఉత్తమ వ్యవసాయం చాలావరకు, పైర్లను చీడపురుగులనుండి, రోగాలనుండి కాపాడటానికి తీసికునే చర్యలమీద ఆధార పడి ఉంటుంది. సాధారణంగా ఈ నష్టం 10 శాతం వరకు వుంటుందని అంచనా వేయబడింది. ఈ ఆధారం పైన, ఈ రాజ్యం ప్రతి సంవత్సరం చాలా పంటను నష్టపోతూవుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో రసాయనిక ఎరువులు వాడకాన్ని ఎక్కువ చేయడానికి నూతన నీటిపారుదల వసతులను కల్పించడానికి క్రొత్త భూపునరుద్ధరణ చేయడానికి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. దీనివల్ల పంటలకు చీడపురుగుల, రోగాలు ఎక్కువయ్యే అవకాశాలు చాలావున్నాయి. అందువల్ల సస్యసంరక్షణ కార్యకలాపాలను ఇంకా విస్తృతపరచి మూడవప్రణాళికలో ఉద్దేశింపబడిన అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరంవుంది.

2. రాజ్యంలో సస్యరక్షణ కార్యక్రమాన్ని సాంద్రతరం చేయడానికి రాజ్యాన్ని 8 ప్రాంతాలూగా విభజించి ప్రతిపాంతానికి అవసరమైన పరికరములను, సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేయడానికి ప్రదిపాదించబడింది.

3. చీడపురుగు లన్నింటిలోను మిడతలు వ్యవసాయదారులపాలిటి ముఖ్యశత్రువులు, ఆంధ్రప్రదేశం మిడతలురాని మండలంగా పరిగణించబడింది. దురదృష్టవశాత్తు, గత సంవత్సరం ఈ రాజ్యంలోనికి మిడుతలదండు ప్రవేశించి నందువల్ల జిల్లాలు నష్టపడ్డాయి. ఈ తొమ్మిది జిల్లాలలోను మిడతలదండు 50 రోజులపాటు చాలాదూరంవరకు కమ్ముకున్నప్పటికి, వ్యవసాయశాఖచే తీసుకో బడిన ముందుజాగ్రత్త చర్యలవల్ల పంటలకు సాధ్యమైనంత తక్కువ నష్టం జరిగింది. సుమారు 8,113 ఎకరాల పైర్లుమాత్రమే నష్టమైనాయి. మిరప, పత్తి, ఉలువలు, కందులు మొదలైన ముఖ్యపంటలు నష్టపడినవి. అదనంగా ఎరువులను సరఫరా చేయుటద్వారా, పంటలు పూర్తిగా పోయినచోట తిరిగి విత్తనాలు వేయుటద్వారా నష్టపడిన పంటలను తిరిగి పొందుటకు చర్యలు తీసుకోబడినవి. ఇంతపెద్ద దండుపడి అంత దీర్ఘకాలం ఉన్నదానితో పోలిస్తే జరిగిన సగటునష్టం బహు స్వల్పమనే చెప్పవచ్చును. కొద్ది రోజులక్రింద అనగా 8-3-61 వ తేదీన కర్నూలులో వరి, వేరుశెనగ పంటలకు చీడపట్టకుండా నిరోధించడానికి విమానం మీదినుండి మందుచల్లడం జరిగింది.

4. ఈ మిడుతల దండువల్ల ప్రమాదం వచ్చే 4, 5 సంవత్సరాలవరకూ ఉండే అవకాశం ఉన్నందున ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి వ్యవశాయశాఖ ఇదేవిధమైన జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రతిపాదిస్తూ ఉంది. సదరు రాజ్య సస్యసంరక్షణ వ్యవస్థను బలియంచేస్తే సస్యసంరక్షణ కార్యాలను సాంద్ర పరచుటయేకాక మిడుతలదండు వుపద్రవాన్ని నిరోధించడానికికూడా సాధ్యం అవుతుంది.

పంటలపోటీలు : వ్యవసాయోత్పత్తి అభివృద్ధి పరచడానికి ఈ శాఖచే ప్రవేశపెట్టబడిన ముఖ్య పద్ధతుల్లో పంటల పోటీల ఏర్పాటు ఒకటి. ఈపద్ధతి 1950-51వ సంవత్సరంలో భారతప్రభుత్వం వారిచే అధికాహారోత్పత్తి ఉద్యమం భాగంగా తొలుత ఉద్దేశింపబడింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశంలో వరి, జొన్న, వేరుశనగ, చెరుకు పంటల ఉత్పత్తిలో పోటీలు ఏర్పాటు చేయబడుతున్నాయి. 1958-59 లో కృష్ణాజిల్లాలోని ఒక రైతు ఎకరం ఒక్కింటికి 150.50 టన్నుల చెరుకు పండించినందువల్ల అతనికి ఢిల్లీలో ప్రధానమంత్రిగారు అఖిలభారత బహుమతిని బహూకరించారన్న విషయాన్ని తెలుపటానికి చాలా సంతోషిస్తున్నాను.

ఫలాభివృద్ధి : పండ్లతోటలను పెంచటంలో ఆంధ్రప్రదేశ రాజ్యం చాలా ప్రసిద్ధిచెందింది. ఈ తోటలను వేసే అనేకమంది గత కొద్ది సంవత్సరాల్లో అఖిల భారత ప్రదర్శనాల్లో ఛాంపియన్ షిప్పులను పొంది, మన రాజ్యానికి గౌరవాన్ని సంపాదించారు. హైదరాబాదుకు పేరు తెచ్చి, ఇతర దేశాల పెద్దలచే మన్ననలు పొందిన అనాబ్‌షాహి ద్రాక్ష విషయం ఈ సందర్భంలో చెప్పుకోవచ్చును. అనేక అనాబ్‌షాహి అంటును మన రాజ్యంలోని చాలామంది తోటలవాండ్లకు పైవారికి పంపిణీచేయబడుచున్నవి.

ఇటీవలే, అనాబ్-షాహీపై పరిశోధన జరిపే పథకం ఒకటి ప్రారంభించబడింది. అది 1961-62 లో కొనసాగించబడుతుంది. అనాబె - షాహీ పెంచ తలచుకున్నవారికి తగు సబ్సిడీ ఇచ్చి ఆంధ్రప్రదేశ్‌లో దానిని ఇంకా ఎక్కువ ప్రాంతంలో పెంచునట్లు చూడడానికై మూడవప్రణాళిక కాలంలో ఒక భారీ పథకమును నిర్వహించడానికి ఉద్దేశింపబడింది. హైదరాబాదులో ఆదర్శ అనాబ్-షాహీ ద్రాక్ష తోటలను పెంచటంలో డా. రామకోటేశ్వరరావుగారు మిక్కిలి శ్రద్ధ తీసుకొన్నారని అన్ని సామూహికాభివృద్ధి బ్లాకుల్లో అనాబె-షాహీ ద్రాక్షతోటలు వేయాలని సూచించారని కూడ సభవారికి తెలియపరుస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో పండే ఇంకో ముఖ్యమైన పంట జీడిపప్పు. దీనివల్ల విలువైన విదేశీమారక ద్రవ్యం లభ్యమౌతుంది. ప్రస్తుతము ఈ పైరు కొన్ని కోస్తాజిల్లాల్లో మాత్రమే సాగుచేయబడుతోంది. ఈ పైరు యింకా ఎక్కువ విస్తారంగా వేయబడునట్లు చూడడానికినీ పంట దిగుబడిని పెంచుటకును ఈ పైరు సాగుచేయు రైతులకు ప్రత్యేకఋణాలు ఈయబడుతున్నాయి. అదే విధంగా నిమ్మ, మామిడి, జామ మున్నగు ఫలవృక్షముల అభివృద్ధికొరకు కూడ ఆ చెట్లు పెంచువారికి దీర్ఘకాలిక ఋణాలు మరియు స్వల్పకాలిక ఋణాలు ఈయబడుతున్నాయి. హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాల్లో పెరటితోటల పెంపకమునకు ప్రోత్సాహం ఈయబడుతోంది. దానికొరకు సలహాలు, సహాయం ఇచ్చుటకై ప్రత్యేకసిబ్బంది పనిచేయుచున్నది.

వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలు : వ్యవసాయ పరిశోధన, విస్తరణ కార్యక్రమాల్లో ప్రస్తుతం సాధించిన ప్రగతి పంచదార ఫ్యాక్టరీలు, నూనెగానుగలు, కాటన్ మిల్లులు మున్నగు వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన పరిశ్రమల విస్తరణకు అనుకూలముగా ఉంది. వ్యవసాయశాఖ వారే కోడూరులో ఒక పండ్లు నిల్వచేసే ఫ్యాక్టరీని జయప్రదముగా స్థాపించారు. అచట తయారుచేసిన ఫలోత్పత్తులకు ఎక్కువ గిరాకీ ఉంది. ఈ కార్యక్రమం యింకా తీవ్రతరం చేయబడుతోంది. ఈ ఉత్పత్తులను బహుళప్రచారములోకి తేవడానికై 1961-62 లో ఒక సంచార ప్రచారవ్యానును ఏర్పాటు చేయడానికి తలపెట్టబడింది. 1961-62 లో ఆంధ్రప్రదేశలో పండ్లు నిలచేయడానికి ఒక పెద్ద తరహా ఫ్యాక్టరీని స్థాపించుటకునూ చిన్న యూనిట్లు ఏర్పాటుకు అప్పులు మంజూరు చేయుటకునూ కూడ ఉద్దేశించబడింది.

4. వ్యవసాయ ఇంజనీరింగు

వ్యవసాయ ఇంజనీరింగు వ్యవసాయ శాఖలో ఒక ముఖ్య విభాగం. అది భూమిని సాగుకు యోగ్యంచేయడం, భూసార రక్షణ, నూతుల బోరింగు మరియు ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్ల సరఫరా, ఫిల్టరు పాయింటు, గొట్టపు బావుల త్రవ్వకం మున్నగు పనుల ద్వారా నీటిపారుదల సౌకర్యాలను విస్తారంగా కల్పించే పనిపై అజమాయిషీ వహిస్తోంది.

(1) భూమిని సాగుకు యోగ్యంచేయుట : వ్యవసాయశాఖవారు భూమి అభివృద్ధి లేక భూమిని సాగుకు యోగ్యంచేసే పథకాల క్రింద ఈ క్రింది పనులను చేయుచున్నారు :

(ఏ) నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద భూమిని చదునుచేయడం ;

(బి) కలుపుమొక్కలు బలిసిపోయిన భూములను, నిష్ప్రయోజక అడవులను సాగుకు యోగ్యంచేయడం.

వ్యవసాయ శాఖలో 60 నుండి 120 వరకు హార్సుపవరు గల 124 బుల్ డోజర్లు, క్రాయోటరు ట్రాక్టర్లు ఉన్నాయి. ఈ 124 యంత్రాలు 9 క్షేత్రాల్లో పనిచేస్తున్నాయి. మిగతవి మరమ్మతులు చేయబడుతున్నాయి. విడిభాగాలు అందినమీదట మిగత యంత్రాలను మరమ్మతుచేసి, పనిచేసే స్థితికి తేవడం జరుగుతుంది. క్రొత్త యంత్రాలను, విడిభాగాలను కొనడానికిగాను విదేశీ మారక ద్రవ్యం విడుదలచేయడంతో 1961 మార్చినెల ముగియకముందే 30 బుల్ డోజర్లు 3 గ్రేడర్లు లభ్యమౌతాయని ఆశింపబడింది.

చెల్లాచెదురుగా నున్న స్థలాల్లో పనిచేయడం వల్ల నిరంతర పర్యవేక్షణ లేకపోవడం మూలంగా యంత్రాలు చెడిపోవుచున్నాయి. చెల్లాచెదురుగా నున్న ప్రాంతాల్లో పనిచేయుటకు ఎప్పుడూ రోడ్లపై పోవుచున్నందువల్ల

రవాణాలో చాలకాలం వృథా అయిపోవడమే కాక యంత్రాల చాళ్లకు గణనీయమైన నష్టము సంభవిస్తున్నది. ఈ అంశముల దృష్ట్యానూ వ్యవస్థ ఎక్కువ సమర్థవంతంగా పనిచేయునట్లు చేయడానికినీ ప్రభుత్వంవారు, ఒక స్థలములో 5నుండి 10 యంత్రాలను నడిపించుటద్వారా కంపాక్టు ప్రాంతాల్లో యంత్రాలను నిర్వహించాలని ప్రభుత్వంవారు నిశ్చయించారు. సాధారణంగా జిల్లాపరిషత్తులతో సంప్రదించుచు, ప్రతి జిల్లాలో ఒక తాలూకాను ఒక సంవత్సరంలో పనిచేయడానికి ఎంచుకోవడం జరుగుతుంది. కంపాక్టు ప్రాంతాల్లో యూనిట్లుగా పనిచేసే ఈ పద్ధతిని ప్రవేశపెట్టుట వల్ల పనిజరిగేకాలం 25 శాతం హెచ్చింది.

భూమి అభివృద్ధి పనులకొరకు బుల్‌డోజర్లకు, ట్రాక్టర్లకు గిరాకీ నానాటికి పెరిగిపోతుంది. ఇప్పుడున్న యంత్రాలు అట్టి గిరాకికి సరిపోవు. అందువల్ల ఈ శాఖవారు, భారతప్రభుత్వం మంజూరుచేసిన విదేశీ మారక ద్రవ్యం సహాయంతో వాషింగ్టన్‌లోని భారతీయ సరఫరాసంఘం ద్వారా 30 బుల్‌డోజర్లకునూ మూడు గ్రేడర్లకును ఆర్డరు ఇచ్చారు. ఈ యంత్రాలన్ని 1961 ఏప్రిల్‌కు పూర్వము అందుతాయని భూముల అభివృద్ధికొరకు పని ప్రారంభిస్తాయని ఆశింపబడింది.

తెలంగాణాలో, రైతుల కమతాలను ట్రాక్టరుతో దున్నుట ద్వారా తక్కావీ ఇచ్చే పద్ధతి ఒకటి వుంది, ఆ పద్ధతిని 1961-62 నుండి ఆంధ్రప్రాంతముకు కూడ విస్తరించడం జరిగింది.

(2) భూసార రక్షణ : వ్యవసాయ ఇంజనీరింగు క్రింద సొమ్ము కేటాయించబడిన మరొక ముఖ్య పద్దు భూసారరక్షణ. (కాంటూరు బండింగు) గట్లు పోయడం, తగిన తదనంతర చర్యలను అవలంబించడం భూసారరక్షణకు సంబంధించిన పథకముయొక్క ముఖ్యాంశములు. రెండవ ప్రణాళికాకాలంలో, సవరించబడిన కేటాయింపు క్రింద 1.80 లక్షల ఎకరాల భూమికి భూసార రక్షణ కల్పించడానికిగాను మొత్తం రు. 71.62 లక్షల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్ కొరకు 18 పథకాలు వుండెను. 1960-61 లో భూసారరక్షణ కార్యకలాపాలను తీవ్రతరం చేసిరి. 30.30 లక్షల ఖర్చుతో 56,000 ఎకరాల్లో భూసార రక్షణ పనులను నిర్వహించడం జరిగింది. 1961-62 లో 37,500 ఎకరాల్లో భూసార రక్షణ పనిని నిర్వహించడానికి ప్రతిపాదించబడింది.

1960-61 లో భూసార రక్షణకు సంబంధించిన మరో ముఖ్యాంశం పెద్ద తరహా ప్రదర్శన ప్రాజెక్టులను కొనసాగించడం. ఈ పథకాల క్రింద, 1,000 ఎకరాల పూర్తి ఆరగాణి ప్రాంతము ఎంచుకొనబడి మెట్టసాగులో పద్ధతుల మేళనముల ఫలితములను రైతులకు తెలియజేయడానికై భూమి కోరివేత నివారణ, ఎరువుల వేయుట వంటి సముచిత మేళనములకు సంబంధించిన

భూసార రక్షణ చర్యలను ప్రదర్శించడము జరిగింది. 1960-61 లో అట్టి ప్రాజెక్టులు 5 నిర్వహించబడెను. అందులో నాలుగు కేంద్రప్రభుత్వమువారు ప్రతిపాదించినవి. అయిదవది రాజ్య పథకం. అవి (కడపజిల్లాలోని రాయచోటి) మహబూబునగరం రోడ్డుపైన కొత్తూరు, వికారాబాదు రోడ్డుపైన కనకమామిడి, శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం సామాజికాభివృద్ధి బ్లాకులలో వున్నాయి. అయిదవది 1961 మార్చి ఆఖరువరకు స్థలము ఎంచుకొనబడిన మీదట నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయబడుతుంది. 1961-62 లో రాయచోటి శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలలోని మూడు పథకాలు కొనసాగించ బడుతాయి.

305 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే మూడవ ప్రణాళిక కాలంలో 2.25 లక్షల ఎకరాలకు భూసార రక్షణ కల్పించబడుతుంది. అందుకుగాను 1961-61 లో 37,500 ఎకరాలలో ఈ పనిని నిర్వహించడానికి తలపెట్టబడింది. ప్రణాళికా సంఘంవారు సూచించిన ప్రకారం భారత ప్రభుత్వము నుండి ఇంకా ఎక్కువ నిధులు లభ్యమైనచో మూడవ ప్రణాళిక యొక్క ముందు సంవత్సరాల్లో తగిన సవరణలు చేసి లక్ష్యమును 3½ లక్షల ఎకరాలకు పెంచడము జరుగుతుంది.

